జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | బుధవారం 10 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



## డీఎంకేకు నిద్రలేకుండా చేస్తున్న విజయ్!

- తమిళ రాజకీయాల్లో సరికొత్త సంచలనం దిశగా సినీ హీరో విజయ్ అడుగులేస్తున్నారు
- మీట్ ది పీపుల్ పేరిట ఈ శనివారం నుంచి రాష్ట్ర పర్యటనలు
- తన పర్యటనల రిత్యా అవసరమైన భద్రత కల్పించాలంటూ విజ్ఞప్తి
- తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగంకు బలమైన పునాది వేయడం మాత్రమే కాదు
- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో అధికార కైవసమే లక్ష్యంగా విజయ్ అడుగులేయబోతున్నారు

# ఏపీలో వృద్ధిరేటు రెండంకెల పురోగతి

- గతేడాది కన్నా మెరుగైన ఫలితాలు
- 10.50 శాతంగా వృద్ధి నమోదు
- 2025-26 తొలి త్రైమాసిక అంచనాలు సమర్పించిన రాష్ట్ర ప్రణాళిక శాఖ
- సుస్థిర ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం



**అమరావతి**

సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వద్ధిపై సంతప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వద్ధి సాధనకు కషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు. సుదీర్ఘ - మిగతా3లో




## పాక్ వంకర బుద్ధి.. ప్రధాని, ఆర్మీ చీఫ్ మధ్య వైరం అంటూ ఫేక్ ప్రచారం

- సామాజిక మాధ్యమాల వేదికగా భారత్‌పై విషం
- భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని అనుకూల ఎక్స్ హ్యాండిళ్ల నుంచి ఒకేతరహా ప్రచారం



## ఆశ లేకపోతే.. జీవితమే లేదు

- సీఎం పోస్టుపై డీకే ఆసక్తికర వ్యాఖ్యలు
- సీఎం మార్పు నిర్ణయం పూర్తిగా కాంగ్రెస్ హైకమాండ్‌దే
- హైకమాండ్ నిర్ణయం, ఆదేశాల ప్రకారం ముందుకెళ్తాం

# ఏడాదిలో నిడదవోలు అభివృద్ధికి రూ.300 కోట్లు



- నిడదవోలు రూరల్, ఉండ్రాజవరం, పెరవలి మండలాల్లోని దాదాపు 40 గ్రామాల్లో స్వయంగా పర్యటించా
- నిడదవోలు పట్టణంలోనే రూ.105.80 కోట్లతో అభివృద్ధి పనులు
- స్థానికంగా ఉన్న 30 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దుతా
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్

**నిడదవోలు**

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గ సమగ్రాభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. మంగళవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. నిడదవోలు శాసనస భ్యుడిగా ఏడాది కాలంలో దాదాపు రూ.300 కోట్లతో అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టినట్లు చెప్పారు. మరో రూ.180 కోట్లతో పనులు జరుగు తున్నాయని స్పష్టం చేశారు. నిడదవోలు పట్టణంలోనే రూ.105.80 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. - మిగతా3లో



## రాయలసీమలో వైకాపా పట్టు కోల్పోయింది

- మంత్రి పయ్యావుల కేశవ్
- అభివృద్ధి, సంక్షేమానికి చంద్రబాబు కేరాఫ్ అడ్రస్
- "తెదేపాకు పట్టున్న రాయలసీమలో మరింత పట్టుబిగించేలా సభ జరుగుతోంది
- గతంలో ఎన్టీఆర్.. ఇప్పుడు చంద్రబాబు, బాలకృష్ణ రాయలసీమ నుంచి ప్రాతినిధ్యం వహించారు.



## నేపాల్‌లో సైనిక పాలన?

- యువత హింసాత్మక ఆందోళనలకు దిగొచ్చిన కేపీ శర్మ ఓలీ తన ప్రధాని పదవికి రాజీనామా
- సైన్యం సూచన మేరకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.
- ఈ క్రమంలో తనను సురక్షితంగా దేశం దాటించాలనే షరతు మీద ఆయన సైన్యం చెప్పింది చేసినట్లు అక్కడి మీడియా కథనాలు


## భారత ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్



- కూటమి అభ్యర్థిపై గెలుపు
- భారత 17వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణ ఎన్నిక
- ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి.. కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం
- ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు వచ్చాయి

**ఢిల్లీ**

భారత 17వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణ ఎన్నికయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి.. కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై విజయం సాధించారు. ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు వచ్చాయి. సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఎన్నికల్లో మొత్తం 767 మంది ఎంపీలు ఓటు వేశారు. ఇందులో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఉన్నారు. ఎన్డీయే అభ్యర్థి అయిన సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. కూటమి అభ్యర్థి - మిగతా3లో



## హిమాచల్‌లో వరదలు.. రూ.1500 కోట్ల తక్షణ సాయం

- రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే
- మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం
- ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటాం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ

## టూరిజం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వైఎస్ జగన్ భరోసా



- "గత పాతికేళ్ళుగా టూరిజం సంస్థలో కాంట్రాక్ట్ పద్దతిలో 504 మంది, ఔట్‌సోర్సింగ్‌లో 488 మంది ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తున్నారు
- కానీ ఈ జీవోతో మాకు ఉద్యోగ భద్రత లేకుండా చేశారు
- టూరిజం ఆస్తులను ప్రైవేట్ పరం చేయడం ద్వారా మా కుటుంబాలు రోడ్డున పడతాయి

**తాడేపల్లి**

ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఆంధ్రప్రదేశ్-ఏపీటీయూసీ) ప్రతినిధుల బృందం మంగళవారం వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిసింది. కూటమి పాలనలో తాము పడుతున్న ఇబ్బందులు, బాధలను ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థలోని 22 హోటల్స్, రిసార్ట్స్‌లను కూటమి ప్రభుత్వం ప్రైవేట్ వారికి కట్టబెట్టేందుకు వీలుగా ఇచ్చిన జీవో నెంబర్ 23 తీసుకొచ్చింది. దానిని అడ్డుకోవాలని కోరుతూ ప్రతినిధుల బృందం - మిగతా3లో

# డీఎంకేకు నిద్రలేకుండా చేస్తున్న విజయ్!



విమర్శలు, వ్యంగ్యాస్త్రాలను(ట్రోల్స్‌మీమ్స్) పట్టించుకో కుండా తమిళ రాజకీయాల్లో సరికొత్త సంచలనం దిశగా సినీ హీరో విజయ్ అడుగులేస్తున్నారు. మీట్ ది పీపుల్ పేరిట ఈ శనివారం నుంచి రాష్ట్ర పర్యటనలు చేపట్టను న్నారు. అయితే జనాల్లోకి వెళ్లే క్రమంలో.. తమిళనాడు డీజీపీకి ఆయన ఓ లేఖ రాశారు. తన పర్యటనల రిత్యా అవసరమైన భద్రత కల్పించాలంటూ విజ్ఞప్తి చేశారాయన. ఈ క్రమంలో సంచలన ఆరోపణలకే దిగారాయన. తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగంకు బలమైన పునాది వేయడం మాత్రమే కాదు.. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో అధికార కైవసమే లక్ష్యంగా విజయ్ అడుగులేయబోతున్నారు. సెప్టెంబర్ 13వ తేదీన తిరుచ్చి నుంచి ప్రత్యేక ప్రచార రథం బయల్దేరనుంది. అలా మొత్తం 38 జిల్లాల్లో పర్యటిస్తూ.. ప్రజలతో మమేకం అయ్యేలా కార్యక్రమాలతో (సభలు, సమావేశాలు, ర్యాలీలు, ముఖాముఖి, రౌండ్ టేబుల్ మీటింగ్స్) నిర్వహిస్తుంది. డిసెంబర్ 20వ తేదీన మధురైలో సభ ద్వారా టీవీకే విజయ్ మీట్ ది పీపుల్ పర్యటన ముగియనుంది. అయితే..
టీవీకే చర్యలతో అధికార డీఎంకే నేతలకు నిద్రలేకుండా పోతోందని విజయ్ అంటున్నారు. టీవీకే కేడర్‌పై వరుసగా కేసులు పెట్టడాన్ని ఖండిస్తూ ఓ బహిరంగ ప్రకటన విడుదల చేశారాయన. ఆ పార్టీ కార్యదర్శి ఆనంద్‌తో పాటు తిరుచ్చి పార్టీ విభాగం నేతలపైనా తాజాగా కేసు నమోదు అయ్యింది. అయితే.. ఈ పరిణామంపై విజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీవీకేకు అధికారంలో ఉన్నపార్టీ భయపడుతోందా? అని ప్రశ్నించారాయన. డీఎంకే ఇప్పుడు టీవీకే గురించే ఆలోచిం చడం మొదలుపెట్టింది. 24 గంటలూ అదే ఆలోచనతో ఉంటోంది. ఆ పార్టీ నేతలకు నిద్ర కరువైంది. ఈ క్రమంలోనే పోలీసులపై ఒత్తిడి చేస్తూ కేసులు పెట్టిస్తోంది. కొంపదీసి.. టీవీకేకు డీఎంకే భయపడుతోందా? అని ప్రశ్నించారాయన.

తమిళనాడు రాజకీయాల్లో తారలకు ప్రజలు అధికారం కట్టబెట్టడం కొత్తేం కాదు. శివాజీ గణేషన్, విజయ్‌కాంత్, శరత్‌కుమార్, కమల్‌హాసన్.. ఇలా ఎందరో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. రజినీకాంత్ లాంటి భారీ ఫ్యాన్‌ఫాలోయిం గ్ ఉన్న తార ఆ దిశగా అడుగు వేసినట్లే వేసి.. వెనక్కి వెళ్లిపో యారు. అయితే.. ఎంజీఆర్, జయలలిత ఏకంగా ముఖ్యమం త్రులు అయ్యారు. వీళ్లందరితో పోల్చుకుంటే.. విజయ్‌కు ఇప్పుడున్న మాస్ ఫాలోయింగ్ చాలాచాలా ఎక్కువే. ఆ అభిమానాన్నే ఓటు బ్యాంకుగా మార్చుకోవాలని విజయ్ ఉవ్విళ్లూరుతున్నారు. తమిళనాడులో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న వేళ, విజయ్ చేపట్టిన "మీట్ ది పీపుల్" పర్యటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. విజయ్ గత ఏడాది రాజకీయాల్లోకి అడుగుపెట్టి, రెండు మానాడు(మహానాడు)లను విజయవంతంగా నిర్వహించారు. మదురైలో జరిగిన రెండో మహానాడులో ప్రజల మధ్యకి వస్తున్నట్టు ప్రకటించి.. రాజకీయ ప్రత్యర్థి డీఎంకే, సైద్ధాంతిక విరోధి బీజేపీ లతోనే తమ పోరాటం అని కుండబద్దలు కొట్టారు. తాను, తన టీవీకే ఏ కూటమిలో భాగం కాబోమని.. కలిసొచ్చే పార్టీలకు రేపు అధికారం గనుక దక్కితే వాటా ఇస్తామని చెప్పారు. విజయ్ ఈ ప్రకటన అక్కడి రాజకీయాల్లో అలజడి రేపింది. పలు పార్టీలోని సీనియర్ నేతలు విజయ్ ఆఫర్‌కు టెంప్ట్ అవుతున్నారు. ప్రధాన ప్రతిపక్షం అన్నాడీఎంకేలో అసంతృప్త నేతలతో పాటు ఓట్ షేరింగ్ ఉన్న పార్టీలు, కుల ఓట్లను రాబట్టే పార్టీలు సైతం విజయ్ టీవీకేతో కూటమిగా ముందుకు వెళ్లాలని భావిస్తున్నాయి. ప్రజల సమస్యలపై నేరుగా స్పందించేందుకు, వారి అభిప్రాయాలను స్వీకరించేందుకు ఈ పర్యటనను ప్రజా ఉద్యమంగా మార్చాలని విజయ్ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయ్ మీట్ ది పీపుల్‌పై అధికార డీఎంకే ఓ కన్నేసింది. విజయ్ పర్యటనను నిశితంగా పరిశీలించాలని, ప్రత్యర్థి వ్యూహానికి చెక్ పెట్టేలా పునరాలోచనలు చేయాలని ఆ పార్టీ అధినేత, సీఎం స్టాలిన్ సీనియర్లకు సూచించినట్లు తెలుస్తోంది. అయితే టీవీకే కేడర్‌పై ఈ సమయంలోనే కేసులు నమోదు అవుతుండడంతో డీఎంకేపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే విజయ్ మాత్రం ఇలాంటివాటికి వెనకడుగు వేయబోనని అంటున్నారు. 1967లో అన్నాదురై కాంగ్రెస్ ఆధిపత్యానికి గండికొట్టినట్లు.. 1977 అన్నాడీఎంకేతో ఎంజీఆర్ డీఎంకేను గద్దె దించినట్లు.. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిపోరుతో అధికారం కైవసం చేసుకుని తానూ చరిత్ర సృష్టిస్తానని చెబుతున్నారు. జనంలోకి వెళ్తున్న విజయ్.. రెండు నెలలపాటు నాన్‌స్టాప్ పర్యటనలు చేపట్టబోతున్నారు. మొదటి విడతలో 10 జిల్లాల్లో పర్యటించేందుకు రూట్‌మ్యాప్ సిద్ధం చేశారు. శనివారం కీలక కార్యక్రమాలు జరుగుతాయి. ఆదివారం ఒకే ఒక్క కార్యక్రమం నిర్వహిస్తారు. మధ్యలో సెప్టెంబర్ 27, అక్టోబర్ 25వ తేదీన చెన్నైకి విజయ్ చేరుకుంటారు. పార్టీ ప్రకటన నుంచి మానాడు విజయవంతం దాకా.. విజయ్ వెంట నడిచింది యువతే. కాబట్టి యువత మద్దతుతోనే తన పర్యటనలను విజయవంతం చేసుకోవాలని విజయ్ భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

# నేపాల్‌లో సైనిక పాలన?



నేపాల్‌లో రాజకీయ సంక్షోభం నెలకొంది. యువత హింసాత్మక ఆందోళనలకు దిగొచ్చిన కేపీ శర్మ ఓలీ తన ప్రధాని పదవికి రాజీనామా చేశారు. సైన్యం సూచన మేరకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తనను సురక్షితంగా దేశం దాటించాలనే షరతు మీద ఆయన సైన్యం చెప్పింది చేసినట్లు అక్కడి మీడియా కథనాలు ఇస్తోంది. నేపాల్‌లో సోషల్ మీడియా బ్యాన్ యువతకు కోపం తెప్పించింది. ఇది అవినీతిని ప్రశ్నించే గొంతుకలను అణచివేయడమేనంటూ ప్రభుత్వ వ్యతిరేక నిరసనలకు దిగింది. అదే సమయంలో నేపాల్ నేతల వారసుల విలాసాలపైనా అందుబాటులో ఉన్న టిక్‌టాక్ లాంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నిలదీసింది. ఈ క్రమంలో సోమవారం ఆ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. సైన్యాన్ని రంగంలోకి దించినా.. పరిస్థితి ఏమాత్రం చల్లారలేదు. ఖాట్మండు సహా పలు ప్రాంతాల్లో జరిగిన ఆందోళనల్లో 19 మంది మరణించారు. దీంతో.. రాత్రికి రాత్రే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. అయితే.. సోషల్ మీడియాపై బ్యాన్ ఎత్తేసినప్పటికీ.. వరుసగా రెండోరోజు మంగళవారం కూడా ఆందోళనకారులు తమ నిరసనలు కొనసాగించారు. ఈ క్రమంలో.. ఖాట్మండులోని అధ్యక్ష భవనం శీతల్ నివాస్‌తో పాటు ప్రధాని ఓలీ నివాసం, కార్యాలయంలోకి చొచ్చుకెళ్లారు. విధ్వంసం సృష్టించడంతో పాటు వాటికి నిప్పు పెట్టారు. ఈ క్రమంలో దాడి దృశ్యాలు.. నెట్టింటకు చేరాయి. అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్ ప్రైవేట్ నివాసంతో పాటు నేపాల్ కాంగ్రెస్ భవనం, పలువురు నేతల ఇళ్లనూ నిరసనకారులు వదల్లేదు. అదే సమయంలో.. అంతేకాదు ఆయన కార్యాలయంలోకి ఆందోళనకారులు చొరబడిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వరుసగా మంత్రులు రాజీనామా చేయడం.. హింసాత్మక ఆందోళనలు మరింత ఉధృతరం కావడం, అదే సమయంలో సైన్యం ఒత్తిడితో ఆయన రాజీనామా చేసినట్లు సమాచారం. నేపాల్‌లో సైనిక పాలనా?.. లేకుంటే కొత్త ప్రధానిని ఎన్నుకుంటారా? అనే దానిపై సాయంత్రం లోగా స్పష్టత వచ్చే అవకాశం ఉంది.
తాజా పరిస్థితుల దృష్ట్యా ఖాట్మండులో నిరవధిక కర్ఫ్యూ విధించారు. అయినప్పటికీ ఆ దేశాలను ధిక్కరిస్తూ నిరసనకారులు ఆందోళన కొనసాగిస్తున్నారు. మరోవైపు.. ఇవాళ సాయంత్రం ఆల్‌పార్టీ మీటింగ్‌కు పిలుపు ఇచ్చిన ప్రధాని ఓలీ..ఈలోపే అనూహ్య నిర్ణయం తీసుకోవడం విశేషం.

**ప్రధాని ఓలీకి వరుస దెబ్బలు**

ఆందోళనలు కొనసాగుతున్న సమయంలో నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీకి రాజకీయంగా వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. నిరసనలు హింసాత్మకంగా మారడంతో నైతిక బాధ్యత వహిస్తూ హోంమంత్రి రమేశ్ లేఖక్ సోమవారం తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆపై పదవి నుంచి వైదొలుగుతున్నట్లు ఆ దేశ వ్యవసాయ శాఖ మంత్రి రామ్‌నాథ్ అధికారి ప్రకటించారు. తాజా యువత ఆందోళనలకు మద్దతుగా నీటి సరఫరా శాఖ మంత్రి ప్రదీప్ యాదవ్ రాజీనామా చేశారు. అయితే ఈ వరుస రాజీనామాలను యువత పట్టించుకోలేదు. కర్ఫ్యూ, ఆంక్షలను ఛేధించుకుని మరీ వెళ్లి రాజీనామా చేసినవాళ్లతో పాటు ఇతర నేతల ఇళ్లకు నిప్పంటిస్తూ వస్తున్నారు. పలువురు నేతల నివాసాలతో పాటు వాళ్ల ప్రైవేట్ ఆస్తులకూ నిరసనకారులు నిప్పుపెట్టినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

**భారతీయులకు అడ్వైజరీ**

నేపాల్ ఆందోళనల దృష్ట్యా భారతీయులకు భారత విదేశాంగశాఖ ఓ అడ్వైజరీ జారీ చేసింది. "నేపాల్‌లో జరుగుతున్న పరిణామాలను మేము నిశితంగా పరిశీలిస్తున్నాం. ఖాట్మాండు సహా నేపాల్‌లోని ఇతర నగరాల్లో అధికారులు కర్ఫ్యూ విధించినట్లు గమనించాం. అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాము. అక్కడి అధికారుల సూచనలు అనుసరిస్తూ.. నేపాల్‌లోని భారత పౌరులు అప్రమత్తంగా ఉండాలి" అని విదేశాంగశాఖ పేర్కొంది. నేపాల్ ప్రభుత్వం శాంతియుత మార్గాలు, చర్చల ద్వారా సమస్యను పరిష్కరిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపింది.

## రణరంగంగా హిమాలయ దేశం.. నేపాల్‌లోని భారతీయుల కోసం టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు



నేపాల్‌లో అవినీతిపై యువత కదం తొక్కింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేపాలీ యువత చేపట్టిన ఆందోళనలు ఉధృతమయ్యాయి. వేల మంది ఆందోళనకారులు రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తంచేస్తున్నారు. కర్ఫ్యూని సైతం లెక్కచేయకుండా వీధుల్లోకి వచ్చి రహదారులను దిగ్బంధించారు. ఈ ఆందోళనలతో హిమాలయ దేశం రణరంగాన్ని తలపిస్తోంది. ఈ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. నేపాల్‌లోని భారతీయుల సహాయార్థం కాఠ్మాండూలోని భారత రాయబార కార్యాలయం టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేసింది. భారతీయ పౌరులు ఏదైనా అత్యవసర పరిస్థితిలో లేదా సాయం అవసరమైతే వెంటనే 977-980 860 2881, 977-981 032 6134 నంబర్లను సంప్రదించాలని సూచించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు చేసింది.

**భారతీయులకు కీలక అడ్వైజరీ**

మరోవైపు యువత ఆందోళనతో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు నేపాల్‌లోని భారతీయులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అక్కడ భారతీయ పౌరులు జాగ్రత్తగా, సురక్షితంగా ఉండాలని సూచించింది. స్థానిక అధికారుల మార్గదర్శకాలను పాటించాలని పేర్కొంది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 'నిన్నటి నుంచి నేపాల్‌లో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాము. చాలా మంది యువకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. రాజధాని కాఠ్మాండు సహా అనేక నగరాల్లో అధికారులు కర్ఫ్యూ విధించారు. నేపాల్‌లోని భారతీయ పౌరులు జాగ్రత్తగా ఉండాలి. అక్కడి అధికారులు జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలి' అని ప్రకటనలో తెలిపింది.

## భారత్‌కు వ్యతిరేకంగా సెనెటర్ వ్యాఖ్యలు.. క్షమాపణలు చెప్పాలన్న ఆస్ట్రేలియా ప్రధాని

**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన సెనెటర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ సూచించారు. ఆస్ట్రేలియాలో కొంతకాలంగా వలసదారులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున జరుగుతున్న నిరసనల నేపథ్యంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆస్ట్రేలియాలో పెరుగుతోన్న జీవనవ్యయాలకు భారత వలసదారులను నిందిస్తూ సెంటర్ రైట్ లిబరల్ పార్టీకి చెందిన సెనెటర్ జసింటా ప్రిన్స్ విమర్శలు చేశారు. తమకు ఓట్లు పడేలా భారతీయ వలసదారులను రప్పిస్తున్నారని ఈసందర్భంగా అల్బనీస్‌కు చెందిన ఆస్ట్రేలియన్ లేబర్ పార్టీ పైనా ఆమె వ్యాఖ్యలు చేశారు. "ఆస్ట్రేలియాకు వలస వచ్చిన భారతీయుల సంఖ్య భారీగా ఉంది. ఆ సంఖ్యను లేబర్ పార్టీకి వచ్చిన ఓటింగ్‌లో మనం చూడొచ్చు" అని ప్రైస్ అన్నారు. ఈ వ్యాఖ్యలు ఆస్ట్రేలియన్-ఇండియన్ కమ్యూనిటీలో తీవ్ర ఆగ్రహానికి దారితీశాయి వెంటనే ఆమె క్షమాపణలు చెప్పాలని వారంతా డిమాండ్ చేశారు. సొంత పార్టీ కూడా ఆమె వైఖరిని ఖండించింది. ప్రైస్ విమర్శలపై అల్బనీస్ స్పందించారు. "భారత కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఆ వ్యాఖ్యలు బాధించాయి. ఆమె వెంటనే క్షమాపణలు చెప్పాలి. ఆమె సొంత పార్టీ నేతలు కూడా అదే

## పాక్ వంకర బుద్ధి.. ప్రధాని, ఆర్మీ చీఫ్ మధ్య వైరం అంటూ ఫేక్ ప్రచారం




**ఇంటర్నెట్ డెస్క్:** ఆపరేషన్ సిందూర్ సమయంలో పెద్దఎత్తున ఫేక్ ప్రచారానికి తెరలేపిన పాకిస్థాన్.. దాన్ని ఇంకా కొనసాగిస్తోంది. సామాజిక మాధ్యమాల వేదికగా భారత్‌పై విషం చిమ్ముతోంది. భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని అనుకూల ఎక్స్ హ్యాండిల్ల నుంచి ఒకేతరహా ప్రచారం చేయిస్తోంది. దీన్ని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ సమర్థంగా తిప్పికొట్టింది. భారత ప్రధాని నరేంద్రమోదీ, భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదిల మధ్య చెడిందంటూ ఓ కల్పిత ప్రచారానికి పాక్ తెరతీసింది. యుద్ధ సామగ్రిని అప్‌గ్రేడ్ చేయకుండా పాక్‌తో వివాదం పెట్టుకోవడం భారత ఆర్మీకి ఏమాత్రం ఇష్టం లేదనేది ఆ పోస్టుల సారాంశం. ఒకేతరహా సందేశం వేర్వేరు అకౌంట్ల నుంచి రావడంతో పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం అప్రమత్తమైంది. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్న ఈ సమాచారం పూర్తిగా అవాస్తవమని స్పష్టంచేసింది. ఇలాంటి అసత్య ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలంటూ పౌరులకు సూచించింది.

## ఆశ లేకపోతే.. జీవితమే లేదు



కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో అధికార మార్పిడి వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మరోసారి స్పందించారు. ఈ మేరకు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆశ లేకపోతే.. జీవితమే లేదని, కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందంటూ పేర్కొన్నారు. ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్ 2025 సదస్సులో డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'కాంగ్రెస్ ప్రభుత్వంలోని రెండో సగభాగం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారా..?' అన్న ప్రశ్న ఆయనకు ఎదురైంది. దీనికి డీకే స్పందిస్తూ.. 'నేను దీనికి సమాధానం చెప్పలేను. కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుంది. ఈ ప్రపంచంలో ఎవరైనా సరే ఆశతో జీవించాలి. ఆశ లేకపోతే.. జీవితమే లేదు' అంటూ చెప్పుకొచ్చారు. సీఎం మార్పు నిర్ణయం పూర్తిగా కాంగ్రెస్ హైకమాండ దేనని తెలిపారు. హైకమాండ్ నిర్ణయం, ఆదేశాల ప్రకారం ముందుకెళ్తామని చెప్పారు. హైకమాండ్ ఏం నిర్ణయిస్తే.. దాన్ని అంగీకరిస్తామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఆయన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

## హిమాచల్‌లో వరదలు.. రూ.1500 కోట్ల తక్షణ సాయం



**ఇంటర్నెట్ డెస్క్:** భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్‌కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ.1500 కోట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోదీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్ శుక్లా తదితరులతో సమావేశమయ్యారు. సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటామని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వరద నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర బృందాల నివేదికలతో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన విజ్ఞప్తుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మోదీ తెలిపారు. అనంతరం పంజాబ్‌లో పర్యటించనున్నారు.

## శృతిమించిన 'జెన్‌జీ' నిరసనలు.. మాజీ ప్రధాని భార్యను చంపేశారు



కాఠ్మాండు: నేపాల్ రాజధాని కాఠ్మాండులో జరిగిన ఘోర ఘటన కలకలం రేపుతోంది. ఆందోళన కారులు నేపాల్ రాజధాని కాఠ్మాండూలో మాజీ ప్రధాని జాలనాథ్ ఖనాల్ సతీమణి రాజ్యలక్ష్మి చిత్రకార్ ఆందోళనకారుల దాడిలో ప్రాణాలు కోల్పోయారు. సోషల్ మీడియా,అవినీతికి వ్యతిరేకంగా జనరేషన్ జెడ్ చేపట్టిన ఉద్యమంతో ప్రధాని కేపీ ఓలీ రాజీనామా చేశారు. మాజీ ప్రధాని కేపీఓలీతో పాటు పలువురు మంత్రులు దేశం విడిచి పారిపోయినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మరింత రెచ్చిపోయిన ఆందోళన కారులు కాఠ్మాండూలోని డల్లూ ప్రాంతంలో మాజీ ప్రధాని జాలనాథ్ ఖనాల్ ఇంటిని ముట్టడించారు. ఖనాల్ సతీమణి రాజ్యలక్ష్మి చిత్రకార్‌ను ఇంట్లో బంధించి, ఇంటికి నిప్పుపెట్టారు. మంటల్లో చిక్కుకున్న రాజ్యలక్ష్మిని కిర్తిపూర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె ప్రాణాలు కోల్పోయారు. మాజీ ప్రధాని ఖనాల్ సతీమణి రాజ్యలక్ష్మి మరణంపై రాజకీయ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భద్రతా వ్యవస్థపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# అప్పటిదాకా మీకు నడ్డా నెంబర్ గుర్తుకు రాలేదా?

**కృష్ణా జిల్లా:** రైతు కన్నీరు కారిస్తే రాష్ట్రానికి అరిష్టం అని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగం పడుతున్న అవస్థలు వర్ణనాతీతమన్నారు. రైతుల కష్టాలు పగవాడికి కూడా రాకూడదనట్లుగా ఉన్నాయన్న పేర్ని నాని.. రైతుకు విత్తనం, ఎరువులు, గిట్టుబాటు ధరలు దక్కడం లేదన్నారు. 'కూటమి ప్రభుత్వంలో రైతు కంట కన్నీరు ఆగటం లేదు. మోదీ త్వరగా జమిలీ ఎన్నికలు పెడితే కానీ ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోయేలా లేదు. చంద్రబాబు నాది నలభై ఏళ్ల అనుభవం.. నాకన్నా పోటుగాడు లేడంటాడు. జగన్ నిరసనలకు పిలుపునిచ్చే వరకు చంద్రబాబు స్పందించలేదు. వ్యవసాయ శాఖ మంత్రి అన్నీ బాగానే ఉన్నాయంటారు. రైతులు యూరియా దాచుకున్నారని మొన్న అన్నాడు. రైతులు మూడుసార్లకు కలిపి ఒకేసారి 75 కేజీలు యూరియా తీసుకుని దాచుకున్నారు అని నిన్న అంటాడు. వ్యవసాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి బాధ్యత ఏమైంది?" అంటూ పేర్ని నాని ప్రశ్నించారు. "కనీసం రైతులకు ఎంత యూరియా అవసరమో తెలుసుకోండి. మా లెక్క ప్రకారం 100 నుంచి 125 కేజీల యూరియా అవసరం ఉంటుంది. మీ లెక్క ప్రకారమైనా 75 కేజీలు ముందే తెచ్చుకోవటం తెలియదా?. యూరియా విషయంలో డ్రామాలు ఆడుతున్నారు. నడ్డాతో మాట్లాడేశారు.. యూరియా పార్సిల్ చేస్తున్నారు.. వచ్చేస్తుంది అన్నారు మోతమోగిస్తున్నారు. రైతు సమస్యలపై వైఎస్ జగన్ నిరసన అనేంత వరకు నడ్డా నెంబర్ మీకు గుర్తుకు రాలేదా?. ఎరువులు తెప్పించుకోవాల్సింది మే, జూన్‌లో కదా.. ..రైతులు రోడ్డెక్కి అల్లాడుతుంటే మీకు కళ్ళు పోయాయా?. రైతులు ఎండలో నిలబడలేక క్యూలైన్లలో చెప్పులు పెట్టి పడిగాపులు కాస్తుంటే వైఎస్సార్‌సీపీ వాళ్ళు గ్రాఫిక్స్ చేస్తున్నారంటున్నారు. ఎవరిని మోసం చేయాలని మీరు ఇదంతా చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ వాళ్లను రోడ్డెక్కనివ్వరు.. ధర్నాలు చేయనివ్వరు. కానీ రైతులకు యూరియా అందుతుందా?. వైఎస్సార్‌సీపీ వాళ్లను పోలీసులను పెట్టి కట్టడి చేసే బదులు.. ఏ ఇంట్లో యూరియా దాచుకున్నారో బయటకు తెచ్చేందుకు వాడొచ్చు కదా



రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన సాగుతుంది. రైతు కష్టాలు చూపించటానికి ప్రజల దగ్గర ఉన్న ఫోన్లు చాలు. వైఎస్సార్‌సీపీ వాళ్లను, సోషల్ మీడియా వాళ్లను బొక్కలో వేయాలి అంటున్నారు. ..రేపు మీరు ఓట్ల కోసం వెళ్తే రైతులు, మిమ్మల్ని ఎందులో వేస్తారు?. ఈ రాష్ట్రంలో.. ఈ ప్రభుత్వం వల్ల ఎవరు సుఖంగా ఉన్నారు? కనీసం మీ పార్టీ నేతలైన సుఖంగా ఉన్నారా?. ఎమ్మెల్యేలు దోచుకుంటున్నారని కార్యకర్తలు అంటున్నారు. మంత్రులు దోచుకుంటున్నారు అని ఎమ్మెల్యేలు అంటున్నారు. మంత్రులను అడిగితే మాదేముంది బాబు, కొడుకులు దోచుకుంటున్నారు అంటున్నారు. ఎమ్మెల్యేలకు క్లాస్ పీకాడు అని మీ అనుకూల మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు. మీకు మూటలు మూటలు డబ్బులు చందాలు ఇచ్చిన వాళ్లు కూడా ఏడుస్తున్నారు ఈ ప్రభుత్వం మాది అని భావిస్తున్న రెండు కులాలు ఏడుస్తున్నారు. కమ్మలు, కాపులు కనీసం అపాయింట్‌మెంట్‌లు కూడా దొరకటం లేదంటున్నారు. దేశ విదేశాలు తిరిగి చందాలు పోగేశారు. ఇప్పుడు వాళ్ల పొలాలేమో ఎమ్మెల్యేలు ఆక్రమించుకుంటున్నారు. ఇవాళ ఇంటి పన్ను మారాలన్నా కూడా టీడీపీ వార్డ్ ఇంచార్జికి 25 వేలు కప్పం కట్టాలి. బెజవాడలో పరిస్థితి ఎలా ఉందో మీకు చందాలు ఇచ్చినవాళ్లను అడిగితే చెప్తారు" అని పేర్ని నాని వ్యాఖ్యాదనించారు.

# ఒకేసారి 3 లక్షల మందికి లబ్ధి

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి సర్కారు ఏర్పాటై.. మరికొన్ని రోజుల్లో ఏడాది పూర్తి కానుంది. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని రేంజులో ఘన విజయం అందుకుంది ఎన్డీఏ కూటమి. మొత్తం 175 స్థానాలకు గానూ.. 164 చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో తిరుగులేని మెజారిటీతో టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, మంత్రులుగా నారా లోకేష్ సహా కీలక నేతలు ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలో జరిగిన ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరి వచ్చే జూన్ 12తో ఏడాది పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు ఏడాది పాలన పూర్తైన సందర్భంగా కొత్తగా నిర్మించిన 3 లక్షల ఇళ్లను ప్రారంభించి.. గృహప్రవేశాలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు జూన్ 12వ తేదీని ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. మూడు లక్షల మంది పేదలకు ఇళ్లను అందించి.. అదేరోజు వారితో గృహప్రవేశాలు చేయించేలా ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూన్ 12 వ తేదీ లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మూడు లక్షల ఇళ్లల్లో ఇప్పటి వరకూ 1.70 లక్షలు పూర్తికాగా.. మరో 60 వేల ఇళ్లు తుది దశలో ఉన్నాయి. గడువులోగా ఇళ్ల



నిర్మాణం పూర్తి చేయించేందుకు ప్రభుత్వం అదనపు సాయం కూడా అందిస్తున్న విషయం తెలిసిందే.బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు రూ.50 వేలు చొప్పున, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు సాయం అందిస్తున్నారు. గడువులోగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేయించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ (హౌసింగ్) అజయ్ జైన్ జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై ప్రతిరోజూ జిల్లా కలెక్టర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిత్యం సమీక్షిస్తున్నారు. పనులను గడువులోగా పూర్తి చేసేలా సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

# లోకేష్ కు పదోన్నతి... ఏకాభిప్రాయం సాధించిన టీడీపీ

**కడప:** లోకేష్ పదోన్నతికి సంబంధించి ప్రజలతో పాటు పార్టీ శ్రేణుల్లో చర్చకు తెరలేపారు. లోకేష్ పై ప్రజలకు ఉన్న అభిప్రాయాన్ని, సానుకూలతలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అదే సమయంలో లోకేష్ పై ఉన్న అపోహలు, అప నమ్మకాలను పోయేలా సైతం సీనియర్లు, జూనియర్లతో మద్దతుగా మాట్లాడించారు.టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ వ్యూహం పక్కా ఉంటుంది. పార్టీలో ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు దాని కోసం బలంగా చర్చ జరగాలని భావిస్తారు. ఏకాభిప్రాయానికి ఎక్కువ శాతం ప్రయత్నిస్తారు. అందుకు తగ్గట్టు సానుకూలత వచ్చిన తరువాతే నిర్ణయం తీసుకుంటారు. ఆది నుంచి అదే వ్యూహం. ఇప్పుడు లోకేష్ కు టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి విషయంలో సైతం అదే ఫార్ములాను అనుసరించారు. మహానాడు వేదికగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకటన ఉంటుందని అంతా భావించారు. అనుకూల మీడియాలో సైతం దీనిపైనే పెద్ద ఎత్తున కథనాలు వచ్చాయి. వ్యతిరేక మీడియాలో సైతం ఇదే హైలెట్ అయ్యింది. కానీ అందరి అంచనాలను తెరదించుతూ..మహానాడులో అటువంటి ప్రకటన రాలేదు. దీంతో పార్టీ శ్రేణుల్లో నిరాశ వ్యక్తమైంది. అయితే ఈ విషయంలో చంద్రబాబు సక్సెస్ అయ్యారు. లోకేష్ పదోన్నతికి సంబంధించి ప్రజలతో పాటు పార్టీ శ్రేణుల్లో చర్చకు తెరలేపారు. లోకేష్ పై ప్రజలకు ఉన్న అభిప్రాయాన్ని, సానుకూలతలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అదే సమయంలో లోకేష్ పై ఉన్న అపోహలు, అప నమ్మకాలను పోయేలా సైతం సీనియర్లు, జూనియర్లతో మద్దతుగా మాట్లాడించారు.ఈసారి టీడీపీ మహానాడు అజెండా చూస్తే లోకేష్ ను ప్రాజెక్టు చేసేందుకు పక్కగా పనిచేసిందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే టీడీపీ భావి నాయకుడిగా లోకేష్ ను చూపించే ప్రయత్నం గట్టిగానే జరిగింది. యనమల రామక్రిష్ణుడు లాంటి సీనియర్ నేతలు పక్కకు వెళ్లిపోయారు. కింజరాపు రామ్మోహన్ నాయుడులాంటి నేతలు క్రియాశీలకంగా కనిపించారు. మహానాడు వేదికగా జూనియర్లకు ఈసారి మాట్లాడేందుకు అవకాశమిచ్చారు. అచ్చంగా చెప్పాలంటే లోకేష్ టీమ్ తోనే మాట్లాడించారన్న మాట. దాదాపు మాట్లాడిన వారంతా ఎన్టీఆర్, చంద్రబాబుతో పాటు లోకేష్ గురించి ప్రస్తావించారు. తద్వారా వారిద్దరి తరువాత టీడీపీ పగ్గాలు లోకేష్ కే అని తేలిపోయింది. ఈ విషయంలో చంద్రబాబు ఆలోచనకు తగ్గట్టుగానే మహానాడులో వ్యూహం ప్రకారం అంతా జరిగిపోయింది. అలా పూర్తి చేశారు కూడా.నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీని తన చేతిలో పెట్టుకున్నారు చంద్రబాబు. సగటు టీడీపీ కార్యకర్త అభిప్రాయం తెలుసు. వారి విషయంలో ఎలా వ్యవహరించాలో చంద్రబాబుకు తెలుసు. 1983 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన చంద్రబాబు టీడీపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. ఫలితాలు వచ్చిన కొద్దిరోజులకే టీడీపీలో చేరారు. కానీ 1985 మధ్యంతర ఎన్నికల్లో పోటీచేయలేదు. కేవలం టీడీపీ వ్యవహారాలు చూసుకుంటానని ఎన్టీఆర్ కు చెప్పారు. అది మొదలు సగటు టీడీపీ నాయకుడి నుంచి కార్యకర్త వరకూ అందరితో సంబంధాలు ఏర్పాటుచేసుకున్నారు. అనతికాలంలోనే పార్టీ యావత్ ను తన స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. 1995లో టీడీపీలో సంక్షోభ సమయంలో ఎన్నెన్నో ప్రశ్నలు, చిక్కుముళ్లను అధిగమించారు చంద్రబాబు. పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు, చివరికి నందమూరి కుటుంబసభ్యులు నందమూరి తారక రామారావును కాదని ..చంద్రబాబు వైపు మొగ్గుచూపారంటే పార్టీ శ్రేణుల్లో ఆయనపై అపార నమ్మకమే కారణం. అయితే దానిని వెన్నుపోటు అని..రాజకీయ దురాక్రమణ అని విశ్లేషకులు, ప్రత్యర్థులు రకరకాల పేర్లు పెట్టారు. కానీ ప్రజలు మాత్రం చంద్రబాబును ఆమోదించారు. పార్టీ శ్రేణులు మూడు దశాబ్దాల పాటు ఆయన నాయకత్వంలో పనిచేసిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.ఇప్పుడు లోకేష్ సైతం పార్టీ శ్రేణుల్లో అదే ఆత్మస్థైర్యాన్ని నింపారు. లోకేష్ క్రియాశీలకం అయిన తరువాత తెలుగుదేశం పార్టీ శ్రేణుల బాగోగులు చూసుకుంటున్నారన్న నమ్మకం కుదిరింది. దశాబ్ద కాలం కిందట ఇదే టీడీపీ శ్రేణులకు సైతం లోకేష్ పై ఎంతమాత్రం నమ్మకం లేకుండా పోయింది. కానీ పదేళ్లలో అన్నిరకాల ఇబ్బందులను అధిగమించారు లోకేష్. సీనియర్ల నుంచి కూడా అభ్యంతరాలు తొలగిపోయాయి. వారు సైతం లోకేష్ కు జైకొట్టక తప్పని పరిస్థితి. అటు చంద్రబాబు సమకాలీకులైన సీనియర్ల వారసులు సైతం లోకేష్ టీమ్ లోకి వస్తున్నారు. లోకేష్ వచ్చిన తరువాత టీడీపీ కార్యకర్తలు తలెత్తుకొని తిరుగుతున్నారని.. వారిని అన్నివిధాలా కాపాడుకోవడంలో సక్సెస్ అయ్యారని మహానాడు వేదికగా టీడీపీ నాయకులతోనే చెప్పించారు. లోకేష్ కు ఇప్పుడు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వకపోవచ్చు కానీ..భవిష్యత్ లో పార్టీ పగ్గాలు ఆయనేనని మాత్రం స్పష్టమైన సంకేతాలు పంపగలిగారు.

## ఏపీలో వృద్ధిరేటు రెండంకెల పురోగతి

-మొదటిపేజీ తరువాయి

సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వద్ధికి అవకాశం ఉందన్నారు. వద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వద్ధి కనిపిస్తోందని తెలిపారు.

## ఏడాదిలో నిడదవోలు అభివృద్ధికి రూ.300 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

స్థానికంగా ఉన్న 30 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దుతామని, ఇప్పటికే ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయని వివరించారు. నియోజకవర్గంలో రూ.52.09 కోట్ల అంచనా వ్యయంతో ఆర్ అండ్ బీ రోడ్లకు మరమ్మతులు, నిర్మాణాలు చేపట్టగా రూ.37.69 కోట్లతో 139.8 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. నిడదవోలు రూరల్, ఉండ్రాజవరం, పెరవలి మండలాల్లోని దాదాపు 40 గ్రామాల్లో స్వయంగా పర్యటించామని, 50 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి పనుల పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఆర్వోబీకి రూ.95 కోట్లు మంజూరు కాగా, అందులో రూ.40 కోట్లతో 60 శాతం పనులు పూర్తి చేశామన్నారు. మిగిలిన పనులు త్వరిగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వంతో చర్చించి జులై 2024లో ఎర్రకాలువ ముంపునకు గురై 3071.41 హెక్టార్లలో పంట నష్టపోయిన 4631 మంది రైతులకు రూ.5.22 కోట్ల ఇన్ పుట్ సబ్సిడీ విడుదల చేయించానని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. దశాబ్దాల కల అయిన ఎర్రకాలువ ముంపుకు దీర్ఘకాలిక పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. పర్యాటక మంత్రిగా వచ్చిన అవకాశంతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అఖండ గోదావరి ప్రాజెక్టులో నిడదవోలును అంతర్భాగం చేసి 4 కోట్లతో పర్యాటకంగా ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, జనసేన పట్టణ అధ్యక్షుడు రంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమలో వైకాపా పట్టు కోల్పోయింది



**అనంతపురం:** అరాచకం, విధ్వంసానికి జగన్.. అభివృద్ధి, సంక్షేమానికి చంద్రబాబు కేరాఫ్ అడ్రస్ అని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాయలసీమ ప్రాంతంలో వైకాపా పూర్తిగా పట్టుకోల్పోయిందని చెప్పారు. అనంతపురంలో బుధవారం 'సూపర్‌సిక్స్–సూపర్‌హిట్' విజయోత్సవ సభ నిర్వహించనున్న నేపథ్యంలో మీడియాతో ఆయన మాట్లాడారు. "తెదేపాకు పట్టున్న రాయలసీమలో మరింత పట్టుబిగించేలా సభ జరుగుతోంది. గతంలో ఎన్టీఆర్.. ఇప్పుడు చంద్రబాబు, బాలకృష్ణ రాయలసీమ నుంచి ప్రాతినిధ్యం వహించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశాం" అని పయ్యావుల తెలిపారు.

**జగన్ అరాచకాలపై ప్రజలకు ఇంకా కోపం పోలేదు: సురేంద్రబాబు**

రానున్న రోజుల్లో రాయలసీమలో వైకాపా జీరోకి పడిపోనుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. "పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల దెబ్బ నుంచి వైకాపా ఇంకా కోలుకోలేదు. సూపర్ 6.. సూపర్ హిట్ సభకు అనంతపురం ఆతిథ్యం ఇవ్వడం సంతోషం. జగన్ అరాచకాలపై ప్రజలకు ఇంకా కోపం పోలేదు" అని సురేంద్రబాబు అన్నారు.

## టూరిజం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వైఎస్ జగన్ భరోసా


-మొదటిపేజీ తరువాయి



వైఎస్ జగన్‌కు ఓ వినతి పత్రం సమర్పించింది. "గత పాతికేళ్ళుగా టూరిజం సంస్థలో కాంట్రాక్ట్ పద్ధతిలో 504 మంది, ఔట్‌సోర్సింగ్‌లో 488 మంది ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. కానీ ఈ జీవోతో మాకు ఉద్యోగ భద్రత లేకుండా చేశారు. టూరిజం ఆస్తులను ప్రైవేట్ పరం చేయడం ద్వారా మా కుటుంబాలు రోడ్డున పడతాయి" అని జగన్ వద్ద కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. తన దృష్టికి వచ్చిన విషయాలను పరిశీలించిన వైఎస్ జగన్.. టూరిజం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని, ఉద్యోగులకు న్యాయం జరిగేలా కృషిచేస్తానని భరోసా ఇచ్చారు.

## భారత ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్

-మొదటిపేజీ తరువాయి



అయిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. 17 మంది ఎంపీలు గైర్హాజరవగా.. 15 ఓట్లు చెల్లకుండా పోయాయి. ఎలక్టోరల్ కాలేజీలో మొత్తం 781 మంది సభ్యులు ఉన్నారని రాజ్యసభ సెక్రటరీ తెలిపారు. ఎన్నికల్లో 767 మంది సభ్యులు ఓటు వేశారని.. 752 చెల్లుబాటు అయ్యాయని ఆయన తెలిపారు. విజయానికి 377 ఓట్లు అవసరమని వివరించారు. సీపీ రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్. ఆయన 1957 అక్టోబర్ 20న తమిళనాడు తిరుప్పూర్‌లో సీకే పొన్నుసామి, కే జానకి దంపతులకు జన్మించారు. తూత్తుకుడిలోని వీఓ చిదంబరం కళాశాల నుంచి బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిగ్రీ అందుకున్నారు. 1974లో ఆయన జనసంఘ్ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీకి ఎన్నికయ్యారు. 1980లో బీజేపీలో చేరారు. అటల్ బిహారీ వాజ్‌పేయికి సన్నిహితుడు. ప్రస్తుతం ఆయన తమిళనాడు గవర్నర్‌గా కొనసాగుతున్నారు. అంతకుముందు ఆయన జూలై 31, 2024 నుంచి మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేశారు. అంతకుముందు ఫిబ్రవరి 2023 నుంచి జూలై 2024 వరకు జార?ండ్ గవర్నర్‌గా సేవలందించారు. తెలంగాణ గవర్నర్‌గా పని చేసిన తమిళిసై సౌందర్ రాజన్ రాజీనామా చేయడంతో ఆమె స్థానంలో తెలంగాణ, పుదుచ్చేరి గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు.ఆయన ఆర్‌ఎస్‌ఎస్‌లో పని చేశారు. బీజేపీ నుంచి 1998 లో కోయంబత్తూర్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999 సార్వత్రిక ఎన్నికల్లోనూ మళ్లీ గెలుపొందారు. ఆయన తమిళనాడు బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కూడా . 2004 సార్వత్రిక ఎన్నికల్లో భారత కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన కే సుబ్బరాయన్ చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. ఇటీవల జగ్‌దీప్ ధన్‌ఖర్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయడంతో బీజేపీ ఆయనను ఎన్డీయే అభ్యర్థిగా ప్రకటించింది.

# సంపాదకీయం

## మానసిక రుగ్మతలతోనే ఆత్మహత్యలు పెరుగుతున్నాయా !

ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్ కన్న ఎక్కువగా, అనగా దాదాపు 12 శాతం ప్రజలు మానసిక ఆరోగ్య (మెంటల్ హెల్త్ డిసార్డర్స్) రుగ్మతలతో సతమతం అవుతున్నారని , దీని వల్ల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతూ, పేదరికం పెరుగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ, డబ్ల్యూహెచ్ఓ తాజా నివేదిక స్పష్టం చేస్తున్నది. "ప్రపంచ ప్రస్తుత మానసిక ఆరోగ్యం (వరల్డ్ మెంటల్ హెల్త్ టుడే)" అనే నివేదికతో పాటు "మానసిక ఆరోగ్య అట్లాస్ 2024(మెంటల్ హెల్త్ అట్లాస్ 2024)" అనే పేరుతో తాజాగా విడుదలైన నివేదికల రూపంలో పలు గంభీరమైన మానసిక ప్రజారోగ్య అంశాలు బయట పడ్డాయి. మానసిక అనారోగ్యాలకు ప్రధాన కారణాలుగా ఆందోళన (ఆంగ్జైటీ), నిరాశ (డిప్రెషన్) విష వలయంలో చిక్కిన అభాగ్యులు, ముఖ్యంగా యువత, మానసిక రుగ్మతలకు లోనవుతున్నారని నివేదిక బహిర్గతం చేయడం కొంత కలవరానికి కారణం అవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలు పెరుగుతున్నాయనే ఆందోళనల నడుమ మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడాని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి ఏట 10 సెప్టెంబర్ రోజున "ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. నేడు అనేక ప్రపంచ దేశాలు మానసిక అనారోగ్యాలకు సరైన సమాధానంగా పలు పథకాలు, పాలసీలు, నిధుల కేటాయింపు చేయడం కొనసాగుతున్నాయి. అన్ని వయస్సుల ప్రజలు, ఆదాయ వర్గాలు, అన్ని దేశాలు, స్త్రీ పురుషులు కూడా మానసిక ఆరోగ్య రుగ్మతల వలలో చిక్కడం గమనించారు. రెండవ అతి పెద్ద దీర్ఘకాలిక ప్రజారోగ్య సమస్యగా మానసిక అనారోగ్య రుగ్మతలు అవతరించడం వల్ల మానవాళి శ్రేయస్సుకు భంగం కలగడం గమనించారు. నేటి డిజిటల్ యుగపు జనాభాకు మానసిక ఆరోగ్య సవాళ్లు రోజు రోజుకు పెరగడంతో సత్వరమే ప్రజారోగ్య పరిరక్షణకు పెట్టుబడులు పెంచడం వల్ల కుటుంబ పౌర సమాజ ఆరోగ్యం కుదుట పడుతుందని నివేదిక అంచనా వేస్తున్నది. మానసిక ఆరోగ్యంపై పెట్టుబడి అంటే ప్రజారోగ్యంపై పెట్టుబడి అని భావించాలని ఐరాస నివేదిక సారాంశంగా తెలుపుతున్నది. మానసిక ఆరోగ్యం ప్రతి ఒక్కరి కనీస మౌళిక హక్కు అని తెలుసుకోవాలి. మానసిక రుగ్మతలకు చికిత్స అందించని యెడల అవి ముదిరిపోయి చివరకు ఆత్మహత్యలు కూడా పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు. 2021లో ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో 7.27 లక్షలు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఈ సమస్య యువతలో మరింత అధికంగా ఉన్నట్లు గమనించారు. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు–2030 అంచనాల ప్రకారం 2030 నాటికి కనీసం 33 శాతం వరకు ఆత్మహత్యలు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ ప్రస్తుతం పరిణామాల అధ్యయనం ప్రకారం 12 శాతం వరకు మాత్రమే కట్టడి చేయగలిగే స్థాయికి చేరవచ్చని నివేదిక పేర్కొనడం అన్ని దేశాలకు ఒక తీవ్రమైన హెచ్చరికను చేసినట్లు అవుతున్నది. మానసిక రుగ్మతల్లో ఆందోళన, నిరాశ లాంటివని ప్రధానంగా మానవాళినా పట్టి పీడిస్తున్నాయని గమనించారు. మానసిక అనారోగ్యాల వల్ల పరోక్షంగా కుటుంబాలపై ఆర్థిక భారం పడడం, ఆ వ్యక్తులు తమ వృత్తిపరమైన పనులను చేసుకోకపోవడంతో ఆయా కుటుంబాల్లో పేదరికం పెరగడం జరుగుతోంది. మానసిక రుగ్మతల చికిత్స, నివారణలకు సత్వరమే సుస్థిర పెట్టుబడులు పెట్టడం, అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం, అనేక సంస్థలు కలిసి సమన్వయంతో పని చేయడం, మానసిక రుగ్మతల పట్ల అపోహలు తొలగించడం, వీటికి కారణమైన మూలాలను వెతికి పట్టుకోవడం నిరంతరం జరగాలని నివేదిక సూచిస్తున్నది. గత దశాబ్దకాలంగా ప్రభుత్వాలు కేటాయిస్తున్న మొత్తం ప్రజారోగ్య నిధుల్లో కేవలం 2 శాతం మాత్రమే మానసిక రుగ్మతల కట్టడికి వినియోగిస్తున్నట్లు గమనించారు. అమెరికా ఒక్కొక్కరిపై 65 దాలర్లు మానసిక రుగ్మతల కట్టడికి కేటాయిస్తే, అత్యల్ప ఆదాయ దేశాలు కేవలం సగటుల తలసరి 0.04 దాలర్లు మాత్రమే కేటాయించడం సమస్య గంభీరతను స్పష్టం చేస్తున్నది. మానసిక వైద్యులను సంప్రదించడానికి మఅనసిక రోగులు ముందుకు రాకపోవడం పెద్ద సమస్యగా కనిపిస్తున్నది. అల్పాదాయ దేశాల్లో కేవలం 10 శాతం మానసిక రోగులు చికిత్సలు పొందగలుగుతున్నారని, అభివృద్ధి చెందిన దేశాల్లో 50 శాతం మానసిక రోగులు చికిత్సలకు చొరవ చూపుతున్నట్లు గమనించారు. మానసిక ఆరోగ్య పరిరక్షణకు చిన్న పిల్లలు, పాఠశాలలు, కళాశాలల్లో మానసిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పవలసిన అవసరాన్ని గుర్తించాలని నివేదిక వివరిస్తున్నది. కొన్ని దేశాల్లో 2020లో 39 శాతం మాత్రమే మానసిక ఆరోగ్య కేంద్రాలు పని చేయగా, నేడు అవి 80 శాతం వరకు పెరగడం కొంత ఊరటను కలిగిస్తున్నది. నేటి డిజిటల్ స్మార్ట్ సమాజంలో మానసిక ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వాలు పెట్టుబడులను భారీగా పెంచడం, అన్ని స్థాయిల్లో మానసిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పడం, చట్టబద్దంగా మానసిక రోగులకు కనీస హక్కులు కల్పించడం, సుస్థిర నిధుల కేటాయింపు, పౌర సమాజ–ఆధార మానసిక ఆరోగ్య కేంద్రాల విస్తరణ, వ్యక్తి–ఆధార మానసిక ఆరోగ్య భద్రతలకు ప్రాధాన్యం ఇవ్వాలని డబ్ల్యూహెచ్ఓ సూచిస్తున్నది. ఈ హెచ్చరికలను పెడచెవిన పెడితే మానసిక ఆరోగ్య రుగ్మతలు విపత్తు వలె మారి పౌర సమాజం, కుటుంబాలు అనారోగ్య అయోమయంలో మునిగి జీవితాలు ఆత్మహత్యల వరకు చేరవచ్చని తెలుసుకుందాం. ఆత్మహత్యలు లేని ప్రపంచాన్ని నిర్మించుకుందాం.

# అద్భుత ప్రతిభాశాలి కవి సమ్రాట్

తెలుగువారికి తొలి జ్ఞానపీఠాన్ని అందించిన బహుముఖ ప్రజ్ఞాలు కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ. విశ్వనాథ వారి ఏ రచన అయినా సరే భారతీయ ఆత్మను, జీవుని వేదనను ప్రతిబింబించేదే. ప్రతీ అక్షరంలోను అసాధారణ ఊహాశక్తిని, అద్భుత రచనాశైలిని నింపి పాఠకుల హృదయాలలోకి పరుగులెత్తించ గలిగిన శక్తి ఆయన సొంతం. తెలుగు సాహిత్య ప్రక్రియల్లో విశ్వనాథ వారు స్పృశించని ప్రక్రియ లేదు. తన రచనల ద్వారా కులాతీత, మతాతీత విధానాలను ఎండగట్టారు. ఆధునిక తెలుగు రచయితల్లో ఆయన పేరు లేకుండా తెలుగు సాహిత్య చరిత్ర గురించి వివరించడం అసాధ్యం. విశ్వనాథ 1895, సెప్టెంబరు 10న కృష్ణా జిల్లా నందమూరు గ్రామంలో జన్మించాడు. తండ్రి శోభనాద్రి, తల్లి పార్వతమ్మ. ఈయన భార్య వరలక్ష్మమ్మ. విద్యాభ్యాసము నందమూరు, ఇందుపల్లి, మరియు పెదపాడు గ్రామాల్లోను, పై చదువులు బందరు పట్టణంలోను సాగాయి. బందరు హైస్కూలులో తిరుపతి వేంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి తెలుగు ఉపాధ్యాయునిగా లభించడం ఆయన అదృష్టం. బి.ఎ. తరువాత విశ్వనాథ బందరు హైస్కూలులోనే ఉపాధ్యాయునిగా చేరాడు. ఉద్యోగం చేస్తూనే మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి ఎమ్.ఎ. పట్టా సాధించాడు. తరువాత కాలంలో ఈయన వివిధ కళాశాలల్లో అధ్యాపక పదవులు నిర్వహించాడు. బందరు నేషనల్ కాలేజి (1928), గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కాలేజీ (ఏసీ కాలేజీ) (1938 వరకు), విజయవాడ లో ఎస్.ఆర్.ఆర్.%ౖ?% సి.వి.ఆర్. కాలేజి (1938–1959), కరీంనగర్ ప్రభుత్వ ఆర్ట్స్ %ౖ% సైన్స్ కాలేజి (1959) మొదలైన కళాశాలల్లో ఆయన పని చేసాడు. 1957 లో విశ్వనాథ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షుడుగానూ, 1958లో విధానమండలికి నామినేటెడ్ సభ్యుడుగానూ పని చేశాడు. మహాత్మా గాంధీ నడుపుతున్న సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొనడం కోసం ఉద్యోగాన్ని వదులు కున్నాడు. 1916 లో "విశ్వేశ్వర శతకము" తో విశ్వనాథ రచనా ప్రస్థానము ప్రారంభ మైనది. అప్పటి జాతీయోద్యమ ప్రభావంతో ఆ సమయంలోనే "ఆంధ్ర పౌరుషము" రచించాడు. 1920 నాటికే తెలుగులో ప్రసిద్ధ కవిగా గుర్తింపు తెచ్చు కొన్నాడు. 1961 లో కరీంనగర్ ప్రభుత్వ కళాశాలలో ప్రాచార్యునిగా పదవీ విరమణ చేసిన తరువాత పూర్తి స్థాయిలో తన సమయాన్ని సాహితీ వ్యాసాంగానికే కేటాయించాడు. తరువాత విశ్వనాథ రచనా పరంపర పుంఖానుపుంఖాలుగా కొనసాగింది. 25 పైచిలుకు కావ్యాలు, 6 శతకాలు, 13 గేయ కావ్యాలు, 15 నాటకాలు, 88 నవలలు, 10 సంస్కృత నాటకాలు, 10 విమర్శన గ్రంథాలు, మరెన్నో వ్యాసాలు, ఉపన్యాసాలు... తెలుగుభాషకు విశ్వనాథ ఎనలేని సేవలు అందించాడు. ఆయన రచనలను కొన్ని ఇతర భాషలలోకి అనువదించారు. రేడియో కోసం నాటకాలు, ప్రసంగాలు రూపొందించాడు.విశ్వనాథ రచనల్లో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సినవి... ఆంధ్ర పౌరుషము, రామాయణ కల్పవృక్షము, వేయిపడగలు, కిన్నెరసాని పాటలు, పురాణవైర గ్రంథమాల, కాశ్మీర చారిత్రిక నవలలు, విశ్వనాథ మధ్యాక్కఱలు, నన్నయ ప్రసన్నకథాకలితార్థయుక్తి వంటివి. తెలుగు తనమన్నా, తెలుగు భాష అన్నా విశ్వనాథకు ప్రత్యేక అభిమానం. ఆంధ్ర పౌరుషం, ఆంధ్రప్రశస్తి ఆయన మొదటి రచనల లోనివి. విశ్వనాథ రచనలలో ఆయన పాండిత్యమే కాక, రచనాశిల్పం, పాత్ర చిత్రణ, చారిత్రక అవగాహన, వ్యుత్పత్తి అద్భుతంగా కనిపిస్తుంటాయి. తన రచనలలో శ్రీమద్రామాయణ కల్పవృక్షం (జ్ఞానపీఠ అవార్డు లభించినది)



తనకు వ్యక్తిగతంగా ఎంతో తృప్తినిచ్చిందని అంటుండే వాడు. ఎందరో కవులు వ్రాసినా మళ్ళీ ఎందుకు వ్రాయాలంటే రోజూ తింటున్నామని అన్నం తినడం మానివేయడం లేదుగదా అన్నాడు. వేయిపడగలు నవలను మాజీ ప్రధాన మంత్రి పి.వి.నరసింహారావు "సహస్రఫణ్" పేరుతో హిందీ లోకి అనువదించాడు. భారతీయ సంస్కృతి, ఆచారం, విశేషాలు, మధ్య తరగతి జీవన విధానాలు ఈ నవలలో విశేషంగా చూప బడ్డాయి. తమిళనాడులోని మదురై ప్రాంతం నేపధ్యంలో వచ్చిన నవల "ఏకవీర"ను పుట్టపర్తి నారాయణాచార్యులు మళయాళంలోనికి, అంబటిపూడి హనుమయ్య తమిళంలోనికి అనువదించారు. ఏకవీర సినిమా కూడా వచ్చింది. ఆ సినిమాకు సి.నారాయణరెడ్డి మాటలు, పాటలు సమకూర్చా డు. విశ్వనాథ వ్యక్తిత్వం ప్రాచీన విధానాలకు, ఆచారాలకు కట్టుబడ్డది. భారతీయత మీద, తెలుగుదనం మీద అభిమానం కలిగింది. తన అభిప్రాయాలను, ఇష్టాయిష్టాలను నిక్కచ్చిగా తెలిపేవాడు. ఈ కారణంగా విశ్వనాథను వ్యతిరేకించిన వారు చాలామంది ఉన్నారు. ఛాందసుడు అనీ, "గతకాలమే మేలు వచ్చుకాలము కంటెన్" అనేవాడు అనీ (శ్రీశ్రీ విమర్శ) విమర్శించాడు. విశ్వనాథకు పాశ్చాత్య సాహిత్యం అంటే పడదని అనుకొంటారు. కాని ఆయన పాశ్చాత్య సాహిత్యం పట్ల గౌరవం కలిగి ఉండేవాడు. షేక్స్పియర్, మిల్టన్, షెల్లీ వంటి కవుల రచనలను ఆసాంతం పరిశీలించాడు. 1964లో ఆంధ్ర విశ్వ కళాపరిషత్ "కళాప్రపూర్ణ" తో సన్మానించింది. 1942లో గుడివాడ లో "గజారోహణం" సన్మానం జరిగింది. 1956 లో షష్టి పూర్తి వేడుకలు కూడా గుడివాడలో ఘనంగా జరిగాయి. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం డి.లిట్ పట్టాతో సన్మానించింది. 1962 లో "విశ్వనాథ మధ్యాక్కఱలు" రచనకు కేంద్రసాహిత్య అకాడెమీ వారి బహుమతి లభించింది. 1970 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "ఆస్థాన కవి"గా గౌరవించింది. 1970 లో భారత ప్రభుత్వము "పద్మభూషణ పురస్కారం"తో గౌరవించింది. జ్ఞానపీఠ అవార్డు పొందిన తొలి రచయిత. కొన్ని రచనలను రేడియో నాటికలుగా మలిచారు. ఆయన రచనలను ఇతర భాషల్లో కూడా అనువదించారు. విశ్వనాథ చేపట్టని ప్రక్రియ కాని, ప్రయోగం కానీ లేదు. నవల, కథ , నాటిక, పాట, ఏదైనా తగిన పరిష్కారాన్ని అందించే విధంగా ఉండటం స్పష్టంగా కనిపిస్తుంది. ఆయన పద్య రచన అపూర్వం. సంస్కృత నాటకాల్లో గుప్త పాశుపతం, అమృత శర్మిష్ఠ తెలుగు నాటకాల్లో కనకరాజు, అనార్కలి ప్రసిద్ధమైనవి. ఆయన కొన్ని పత్రికలకు సంపాదకులుగా కూడా పని చేశాడు. కొంతకాలం ఆయన ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమికి ఉపాధ్యక్షుడుగా ఉన్నాడు. విశ్వనాథ రచనల్లో ప్రత్యేకంగా ఆంధ్రపౌరుషము, రామాయణ కల్పవృక్షము, వేయిపడగలు, కిన్నెరసాని పాటలు, పురాణవైర గ్రంథమాల, కాశ్మీర చారిత్రిక నవలలు, విశ్వనాథ మధ్యాక్కఱలు, నన్నయ ప్రసన్నకథాకలితార్థయుక్తి వంటివి. తెలుగు తనమన్నా, తెలుగు భాష అన్నా విశ్వనాథకు ప్రత్యేక అభిమానం. ఆంధ్ర పౌరుషం, ఆంధ్రప్రశస్తి ఆయన మొదటి రచనల లోనివి. విశ్వనాథ రచనలలో అతని పాండిత్యమే కాక, రచనాశిల్పం, పాత్ర చిత్రణ, చారిత్రక అవగాహన అద్భుతంగా కనిపిస్తుంటాయి. ఆయన చేసిన "రామాయణ కల్పవృక్షము" అనే పుస్తక రచనకు గాను జ్ఞాన పీఠ అవార్డు అందు కున్నారు. కోల్‌కతా, ముంబయి ఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు వంటి పట్టణాల్లో ఆయన పొందిన సత్కారాలు అపూర్వమైనవి. 1964లోఆంధ్ర విశ్వ కళా పరిషత్ విశ్వనాథను "కళా ప్రపూర్ణ" బిరుదుతో సత్కరించారు. భారత ప్రభుత్వం "పద్మభూషణ్" బిరుదుతో గౌరవించింది. ఇతర ప్రభావాలు, ప్రలోభాలు లేని విశ్వనాథ స్వాతంత్ర్య రచనా శైలిని స్పృశిస్తూ గురువు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి తన శిష్యుని గురించి ఇలా అన్నాడు..."నా మార్గమ్మును కాదు, వీని దరయన్ నా తాత ముత్తాతలందే మార్గమ్మును కాదుబీ మార్గమదే యుంకెదో యనంగా వలెన్ సొమాన్యుండన రాదు వీని కవితా సమ్రాట్ వవుత మా హేతువై,యా మచ్చిష్యుని దా వరించినది, నేనంతే ముదంబందెదన్". కవిగా పండితునిగా, నవలా రచయితగా, నాటక కర్తగా, విమర్శకుడుగా, గాయకు డిగా రాణించిన విశ్వనాథ 1976 అక్టోబరు 18న తనువు చాలించారు. ఆ అద్భుత ప్రతిభాశాలి నడిచిన సాహితీసేవా మార్గంలో నేటి యువత చిత్తశుద్ధితో అడుగులు వేయాలని ఆశిద్దాం. సూర్యుని కాంతి, చంద్రుని వెన్నెల, కృష్ణమ్మ పరవళ్ళు, గోదారి చల్లదనం ఉన్నంతవరకు తెలుగు సాహిత్య అభిమానుల గుండెల్లో విశ్వనాథ మరియు ఆయన రచనలు చిరస్మరణీయం.

# వడ్డాది పాపయ్యకుంచెలో విరిసిన తెలుగుదనం

వడ్డాది పాపయ్య (సెప్టెంబరు 10, 1921 –డిసెంబర్ 30, 1992) తెలుగు చిత్రకళా ప్రపంచంలో ఒక అపూర్వ చిత్ర కారుడు. "వ.పా." అనే పొడి అక్షరాల సంతకం చూసిన వెంటనే ఆ బొమ్మ ఎవరిదో చెప్పకుండానే అర్థమయ్యేది. తెలుగు పత్రికలు, పుస్తకాలు, బాలల కథలు, పురాణ చిత్రాలు, పల్లె దృశ్యాలు ఆయన కుంచె తాకిడితో జీవం పోసు కున్నాయి. కేవలం ఒక చిత్రకారుడిగా కాకుండా రచయితగా, దృశ్య కవిగా, సృజనాత్మక తపస్విగా ఆయన నిలిచారు. శ్రీకాకుళం పట్టణంలో రామమూర్తి, మహాలక్ష్మి దంపతులకు జన్మించిన పాపయ్య తండ్రి చిత్రకళా ఉపాధ్యాయుడు కావడం వలన చిన్ననాటి నుంచే రంగుల లోకంలో మునిగి పోయాడు. ఐదేళ్ల వయసులోనే హనుమంతుని చిత్రాన్ని గీసి తన ప్రతిభను చాటుకున్నాడు. రాజా రవివర్మ, దామెర్ల రామారావు వంటి దిగ్గజాల ప్రభావం ఆయనపై బలంగా పడింది. కానీ ఆయన వారిని అనుకరించకుండా తనకంటూ ఒక ప్రత్యేక శైలిని రూపు దిద్దుకున్నారు. బొమ్మలపై మక్కువ వయసు పెరిగేకొద్దీ సాధనగా మారి, సాధన తపస్సుగా పరిణమించి, ఆ తపస్సే ఆయన చిత్ర జీవితమైంది. ఆయన శైలిలో సంప్రదాయం, ఆధునికత, జానపదం, పల్లెపాటల సౌందర్యం అంతర్లీనంగా కలిసి పోయేవి. మహిళా రూప చిత్రణలో ఆయనకున్న ప్రతిభ అసామాన్యం. స్త్రీ రూపం ఆయన చిత్రాల్లో దివ్యమైన సౌందర్యానికి ప్రతీకగా నిలిచింది. "వడ్డాది బ్యూటీ" అన్న పదం తెలుగు పాఠక లోకంలో ఒక ప్రత్యేక ముద్ర వేసింది. ఆయన గీసిన సీతారాములు, రాధాకృష్ణులు, శివపార్వతులు లాంటి దైవ రూపాలు పుస్తకాల్లో చూడగానే ఆ పాత్రలపై మరింత భక్తి, మమకారం కలుగుతాయి. అదే విధంగా ఆయన సృష్టించిన పల్లె ఆడపిల్లల రూపాలు, మత్స్యగంధి, ఊర్మిళ నిద్ర వంటి చిత్రాలు పల్లెటూరి అందాలను సజీవం చేస్తాయి. వడ్డాది పాపయ్య చిత్రాలు తెలుగు పత్రికా ప్రపంచంలో ఒక విప్లవం. "చందమామ" పత్రికలో మూడు దశాబ్దాలకు పైగా ఆయన చిత్రాలు వెలువడ్డాయి. కథ చదివే ముందే పాఠకుని మనసును గెలుచు కునేది ఆయన వేసిన బొమ్మే. "భారతి", "చంద్రిక", "ఆంధ్ర పత్రిక", "ఆంధ్రజ్యోతి", "స్వాతి", "అభిసారిక", "యువ" వంటి పత్రికల్లో ఆయన బొమ్మలు ప్రత్యేక ఆకర్షణ. ఆయన చిత్రాలు కోసం పత్రికలు అమ్ముడయ్యేవి అనడం అతిశయోక్తి కాదు. గుడిపాటి వెంకట చలం, మల్లాది వెంకట కృష్ణమూర్తి, యద్దనపూడి సులోచనా రాణి నవలలకు ఆయన వేసిన కవర్



ఆర్ట్ ఆ పుస్తకాల ప్రాచుర్యాన్ని రెట్టింపు చేసింది. ఒక చిన్న చిత్రం కూడా సాహిత్యానికి ఎంత జీవం పోసుకోగలదో ఆయన చూపించారు. ఆయన చిత్రాల్లో రంగుల వినియోగం అపూర్వం. నీలి రంగుపై ఆయనకున్న మక్కువ ప్రత్యేకంగా చెప్పుకోవాలి. తైల వర్ణాల కంటే నీటి రంగుల్లోనే తాను కోరుకున్న సున్నితత్వం సాధ్యమవుతుందని భావించేవారు. నలుపు–తెలుపు చిత్రాల్లోనూ ఆయన ప్రతిభ తక్కువేమీ కాదు. వెలుగు–నీడల సమన్వయం ఆయన చిత్రాలకు అద్భుతమైన ఆహ్లాదాన్ని, కవితాత్మకతను తెచ్చింది. జీవంతో కూడిన రేఖలు, మృదువైన స్పర్శ, అలంకరణలోని నైపుణ్యం ఆయన చిత్రాలకు ప్రత్యేకతను ఇచ్చాయి. చిత్రకళ మాత్రమే కాకుండా రచనలోనూ ఆయన ప్రతిభ ప్రదర్శిం చారు. "చందమామ"లో కొడవటిగంటి కుటుంబ రావు మొదలు పెట్టిన "దేవీ భాగవతం" కథలను పూర్తి చేయడంతో పాటు "విష్ణుకథ" అనే పౌరాణిక సీరియల్ను రచించారు. చిన్నపిల్లల ఊహా ప్రపంచాన్ని విస్తరించేలా ఆయన చిత్రాలు, రచనలు ఒకేసారి ఆకర్షించేవి. పంచతంత్రం కథల్లోని జంతు పాత్రలకు ఆయన గీసిన చిత్రాలు ఇప్పటికీ పాఠకుల మదిలో నిలిచిపోయాయి. పాపయ్య నిరాడంబర జీవనశైలిని అవలం బించారు. ఇంటర్వ్యూలు, ప్రదర్శనలు, వ్యక్తిగత ప్రాచుర్యం ఆయనకు ఇష్టం ఉండేది కాదు. కళను గౌరవించాలి, కళాకారుని కాదు అని ఆయన నమ్మకం. ప్రయోగాత్మకంగా జీగురు మట్టి, సున్నం, బొగ్గు వంటి సామాన్య పదార్థాలతో కూడా అద్భుతమైన చిత్రాలు సృష్టించారు. తన జీవితాన్ని కళకే అంకితం చేసి, వేలాది చిత్రాలను సృష్టించి, తెలుగువారి హృదయాల్లో శాశ్వతంగా నిలిచి పోయారు. 1992 డిసెంబర్ 30న ఆయన మరణం సంభవించినా ఆయన కుంచె సృష్టించిన రూపాలు, ఆయన వేసిన పుస్తక కవర్లు, ఆయన అలంకరించిన పత్రికా పుటలు నేటికీ జీవంగా ఉంటూ తెలుగు సంస్కృతిని ప్రతిబింబిస్తున్నాయి. వడ్డాది పాపయ్య తెలుగు చిత్రకళకు కేవలం ఒక పేరు కాదు, ఒక యుగం. ఆయన కుంచెలో సౌందర్యం విరిసింది, ఆయన బొమ్మల్లో తెలుగుదనం మిగిలింది, ఆయన కృషిలో ఒక సంస్కృతికి చిరస్మృతి సొంతమైంది. తెలుగు చిత్రకళకు వడ్డాది పాపయ్య ఒక దీపస్తంభం. ఆయన కళలో శిల్ప సౌందర్యం, సాహిత్యానికి జీవం, పాఠకుల హృదయాల్లో అజరామరమైన స్థానం ఉన్నాయి.

# డొక్కా సీతమ్మ కాంటీన్ లో పేదలకు అన్నదానం





**తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం నిర్విరామంగా నిర్వహణ**

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈరోజు ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కురుమళ్ల నాగేశ్వరావు, అంకం ఓం కృష్ణ,పాఠంశెట్టి రమేష్, సత్తి సోమరాజు, డ్రిల్ మాస్టారు,కాయల మణికంఠ,అడబాల వీరబాబు ,శ్రీమన్నారాయణ, కనకరాజు,రేవూరి శ్రీను, పాట్టంశెట్టి శివ, నాగేంద్ర, జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# శివ కేశవుల ఆలయ అభివృద్ధికి 10 లక్షల విరాళం అందజేసిన ముమ్మిడి రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులు





**రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులను ప్రశంసించిన ఆలయ అభివృద్ధి కమిటీ మరియు గ్రామస్తులు**

**ఆలయ స్థలదాత పాలాట్ల భగవతి లక్ష్మీదేవిని ప్రత్యేకంగా అభినందించిన రాజ్యలక్ష్మి**

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి, శ్రీ అష్టలక్ష్మి సమేత లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయ అభివృద్ధి, పలు విగ్రహాల ప్రతిష్ట నిమిత్తం గొల్లప్రోలు గ్రామానికి చెందిన ముమ్మిడి వీర వెంకట రాజ్యలక్ష్మి తన భర్త స్వర్గీయ రామాంజనేయులు జ్ఞాపకార్థం ఆమెతో సహా తన కుమారులైనటువంటి వీర వెంకట సూరిబాబు కోడలు గౌరీ పార్వతి, చిన్న కుమారుడు నరసింహామూర్తి కోడలు శ్రీ గంగా గంగాభవానీలు 10 లక్షల విరాళం ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేశారు. గత కొన్ని సంవత్సరములుగా ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పరిశీలించి సంతృప్తి చెందిన రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులు తమ వంతు సహకారం అందజేయాలనే సంకల్పంతో ఈ విరాళం స్వామివారికి సమర్పించినట్లు తెలిపారు. అదేవిధంగా ఆలయాల నిర్మాణానికి స్థలం సమకూర్చిన పాలాట్ల భగవతి లక్ష్మీదేవిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఈ రెండు ఆలయాలు మరింత అభివృద్ధి చెందాలని తద్వారా భక్తులకు స్వామివారి సంపూర్ణ అనుగ్రహంతో పాటు కరుణాకటాక్షములు కలగాలనే సదుద్దేశంతో తమ కుటుంబ సభ్యులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఆలయ అభివృద్ధి కమిటీని ప్రత్యేకంగా ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని దైవ కార్యక్రమాలు నిర్వహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయంలో జరిగే వివిధ కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఆలయ ధర్మకర్త స్వర్గీయ ఆరాధ్యుల శ్రీనివాసశర్మ కుమారుడు వేద పండితులు ఆరాధ్యుల లక్ష్మీ నరసింహశర్మ, ఆలయ ప్రధానార్చకులు మురళీ శర్మ, సాయి శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించాగా రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి మేము సైతం అంటూ ముందుకొచ్చిన రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులకు ఆలయ అభివృద్ధి కమిటీతో పాటు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# నెల్లూరు నగరంలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో అన్నదాత పోరు విజయవంతం..



**సెప్టెంబర్ 9 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** 4 వేల మంది వైఎస్ఆర్సిపి నేతలు, రైతులతో కలెక్టరేట్ వరకు.. ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సాగిన ర్యాలీ.. కూటమి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను... కలెక్టరేట్ సాక్షిగా.. ముక్తకంఠంతో ఖండించిన వైఎస్ఆర్సిపి అన్నదాతకు మద్దతుగా యూరియా బ్లాక్ మార్కెట్ ను నిరసిస్తూ.. వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో నెల్లూరు వీఆర్సీ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు 4 వేల మంది.. వైఎస్ఆర్సిపి నాయకులు, రైతులతో ర్యాలీ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు, వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి గారు, వైఎస్ఆర్సిపి మహిళా విభాగం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత గార్ల తో పాటుగా .. వేలాదిమంది వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, రైతులు తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ముందుగా విఆర్సి సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి.. కాకాని గోవర్ధన్ రెడ్డి గారు, పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు.. రైతు సంఘాల నేతలతో కలిసి నివాళులర్పించారు అనంతం రైతులకు సంఘీభావంగా వి ఆర్ సి సర్కిల్ నుంచి .. కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన.. నాయకులు కార్యకర్తలు రైతులతో.. ఓల్డ్ జడ్పీ కార్యాలయం రోడ్డు మొత్తం కిక్కిరిసింది. కూటమి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను.. నిరసిస్తూ.. ర్యాలీ కలెక్టరేట్ వరకు విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు.. కూటమి ప్రభుత్వం రైతుల పట్ల.. దుర్మార్గపు విధానాలను ఖండించారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. ఈరోజు చంద్రబాబు నాయుడి ప్రభుత్వంలో .. రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కన్నీళ్ల నుంచి పుట్టిందే వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాత పోరు కార్యక్రమం అని అన్నారు. ఈరోజు రైతులకు సంఘీభావంగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహిస్తుంటే.. కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు షరతులతో అనుమతి ఇవ్వడం దారుణం అన్నారు. కేవలం 15 మందితో మాత్రమే అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించుకోవాలని పోలీసులు.. నిషేధాజ్ఞలు విధించడం.. కూటమి ప్రభుత్వ పరాకాష్టకు నిదర్శనం అన్నారు. ఈరోజు వైయస్ఆర్సీపీ ప్రజల పక్షాన నిలబడి ఎలాంటి కార్యక్రమం నిర్వహించిన కూటమి ప్రభుత్వం దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు నెల్లూరు జిల్లాకు విచ్చేసే.. సమయం నుంచి నేటి వరకు ఇలాంటి నిషేధాజ్ఞలతోనే వైఎస్ఆర్సిపిని.. అనగదొక్కాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను,ప్రజలను నిర్బంధించేలా.. ఎక్కడికక్కడ చెక్పోస్టులు పెట్టడం, రోడ్లు పై గుంతలు తవ్వడం.. ఇలా ఇష్టం వచ్చిన రీతిలో పోలీసులు.. అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. ఈరోజు నెల్లూరులో జరుగుతున్న అన్నదాత పోరు కార్యక్రమాన్ని కూడా అడ్డుకునేందుకు ఎక్కడికక్కడ చెక్పోస్టులు పెట్టి రైతులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలను నిర్బంధిస్తున్నారని ఇంతటి దుర్మార్గం ఎక్కడైనా ఉంటుందా ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం రైతులకు మంచి చేసి ఉంటే.. ఈరోజు ఈ అన్నదాత పోరు కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి.. చేపట్టి ఉండేది కాదని తెలిపారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు, ఉచిత విద్యుత్తు అందించి రైతులకు వెన్నుదన్నుగా నిలిచారని.. అలాగే జలయజ్ఞం ద్వారా అనేక సాగునీటి ప్రాజెక్టులను చేపట్టి రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చారని తెలిపారు. అనంతరం వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి.. రైతులకు విత్తనాలు దగ్గర నుంచి.. పంట అమ్ముకునేంతవరకు భరోసాగా నిలిచారని తెలిపారు. అలాగే రైతులకు వ్యవసాయ సాయంగా రైతు భరోసా అందించడం కాని.. 9 గంటల ఉచిత విద్యుత్ ను నిరంతరాయంగా ఇవ్వడం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లోనే సాధ్యపడిందన్నారు. రైతు కంట కన్నీరు మంచిది కాదని.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన వైఎస్ఆర్సిపి ముందుండి పోరాటం చేయడంలో ఎప్పుడు.. సిద్ధంగా ఉంటుందని తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ గారిని కలిసి.. రైతు సమస్యలు, రైతులకు యూరియా సంపూర్ణంగా అందించాలని, అలాగే యూరియా బ్లాక్ మార్కెట్ కు అడ్డుకట్ట వేయాలని కోరుతూ..నేతలు మెమరాండం అందజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,రైతులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఆర్డిఓ ఆఫీస్ కు రైతుల సమస్యలపై విన్నపత్రాన్ని అందజేశారు

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా కేంద్రం లో ఉన్నటువంటి ఆఫీస్ కు ర్యాలీగా వెళ్లి అనంతపురం కి రైతుల సమస్యల పై వినతి పత్రాన్ని అందజేసేందుకు ర్యాలీగా వెళ్తున్న కూడేరు మండలం వైసీపీ నాయకులు.ఈ కార్యక్రమం లో రైతువిభాగం అధ్యక్షులు శిద్దారెడ్డి,ఉపాధ్యక్షులు బండారు ఈ ఎంపీపీ నారాయణ రెడ్డి,కన్వీనర్ రామచంద్రా రెడ్డి,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దేవేంద్ర,వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు,మరుట్ల 3 వ కాలని ధనుంజయ,ముద్దలపురం సర్పంచ్ ధనుంజయ వైసీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకులు నెల్లూరు వెంకటేశ్వరరావు అకాల మృతి



**నెల్లూరు లీల శ్రీనివాసరావుకి పితృవియోగం !**

**చేగిరెడ్డిపాడు లో విషాద ఛాయలు!**

**జి.కొండూరు:(09 సెప్టెంబర్, ప్రజా జ్యోతి ప్రతి నిధి):**జి.కొండూరు మండలం కందులపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరు లీల శ్రీనివాసరావుకి పితృవియోగం కలిగింది. అతని తండ్రి నెల్లూరు వెంకటేశ్వరరావు (92)మంగళవారం తుది శ్వాస విడిచారు. నెల్లూరు వెంకటేశ్వరరావు ఈ ప్రాంతంలో రైతు బిడ్డగా....ప్రజా నాయకుడిగా... దీర్ఘకాలపు పాటు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులుగా పని చేశారు.ఈయన చనమోలు వెంకట్రావు హాయంలో అనేక పదవులు నిర్వహించడమే కాకుండా,ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో తోడ్పడ్డారు.30 ఏళ్ల పాటు కందులపాడు గ్రామ సర్పంచ్ గా పనిచేయడమే కాకుండా,పది సంవత్సరాల పాటు వెలగలేరు పాక్స్ సొసైటీ అధ్యక్షుడిగా... వెలగలేరు జడ్పీ ఉన్నత పాఠశాల వ్యవస్థాప కమిటీ అధ్యక్షులుగా... అలాగే అభివృద్ధి కమిటీ చైర్మన్, కార్యదర్శిగా అనేక పదవులు నిర్వహించారు.1970 సంవత్సరంలోనే మారుమూల గ్రామీణ ప్రాంతమైన కందులపాడు క్రాస్ రోడ్డు వద్ద సినీ థియేటర్ ను నిర్వహించారు.కాలక్రమీన ఆ థియేటర్ ను రైస్ మిల్లుగా మార్చి ఈ ప్రాంత రైతులకు ఎన్నో సేవలు అందించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం ఇతని కోడలు నెల్లూరు లీల శ్రీనివాసరావు సతీమణి...నెల్లూరు శ్రీదేవి కందులపాడు గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికై సేవలు అందిస్తున్నారు.నెల్లూరు వెంకటేశ్వరరావు అకాల మృతితో కందులపాడు లో విషాదఛాయలు అల్లుకున్నాయి.మంగళవారం మధ్యాహ్నం నుంచి వెంకటేశ్వరరావు అంతిమయాత్ర కందులపాడులో,అంతక్రియలు జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## వెంకటాచలంలోని తెలుగు ప్రాచీన విశిష్ట అధ్యయన కేంద్రంలో గిడుగు రామ్మూర్తి,

**కాళోజి నారాయణరావుల జయంతి ఉత్సవాల సందర్భంగా చేపట్టిన సెమినార్ ను ప్రారంభించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



**సెప్టెంబర్ 9 నెల్లూరుజిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** రెండు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమంలో మాడభూషి సంపత్ కుమార్, ఆచార్య ఆర్వీఎస్ సుందరం, ఆచార్య అల్లం శ్రీనివాసరావు, ఆశాజ్యోతి, రాజగోపాల చక్రవర్తి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొంటుండటం సంతోషం మైసూరులో ఉన్న ఈ ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం వెంకయ్య నాయుడు చొరవతో మన సర్వేపల్లి నియోజకవర్గానికి వచ్చింది ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది తెలుగు భాషాభివృద్ధికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని కూడా నిర్వాహకులను కోరుతున్నా

## అంచేలంచేలుగా ఎదిగిన ఈమని మురళి కృష్ణ

**పార్టీ కార్యక్రమాలను తుచా-తప్పకుండా నిర్వహించే నాయకుడు ఈమని!**

**పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడు ఈమని!**

**నాటి-నుంచి నేటి వరకు టీడీపీ పార్టీ కోసం కట్టుబడి పని చేస్తున్న నాయకుడు ఈమని!**

**ఎమ్మెల్యే వసంత అభిమానిగా వుంటూ పార్టీలో మరింత ఉత్సాహంతో పని చేస్తున్న నాయకుడు ఈమని!**




**జి.కొండూరు:(09 సెప్టెంబర్, ప్రజా జ్యోతి ప్రతి నిధి):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు మండలం, ఆత్కూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, చెవుటూరు సహకార సంఘ చైర్ పర్సన్ ఈమని మురళీకృష్ణ మొదటి నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, నాటి-నుంచి నేటి వరకు టీడీపీ పార్టీలోనే కొనసాగుతూ,పార్టీ కార్యక్రమాలను తూచ-తప్పకుండా నిర్వహిస్తున్న నాయకుడు ఈమని మురళీకృష్ణ గా చెప్పుకోవచ్చు.మంచి మనసున్న వ్యక్తిగా...ఆపదలో ఉన్న వారికి ఎప్పుడు పలు మార్లు సహాయం చేస్తూ తనకంటూ...ఒక ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న వ్యక్తి ఈమని మురళీకృష్ణ గా చెప్పుకోవచ్చు.సామాన్య కార్యకర్తగా రాజకీయ జీవితం మొదలు పెట్టి అంచలంచలుగా తన కుంటూ ఒక ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న వ్యక్తి ఈమని మురళి కృష్ణగా చెప్పుకోవచ్చు.అలాగే పార్టీ కోసం కష్టపడుతూ, పార్టీ బలోపేతానికి తన వంతు శ్రమించిన వ్యక్తి ఈమని గా చెప్పుకోవచ్చు.అలాగే ఈమని మంచి మనసున్న వ్యక్తిగా... పార్టీలో అందరినీ కలుపుకొని పోతూ... అందరి మన్నలను పొందారని చెప్పవచ్చు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ కోసం ఈమని చేస్తున్న పనితీరును గుర్తించి,మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ చెవుటూరు గ్రామ సహకార సంఘం సొసైటీ చైర్ పర్సన్ గా బాధ్యతలు అప్పగించడం విశేషం!ఈమని మురళీకృష్ణ రాబోయే రోజుల్లో మరెన్నో మంచి పనులు చేస్తూ, సొసైటీ అభివృద్ధికి దోహదపడుతూ, రైతులకు అండగా నిలుస్తూ, మరెన్నో పదవులు ఈమని కి దక్కాలని ఆశిద్దాం!

## ఏపీలో నాలుగు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలు:

నీలం సాహ్ని ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగు దశల్లో జరుపుతామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని వెల్లడించారు. మంగళవారం అమరావతిలో ఎస్ఈసీ నీలం సాహ్ని మాట్లాడుతూ.. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వంతో సంప్రదిస్తామన్నారు. ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ 2025 అక్టోబర్ 15 లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి. అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి, ప్రచురించాలి. నవంబర్ 1 నుంచి 15వ తేదీలోగా ఎన్నికల అధికారుల నియామకం పూర్తి చేయాలి. నవంబర్ 16 నుంచి 30లోగా పోలింగ్ కేంద్రాలు ఖరారు, ఈవీఎంలు సిద్ధం చేయడం, సేకరణ వంటివి పూర్తి చేయాలి. డిసెంబర్ 15లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి.డిసెంబర్ చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి. చివరకు అంటే.. 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి.. అదే నెలలో ఫలితాలు ప్రకటించాలి.

# యువతరం ప్రజా జీవితంలో చురుకైన పాత్ర పోషించాలి



**సెప్టెంబర్ 9 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** – స్వార్ధ రహిత రాజకీయాలకు శ్రీకారం చుడుదాం. – మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యువకులు రాజకీయాల్లో రాణించాలి. – కోవూరు నియోజకవర్గ యువతతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తనయులు డాక్టర్ అర్జున్ రెడ్డి చిట్ ఛాట్. దేశ భవిషత్తును దిశా నిర్దేశం చేసే శక్తి యువతకు వుందన్నారు డాక్టర్ అర్జున్ రెడ్డి గారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని విపిఆర్ నివాసంలో ఆయన కోవూరు నియోజకవర్గ యువ నాయకులతో భేటీ అయి ప్రజా సమస్యలపై చర్చించారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో ఇంటింటి ప్రచారం చేసి తన తల్లి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజయంలో కీలక పాత్ర పోషించిన అర్జున్ రెడ్డి గారికి నియోజకవర్గ వ్యాప్తంగా యువతతో మంచి సంబంధాలున్నాయి.వృత్తి రీత్యా డాక్టర్ అయిన అర్జున్ రెడ్డి గారు హైదరాబాదులో వున్నప్పటికీ నిత్యం కార్యకర్తలకు అందుబాటులో వుంటూ తన తల్లి ప్రశాంతి రెడ్డి గారి ద్వారా స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటారు. నెల్లూరుకు వచ్చిన ప్రతి సారి ఎన్నికల సందర్భంగా తనతో కలిసి పని చేసిన కార్యకర్తలను కలిసి వారి సాధక బాధలతో పాటు స్థానిక ప్రజా సమస్యలు తెలుసుకుంటుంటారు. ఈ సందర్భంగా యువనేత డాక్టర్ అర్జున్ రెడ్డి గారు కోవూరు, ఇందుకూరు పేట, బుచ్చిరెడ్డి పాళెం, కొడవలూరు, విడవలూరు మండలాల నుంచి వచ్చిన యావతను ఉద్దేశించి మాట్లాడుతూ యువతరం ప్రజా జీవితంలో చురుకైన పాత్ర పోషించాలని కోరారు. యువత స్వార్ధ రహిత రాజకీయాలకు శ్రీకారం చుట్టాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి లోకేష్ గారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యువకులు రాజకీయాల్లో రాణించాలన్నారు. ప్రజలకు సేవ చేయడం కోసమే ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చిన తన తల్లి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి అండగా ఉంటూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని డాక్టర్ అర్జున్ రెడ్డి గారు కోవూరు నియోజకవర్గ యువతకు దిశానిదేశం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోవూరు, ఇందుకూరు పేట, బుచ్చిరెడ్డి పాళెం, కొడవలూరు, విడవలూరు టిడిపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, బెజవాడ జగదీష్, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఏటూరి శ్రీహరి రెడ్డి టిడిపి నాయకులు మోర్ల మురళి, కెవి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక.

కౌలురైతులందరికి గుర్తింపు కార్డులివ్వాలి.

జిల్లాలోపంట,మురుగు కాలువలను ఆదునీకరించాలని తీర్మానం చెసికున్న నూతన కమిటి.






**పోదూరు, సెప్టెంబర్ 9,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** కవిటం గ్రామంలోని పరశురామరెడ్డి కళ్యాణ మండపంలోసోమవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా 4 వ మహాసభలో సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు కౌలు రైతులు జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మహా సభలో జిల్లా అధ్యక్షులుగా ఉందుర్తి శ్రీనివాసు, జిల్లా ప్రధాన కార్యదర్శగా మామిడిశెట్టి రామాంజనేయులు, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులుగా కేతా గోపాలన్, కవురు శ్రీనివాస్, ఇంజేటి శేఖర్ బాబు, పెచ్చెట్టి నర్శింహమూర్తి. కమిటీ సభ్యులుగా మరో 16 మందిని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ మహాసభలో గత ప్రభుత్వం తెచ్చిన కౌలుచట్టం రద్దుచేసి, కౌలురైతులందరికి భూయజమాని సంతకం, ఆధార్ తో సంబంధంలేకుండా ప్రభుత్వమే గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని. పంటరుణాలు, పంటనష్టం, పంటలభీమా కౌలురైతులకే ఇవ్వాలన్నారు.కులాలుతో సంబంధంలేకుండా ఓసి కౌలురైతులకు, కౌలురైతులందరికి అన్నదాత సుఖీభవ పెట్టుబడిసాయం 20 వేల రూపాయాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లాలో ఉన్న అన్ని పంటకాలువలు, మురుగు కాలువలను ఆదునీకరించాలన్నారు. డెల్టా ఆదునీకరణకు రూ 1000 కోట్ల రూపాయాలు కేటాయించాలని, అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని పై వన్నీ మహాసభలో తీర్మానాలు చేసుకున్నట్లు అయన తెలిపారు.

# వేతనాలు లేకుంటే బ్రతికేదెలా .

వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలి.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్.




**పోదూరు, సెప్టెంబర్ 9,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఉపాధి హామీ పనిచేసి మూడున్నర నెలలు గడుస్తున్నా నేటికీ వేతనాలు ఇవ్వకపోతే బ్రతికేది ఎలా అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.జిల్లాలో ఉపాధి హామీ వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా డ్వామా పి డి. సి హెచ్. అప్పారావు కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాతిరెడ్డి జార్జి, జక్కం శెట్టి సత్యనారాయణ లు మాట్లాడుతూ పనిచేసిన 15 రోజుల్లో వేతనాలు ఇవ్వాలని చట్టం లో ఉన్న విషయం గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులకి తెలీయదా అని ప్రశ్నించారు. శత కోటేశ్వర్లుగా ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు వేతనాలు సకాలంలో వారు అకౌంట్స్ లో వేసుకుంటున్న ప్రభుత్వం,వచ్చిన వేతనం తో బ్రతికే కూలీలకు ఇంత కాలం వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ఉపాధి కూలీల ఇబ్బందులను గుర్తించి వేతనాలు వెంటనే వేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా పి డి సి హెచ్ అప్పారావు మాట్లాడుతూ వారం రోజుల లోపుగా వారి వారి అకౌంట్స్ లో వేతనాలు వేసే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బల్ల చిన వీరభద్రరావు,శేషపు అశ్రియ్య,జిల్లా ఉపాధ్యక్షురాలు జక్కంశెట్టి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత పోరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ధ్వజం

బాపట్లలో ర్యాలీ, ఆర్డీవోకు వినతిపత్రం అందించిన

జిల్లా వైసీపీ అధ్యక్షుడు మాజీ మంత్రి మేరుగ నాగార్జున

మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి



**బాపట్ల సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతిని)** రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు అన్నదాత పోరు ఆందోళనలో భాగంగా బాపట్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత నిరసన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, బాపట్ల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీమంత్రి మేరుగ నాగార్జున సంయుక్తంగా నాయకత్వం వహించారు. రైతన్నలకు అండగా నిలిచిన వీరు ఎరువుల బ్లాక్ మార్కెట్ను తక్షణం అరికట్టాలని, యూరియా సహా అవసరమైన ఎరువులను రైతులకు వెంటనే పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బాపట్ల వైసీపీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి, రైతుల తరపున వినతిపత్రాన్ని ఆర్డీవో గ్లోరియా కి అందజేశారు.నాయకులు మాట్లాడుతూ,ప్రస్తుత ప్రభుత్వం రైతు సమస్యల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోంది. ఎరువుల కొరత, బ్లాక్ మార్కెట్ కారణంగా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. రైతు సంక్షేమం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది అని గట్టిగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కీలక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీగా పాల్గొని రైతు సమస్యల పరిష్కారం కోసం బలమైన ఐక్యతను ప్రదర్శించారు.

## ఉపాధి హామీ పథకం శ్రామికులకు వేతన బకాయిలు చెల్లించాలి.

టెక్నికల్ అసిస్టెంట్ బాబురావు ని కలిసి మాట్లాడిన వ్య సా. కార్మిక సంఘం బృందం.



**పోదూరు, సెప్టెంబర్ 9,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఉపాధిహామీ శ్రామికుల వేతన బకాయిలు విడుదలచేయమని, పై అధికారులకు నివేదిక పంపి తక్షణం పెండింగ్ బకాయిలు విడుదల చేసే మార్గం చూపాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పోదూరు మండల కార్యదర్శి మోడీ మోజేష్, సిపిఎం నేతలు కాకర వెంకటేశ్వర్లు, పిల్లి ప్రసాద్, బురాబత్తుల వెంకట్రావు లు టెక్నికల్ అసిస్టెంట్ టి బాబురావుని మంగళవారం కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా బాబురావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూ.1,668 కోట్లు విడుదల చేసిందని మూడు, నాలుగు రోజుల్లో వేతన బకాయిలు శ్రామికుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయని అయన తెలిపారు.ఈ ఏడాది మే 15 తర్వాత నుంచి శ్రామికులకు వేతనాలు చెల్లించాల్సి ఉందని,దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖకు లేఖలు రాసిందన్నారు . ప్రస్తుతం విడుదల చేసిన నిధులతో ఆగస్టు 15 వరకు పెండింగ్ బకాయిలు తీరిపోతాయని ఆయన తెలిపారు. ఇంకా మిగిలిన చెల్లిం పులకు మరో రూ.137 కోట్లు అవసరము అవుతున్నట్లు న్యూస్ పేపలో అధికారులు ప్రకటించినట్లు అయన తెలిపారు.

## ఉపాధి వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలి.

## వ్య. కా. సం. డిమాండ్.

వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో సెక్రెటరీ కి వినతిపత్రం అందజేసిన ఉపాధి కార్మికులు.



**పోదూరు, సెప్టెంబర్ 9,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** కేంద్ర ప్రభుత్వం ఉపాధి కార్మికుల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం పోడూరు మండల కార్యదర్శి మోడీ మోజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం తూర్పుపాలెం గ్రామం సచివాలయం సెక్రటరీ కి వ్యవసాయం కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా మోజేష్ మాట్లాడుతూ కష్టపడి పని చేసిన కార్మికులకు వేతనాలు సకాలంలో ఇవ్వకపోవడం దారుణం అన్నారు.ఉపాధి కార్మికుల వేత బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధికూలీలకు పనులు లేక జీవనోపాధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు పని కల్పించి వేతనాలు ఇవ్వాలన్నారు. పనిసమయంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచి వేతనాలు సకాలం లో చెల్లించాలని కోరారు. ఈకార్యక్రమంలో కారెం మోహనరావు,వెన్నపు సత్తియ్య,కడలి జోగారావు, బాలం రామకృష్ణ,దిద్దే అంజయ్య,ఎర్రం శెట్టి పద్మారావు తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు.

## అనంతపురం జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఆర్డిఓ ఆఫీస్ కు రైతుల సమస్యలపై విన్నపత్రాన్ని అందజేశారు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా కేంద్రం లో ఉన్నటువంటి ఆఫీస్ కు ర్యాలీగా వెళ్లి అనంతపురం కి రైతుల సమస్యల పై వినతి పత్రాన్ని అందజేసేందుకు ర్యాలీగా వెళ్తున్న కూడేరు మండలం వైసీపీ నాయకులు.ఈ కార్యక్రమం లో రైతువిభాగం అధ్యక్షులు శిద్దారెడ్డి,ఉపాధ్యక్షులు బండారు ఈ ఎంపీపీ నారాయణ రెడ్డి,కన్వీనర్ రామచంద్రా రెడ్డి,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దేవేంద్ర,వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు,మరుట్ల 3 వ కాలని ధనుంజయ,ముద్దలపురం సర్పంచ్ ధనుంజయ వైసీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సేంద్రీయ, నానో ఎరువుల వినియోగము అలవరచుకోవాలి

లక్కిరెడ్డిపల్లి తాసిల్ధార్ క్రాంతికుమార్




**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** రైతులకు నానో, జీవన ఎరువుల వినియోగంపై వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మంగళవారం మద్దిరేవుల గ్రామంలోని ఈడిగపల్లి లోని సచివాలయం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ, యూరియా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రసాయన ఎరువులు అధికంగా వాడటం వల్ల భూములు సారాన్ని కోల్పోతున్నాయని, అందుకే రైతులు సేంద్రీయ, నానో, జీవన ఎరువులను వినియోగించాలని సూచించారు. మండలం లో యూరియా కొరత లేదు అని అన్నారు యూరియా ఎకరానికి 1.5 మూట మాత్రమే వాడుకోవాలి అని తెలియచేసారు. పంట పెట్టిన ప్రతి రైతుకు యూరియా కొరత లేకుండా వుంది అని తెలియచేసారు. సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ, హార్టికల్చర్ అధికారి మల్లికార్జున, టిడిపి నాయకులు బాబుల్ రెడ్డి, రాధాకృష్ణ,ఆంజనేయులు, రవి కుమార్ రెడ్డి, మల్లీ, చంద్రయ్య రైతులు పాల్గొన్నారు.

# క్లస్టర్ ఉపాధ్యాయులకు శాశ్వత స్థానాలు కల్పించాలి

ఏపీ యుఎస్ సంఘాలు డిమాండ్

**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి)**స్థానిక భవనం రాయచోటి నందు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరసింహులు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగినది. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ క్లస్టర్ ఉపాధ్యాయులుగా నియమితులైన (ఇంగ్లీష్ మ్యాథమెటిక్స్) వీరికి డీఎస్సీ ద్వారా వచ్చే ఉపాధ్యాయుల కన్నా ముందే శాశ్వత స్థానాల్లో నియమించాలని కోరుచున్నాం. ఇప్పటివరకు మిగిలిపోయిన లాంగ్వేజ్ పండిట్లను చేసి వారికి శాశ్వత స్థానాలు కేటాయించాలని తెలియజేశారు. ఏపీ యుఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను వెంటనే మంజూరు చేయాలని తెలియజేశాడు. ఏపీ యుఎస్ గౌరవ అధ్యక్షులు పరశురామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి మాట్లాడుతూ2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని తెలియజేశారు. జిల్లా సహధ్యక్షులు జి నాగేంద్రబాబు మాట్లాడుతూ హై స్కూల్ ప్లస్ పాఠశాలలో రెగ్యులర్ ప్రాతిపదికన నియమాలు చేపట్టాలని తెలియజేశారు.



రాష్ట్ర సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ ఇటీవల బదిలీ పొంది అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు డిఎస్సీ ద్వారా వచ్చే ఉపాధ్యాయులను వారి స్థానంలో కేటాయించాలని కోరారు. అన్నమయ్య జిల్లా నందు చేరడానికి వచ్చిన ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారి చేతుల మీదుగా కండువా వేసి యూనియన్ లోకి ఆహ్వానించారు. భూషణయ్య, నాగరాజు, సుబ్బయ్య ,మద్దయ్య, మల్లికార్జున శెట్టి, రమణ, నాగేంద్ర ప్రసాద్. నాగేంద్రబాబు, ఆంజనేయులు, ఓబులేసు, జనార్ధన్, ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, బాలాజీ, నరేంద్ర, శ్రీనివాసులు వెంకటయ్య రామ్మోహన్ మధుమతి తదితరులు హాజరయ్యారు.

# రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డెక్కిన అన్నదాతలు





- ఎరువుల కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్లకు తరలింపు
- రైతుల సమస్యపై నేతృత్వం వహించేందుకు బయలుదేరిన తమ్మినేనిని అడ్డుకున్న పోలీసులు
- గృహ నిర్బంధానికి ప్రయత్నించడంతో తమ్మినేని ఇంట నెలకొన్న ఉద్రిక్తత
- ప్రజా ఉద్యమాలను గృహ నిర్బంధాలతో ఆపలేరంటూ మాజీ స్పీకర్ సీతారాం ఆగ్రహం

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్రంలో ఎరువుల కొరత తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో, రైతుల సమస్యలపై వైసీపీ పిలుపుమేరకు టెక్కలి లో భారీ స్థాయిలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించేందుకు బయలుదేరిన మాజీ స్పీకర్, రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త తమ్మినేని సీతారాం గృహనిర్బంధానికి పోలీసులు ప్రయత్నించడంతో ఉద్రిక్తత నెలకొంది.తన నివాసం నుండి బయలుదేరే ప్రయత్నంలోనే తమ్మినేని సీతారాంను పోలీసులు అడ్డుకోవడంతో కొద్ది సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది అనంతరం ఆయన తన ఆవరణ వద్దే నిరసన కొనసాగించారు. అనుమతులు లేవన్న కారణంతో నిరసనలో పాల్గొననీయకపోవడం పట్ల వైసీపీ నాయకులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ "ప్రజా ఉద్యమాలను గృహనిర్బంధాలతో ఆపలేరు. పాలన చేయలేని ప్రభుత్వం అధికారంలో ఉండటానికి అర్హతలేదు" అని తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రంలో ఎరువుల కొరత రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా ఎరువు బ్లాక్ మార్కెట్లకు చేరిందని దాని కారణంగా రూ.260 ఉండే యూరియా ధర బహిరంగ మార్కెట్లో రూ.800కు చేరిందని, రైతులు తెల్లవారుజాము నుండి ఎరువుల షాపులు, రైతు భరోసా కేంద్రాల వద్ద క్యూల్లో నిలబడే పరిస్థితి దారుణమని తమ్మినేని అన్నారు. "నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో రైతులు ఇంత దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్న దాఖలాలు లేవు" అని పేర్కొన్నారు.ఖరీఫ్ సీజన్‌లో పంటలకు అవసరమైన ఎరువులు సమయానికి అందించకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని తమ్మినేని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎరువుల కొరతకు గల కారణాలను ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అన్వేషించి, వెంటనే రైతులకు సరఫరా చేసే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యలను ప్రజల ముందే ఎండగట్టడం ప్రతిపక్ష బాధ్యత అని, ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే కూటమి ప్రభుత్వం ప్రజల కోపానికి గురికాక తప్పదని తమ్మినేని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ డి సి సి బి మాజీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు బూత్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి అల్లంశెట్టి ఉమ మహేశ్వరరావు,వాలంటీర్ వింగ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పైడి రానా ప్రతాప్ గురుగుబెల్లి ప్రభాకర్ మెట్ట కృష్ణ తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆమదాలవలసను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

- ప్రతీ ఒక్క లబ్ధిదారుడికి సంక్షేమం తో పాటు అభివృద్ధి ఫలాలు
- అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- రైతన్నలకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుంది
- రైతుల సౌకర్యార్థం గోదాముల నిర్మాణం
- నియోజకవర్గంలో మరిన్ని గోదాములు నిర్మాణాలు చేపడతాం
- ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** శ్రీకాకుళం జిల్లాలో ఒకటైన ఆమదాలవలస నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని ఆమదాలవలస ఎమ్మెల్యే రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు.పొందూరు మండలం లోలుగు గ్రామంలో రూ. 40 లక్షల అంచనా విలువతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం బహుళ ప్రయోజన సౌకర్య గోదాం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వీటితో పాటు మలకాం గ్రామంలో 40 లక్షల రూపాయలు ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన మరుక్షణం నుండి నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో పలు అభివృద్ధి



పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగానే సిసి రోడ్లు, బీటీ రోడ్స్,కాలువలు, సచివాలయ భవనాలు ,ఇంటింటికి తాగునీరు కుళాయిలు మొదలైన అభివృద్ధి పనులు చేపట్టామని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమంతో పాటు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఎటువంటి పక్షపాతం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేశానికి వెన్నుముకగా నిలిచే రైతన్నలకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. రైతుల సౌకర్యార్థం గోదాములు నిర్మిస్తున్నామన్నారు .గోదాముల్లో పంటలు నిల్వ చేసుకునే సౌకర్యం ఉంటుందని ,నియోజకవర్గంలో మరిన్ని గోదాములు నిర్మిస్తామని రవికుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , పి.ఎ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ ,



ఏ.ఎం.సి మాజీ చైర్మెన్ అన్నెపు రాము ,టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు , చింతాడ వాసుదేవ రావు , పొందూరు పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు వందాన మురళీ , జిలా సహకార ఆడిట్ అధికారి చంటి బాబు , డి.సి.సి.బి చైర్మెన్ ఎస్ జగదీష్ , పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్లు కింజరాపు వెంకట రమణ ,దుంపల సత్యం,పొందూరు డి.సి.సి.బి మేనేజర్ సౌజన్య ,తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల, ఇంచార్జి ఎంపిడిఓ పొందూరు సింహాచలం ,లోలుగు కామరాజు ,తుంగపేట సర్పంచ్ పప్పల వేణుగోపాలం ,మల్కాం సర్పంచ్ జాడ శ్రీనివాస రావు , సచివాలయం సిబ్బంది , టిడిపి ,జనసేన నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్బంధనలు సరికాదు

- హౌస్ అరెస్టులు అప్రజాస్వామిక పరిపాలనకు నిదర్శనం
- అన్నదాత పోరు కార్యక్రమానికి సన్నద్ధమవుతున్నా వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు హౌస్ అరెస్ట్
- కనీసం ఇంటి నుండి బయటకు వెళ్లకుండా నిర్బంధించిన పోలీసులు
- ప్రశ్నించే గొంతును అడ్డుకోవడం తగదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన కోట
- ఎంతమందిని అరెస్ట్ చేసిన ఎన్ని కుట్రలు పన్నిన వైసిపి రైతుల పక్షాన నిలబడటం విరమించుకోదు

**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు ను ఆమదాలవలస లో తన స్వగృహం వద్ద మంగళవారం నాడు పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఎరువుల బ్లాక్ మార్కెట్ పై నేడు రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి నిర్వహిస్తున్న అన్నదాత పోరు కార్యక్రమానికి గోవింద రావును హాజరు కాకుండా పోలీసులు అడ్డుకున్నారు.తెల్లవారుజామున గోవింద రావు ఇంటికి చేరుకుని కనీసం బయటకు కూడా వెళ్లనివ్వకుండా ఇంటి వద్దనే నిర్బంధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విధమైన హౌస్ అరెస్ట్ లు అప్రజాస్వామిక పరిపాలనకు నిదర్శనమన్నారు. యూరియా కొరత



తో సహా అనేక రైతాంగ సమస్యలపై పరిష్కారం కోరుతూ వైసిపి చేపట్టే శాంతియుత నిరసనలను కూటమి ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదన్నారు. అరెస్ట్ లపై చూపిస్తున్న చంద్రబాబు నాయుడు శ్రద్ధ యూరియా కొరత పై చూపించి ఉంటే నేడు రైతన్నలు యూరియా కోసం రోడ్లపై పడిగాపులు కాసే పరిస్థితులు ఏర్పడేవి కాదన్నారు. బస్తా యూరియా కోసం రైతులు పొలం పనులు వదిలేసి కార్యాలయాల ఎదుట పడుతున్న ఇబ్బందులు కూటమి ప్రభుత్వానికి కనపడటం లేదా అని ప్రశ్నించారు. కూటమి సర్కార్ పాలనలో వ్యవసాయం రంగం పూర్తిగా నిర్వీర్యం అవుతుందని అనడానికి ఎరువుల కొరత ఒక నిదర్శనమని తెలిపారు.ఎంతమందిని అరెస్ట్ చేసిన ఎన్ని కుట్రలు పన్నిన వైఎస్సార్సీపీ రైతుల పక్షాన నిలబడటం విరమించుకోదు అని స్పష్టం చేశారు. రోజురోజుకీ కూటమి అరాచకాలు పెరిగిపోతున్నాయని ,బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం

**2025 సందర్భంగా నెల్లూరు జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫోటోగ్రఫీ పోటీలు, రీల్స్, వీడియోల పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా పర్యాటక అధికారి ఉషశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.**

**సెప్టెంబర్ 9 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నెల్లూరు జిల్లాలోని పర్యాటక ప్రదేశాలు, సాంస్కృతిక వారసత్వ కోటలు, జలపాతాలు, ఈకో-టూరిజం, స్థానిక వంటకాలు వంటి అంశాలను ప్రోత్సహిస్తూ విద్యార్థులు, ఫోటోగ్రాఫర్లు, సృజనాత్మక ప్రతిభ కలిగిన వారు ఈ పోటీలలో పాల్గొనాలని కోరారు. ఫోటోలు హై రిజల్యూషన్ కలిగి నెల్లూరు జిల్లాలో తీసినవే అయి ఉండాలన్నారు. జెపిజి ఫార్మాట్ లో అందించాలన్నారు. ఫోటోగ్రఫీ పోటీల్లో పాల్గొను వారు ఈనెల 20వ తేదీలోపు అందజేయాలని కోరారు. రీల్స్ వీడియోల పోటీలలో పాల్గొనేవారు తమ రీల్స్ ను 30%-%90 సెకన్లు , వీడియో వ్యవధి గరిష్టంగా 3 నిమిషాలు ఉండేలా రూపొందించాలని సూచించారు. ఈ పోటీల విజేతలకు ప్రథమ బహుమతి రూ.5,000, ద్వితీయ బహుమతి రూ.3,000, తృతీయ బహుమతి రూ.2,000 తోపాటు మెమెంటోలు, సర్టిఫికెట్లు ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అందజేయనట్లు ఆమె చెప్పారు. ఫోటోలు, వీడియోలు, రీల్స్ ను ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా జిల్లా పర్యాటక శాఖాధికారి కార్యాలయం,2వ అంతస్తు, బోట్ షికారు క్యాంపస్,బారా షాహిద్ దర్గా దగ్గర, దర్గామిట్ట, నెల్లూరు నందు అందించాలని ఆమె సూచించారు. పోటీల్లో పాల్గొనదలచిన అభ్యర్థులు తమ వివరములను 9493668022/ 7780749802లలో నమోదు చేసుకోవాలని (లేదా) ఈ క్రిందకనపరిచిన కోడ్ ద్వారా నమోదు చేసుకోవాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి ఉషశ్రీ తెలిపారు.



## ఉప ముఖ్యమంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ దృష్టి



**బాపట్ల సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జాతీయ అటవీ శాఖ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ ఈ నెల 11న బాపట్ల జిల్లా అడివిపాలెం పంచాయతీ పరిధిలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్, కలెక్టర్ జె. వెంకట మురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి భద్రతా ఏర్పాట్లు మంగళవారం పరిశీలించారు.హెలిప్యాడ్, నగరవనంలో అమరవీరులకు నివాళుల స్థూపం, కుటుంబ సమావేశ స్థలాలు, మార్గమధ్య ట్రాఫిక్ ఏర్పాట్లపై సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి తొలిసారి బాపట్ల జిల్లాలో పర్యటిస్తున్నందున పటిష్ట భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. సమావేశంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ్, జిల్లా అటవీ అధికారి వినోద్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆదికర్మయోగి అభయాన్ కార్యక్రమంలో పాల్గొన్న...

సర్పంచ్ సీతా రామలక్ష్మి, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 9** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఆది కర్మయోగి అభయాన్ కార్యక్రమం పోలవరం మండలం, చేగొండపల్లి, కొండ్రుకోట, గడ్డపల్లి,వింజరం, తూటిగుంట, గ్రామంలో గ్రామ సర్పంచ్ సీతా రామలక్ష్మి అధ్యక్షతన గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు అనంతరం జగదీశ్వరి మాట్లాడుతూ... ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గిరిజన ప్రజలు నివసించే గ్రామాలు ఏవైతే ఉన్నాయో ఆ గ్రామంలో ప్రతి చివర కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు అందాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆ గ్రామ ప్రజలు యొక్క సాధక భాధలు , వారి అవసరాలు అదేవిధంగా గ్రామానికి కావలసిన మౌలిక సదుపాయాలు గురించి ఆ గ్రామంలో ప్రజలందరూ మరియు అధికారులు వీధి వీధికి తిరుగుతూ ప్రతి ఇంటికి వెళ్లి వారికి కావలసినవి తెలుసుకొని అవన్నీ పై అధికారులకు నివేదిక ద్వారా సమర్పించడం జరుగుతుందనీ డిప్యూటీ ఎం.పీ.డీ.వో ఎల్. రవికుమార్ తెలియజేశారు. సి.డి.పి.ఓ తులసి, వార్డు మెంబర్లు, సచివాలయం సిబ్బంది, వీఆర్వో రమాదేవి, పంచాయతీ సిబ్బంది , అంగన్వాడి టీచర్లు మొదలైన వారు పాల్గొన్నారు.



## మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలనుకోవడం చాలా దారుణం

బి.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు యుగంధర్ అబ్బవరం


**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ మోడల్ ద్వారా నిర్వహించాలనే నిర్ణయాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు యుగంధర్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు,ఈ సందర్భంగా అతనుమాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలను కాపాడాల్సిన ప్రభుత్వమే, వైద్య విద్యను ప్రైవేట్ వ్యాపార వర్గాల చేతికి అప్పగించడం మాకెంతో ఆందోళన కలిగిస్తోందని అన్నారు, ప్రజలకు నాణ్యమైన వైద్య విద్య అందించాలి అంటే అది ప్రభుత్వ భాధ్యత. కానీ ప్రైవేట్ భాగస్వామ్యాన్ని తీసుకురావడం వల్ల, వైద్య విద్య పూర్తిగా లాభాపేక్షల వ్యాపారంగా మారుతుందని, పేద, మధ్యతరగతి విద్యార్థులకు అవకాశాలు తగ్గిపోతాయని, ఫీజులు పెరగడం వల్ల సామాన్య విద్యార్థులకు డాక్టర్ అవ్వడం కష్టతరం అవుతుందని, మెడికల్ సేవలు కూడా వ్యాపార ధోరణిలోకి వెళ్లి, ప్రజా ఆరోగ్య రంగం మరింత దెబ్బతింటుందని,కనుకప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గట్టిగా హెచ్చరిస్తూ కోరుతున్నామని అన్నారు మెడికల్ కాలేజీలు పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉండాలనిప్రజలకు అందుబాటులో ఉన్న వైద్య విద్య, వైద్య సేవలను కాపాడాలనిప్రభుత్వం తన బాధ్యతను మరవకుండా, ప్రజాప్రయోజనాన్ని కాపాడే విధంగావ్యవహరించాలని,లేకుంటే మేము ఉద్యమ పథంలోకి వెళ్లక తప్పదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఇన్చార్జి ఎర్రంగాళ్ళ వెంకటరమణ,రాయచోటి అసెంబ్లీ అధ్యక్షులు అబ్బవరం నాగేశ్వర్ పాల్గొన్నారు



# అనంతపురంలో జరిగే సూపర్ హిట్ సూపర్ సిక్స్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**సీఎం సభకు గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు**

**గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కుప్పం పరిశీలకులు**



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి రిపోర్టర్ రాణా ప్రతాప్)** ఈనెల 10న జరగనున్న సూపర్ సిక్స్. సూపర్ హిట్ సభకు గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళుతున్నారని గాజుల ఖాదర భాష పేర్కొన్నారు.మంగళవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి అన్ని సంక్షేమ పథకాల అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందజేస్తూ ముందుకు వెళుతున్న నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో జరుగుతున్న సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభకు పెద్ద ఎత్తున తరలివస్తున్నారని సీఎం సభకు వచ్చే ప్రతి ఒక్కరికి కూడా భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందని త్రాగునీటి బాటిల్స్ వాటర్ ప్యాకెట్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల సుపరిపాలనలో విజయవంతంగా అమలు చేసిన సందర్భంగా పదవ తేదీన అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభ కు ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివస్తున్నారని ప్రజలందరూ రాష్ట్రంలో ఎంతో హాయిగా ఉన్నారని చంద్రబాబు నాయుడు గారి తోనే రాష్ట్రమ అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ప్రజలందరూ నమ్ముతున్నారని తెలిపారు బీసీలు ఎస్సీలు ఎస్టీలు మైనార్టీలు ప్రతి ఒక్కరికి కూడా అనేక రకాలుగా ప్రోత్సాహం అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని తెలిపారు ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగార్జున రోఫా శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాం ఏచూరి ఆర్ఎస్ఎస్, ప్రథమ వర్ధంతి వేడుక.

**సీతారాం ఏచూరి,ఆర్ఎస్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం.**

**సిపిఎం మండలం కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు.**



**పోడూరు, సెప్టెంబర్9,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** సితారం ఏచూరి,ఆర్ఎస్ ల జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం కావాలని సిపిఎం పోడూరు మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు సోసైటీ సెంటర్లో మంగళవారం సీతారాం ఏచూరి,రుద్రరాజు సత్యనారాయణల ప్రధమ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా సీతారాం ఏచూరి,ఆర్ఎస్ చిత్రపటాలకు మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏచూరి 1988లో కేంద్ర కార్యవర్గంలోను, 1999లో పొలిట్ బ్యూరోలో ఏచూరికి చోటు దక్కిందన్నారు.2005లో బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికైనారన్నారు.పార్లమెంట్ దృష్టికి ఎన్నో ముఖ్యమైన సమస్యలును తీసుకురావడంతో పాటువాటిపై ప్రశ్నలు సంధించిన సభ్యునిగా రాజ్యసభలో ఏచూరి గుర్తింపు పొందారన్నారు. జిల్లాలో రైతాంగ, కార్మిక, సహకార రంగాల్లో ఉన్న వారి కోసం, ఆర్ఎస్ ఎంతో కృషి చేశారని అన్నారు. రైతాంగ, యువజన, మహిళ పలు సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేశారన్నారు. కార్యకర్తలను ఆ బాటలో ప్రయాణించేలా చేయడంలో అయినా సఫలీ కృతులయ్యారన్నారు. జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని విస్తరింప చేయడంలో శత్రువుల ఆటంకాలు ఎదిరించి ముందుకు తీసుకెళ్లే వారన్నారు. కమ్యూనిస్టు నేతగా ఆర్ఎస్ చేసిన పోరాటాలు అభినందనీయమని కొనియాడారు. పేద ప్రజలు కార్మికులకు అండగా నిలబడి వారి సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారన్నారు. సమస్యల పరిష్కారమే అజెండాగా పనిచేసి అందరి మన్నలు పొందారన్నారు. పేద ప్రజల కోసం జైలు జీవితాన్ని గడపడం మామూలుగా విషయం కాదని,ప్రజా ఉద్యమాల్లో జీవించడం అయిన గొప్పతనం అని అటువంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకర విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పిల్లి ప్రసాద్, మోడీ మోజేష్, బురాబత్తుల వెంకట్రావు, కనకం,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ లో ఘనంగా అన్నదాత పోరు కార్యక్రమం




**బద్వేల్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు యూరియా విత్తనాలు అందుబాటులో లేకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ఆర్థిక సాయాన్ని అందించకపోవడంపై తీవ్రంగా స్పందించిన మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు "అన్నదాత పోరు" కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టింది. బద్వేలు పట్టణంలో నాలుగు రోడ్ల కూడలిలోని జడ్పీహెచ్ స్కూల్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించి ఆర్డీవో గారికి వినతిపత్రం అందించారు. బ్లాక్ మార్కెట్‌కి తరలిపోతున్న యూరియాను అడ్డుకోవాలని రైతులకు తక్కువ ధరలకే యూరియా అందుబాటులోకి తీసుకురావాలని గిట్టుబాటు ధరలు కల్పించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి పాల్గొని ఆర్డీవో చంద్రమోహన్ గారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ గార్లు మీడియాతో మాట్లాడుతూ రైతులు సంక్షోభంలో ఉంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు గానీ, వ్యవసాయ మంత్రిగా అచ్చెన్నాయుడుకు గానీ ఏ మాత్రం చీమకుట్టినట్టయినా లేదన్నారు సహజంగా రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను 50 శాతం ప్రభుత్వం ఆధీనంలోని మార్క్ ఫెడ్ కు 50 శాతం ప్రైవేటుకు కేటాయిస్తారు. ఈ ఎరువులను మార్కెట్ యార్డుల ద్వారా, పీఏసీఎస్ లు, ఎఫ్పీఓల ద్వారా పంపిణీ చేస్తారు. ప్రైవేటుకు కేటాయించన ఎరువులను ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు పంపిణీచేస్తారు. పద్ధతి ప్రకారం ఇలా జరగుతుందన్నారు. మరి అలాకాకుండా, మార్క్ ఫెడ్ కు ఇవ్వాల్సిన 50శాతం ఎరువులను తగ్గించి, ప్రైవేటుకు కేటాయించడం అత్యంత దుర్మార్గమన్నారు. ప్రైవేటుకు ఇచ్చిన యూరియాను బ్లాక్ చేసి, బస్తా రూ.270 ఉంటే, దాన్ని రూ.450-600కు అమ్ముతున్నారన్నారు. అంటే ఒక్కో బస్తామీద రూ.200 నుంచి రూ.300 వరకూ అధిక ధరలకు అమ్మి రైతుల్ని పీల్చి పిప్పి చేస్తున్నారన్నారు రైతులకు ఎరువులు అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఎరువులను టీడీపీ వాళ్లే దారి మళ్లించి అధిక ధరకు అమ్ముకుంటున్నారన్నారు. మరోవైపు ప్రైవేటు వ్యాపారులు నల్ల బజారుకు తరలించి, వాటిని బ్లాక్ చేస్తున్నారన్నారు. చంద్రబాబుకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ అన్నారు., కానీ, రైతులకు గతంలో సులభంగా దొరికే యూరియా బస్తా కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇంత అధ్వానంగా ప్రభుత్వాన్ని నడుపుతారా? బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ పరిస్థితిని తీసుకొచ్చారన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని వైసీపీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకం వల్ల నష్టపోయాం.. మాకు న్యాయం చేయండి ఆటో డ్రైవర్ల నిరసన

**తాళ్లపూడి,సెప్టెంబర్9, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పైడిమెట్ట జంక్షన్ నందు సుమారు 300 మంది ఐక్య ఆటోయూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు . ఈసందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ఉచితబస్సు వల్ల ఉపా ధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఫ్రీ బస్సు పథ కం వల్లమహిళలు ఆటోలు ఎక్కడంలేదని,అన్నింటికి బస్సు ల్లోనే వెళ్తున్నారని,ఫ్రీ బస్సు పథకానికి తాము వ్యతి రేకం కాదని, ఈఎంఐలు, ఆటో అద్దెలు, కుటుంబ పోషణ తదితరసమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నెలకి 20 వేల నుండి 30 వేల రూపా యలు వచ్చే ఆదాయం మార్గం చూపాలని కోరారు. వెంటనే ప్రభుత్వం ఆటో డ్రైవర్లు విషయం ఆలోచించి న్యాయం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనని ఉధృతం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్య క్షులు కడువుల. రజిని కు మార్, మల్లిపూడి. హనుమంతు, తమిర్చి.మధు, సెక్రెటరీలుపిల్లి. సత్యనారాయణ, కరుపోతు. సుబ్బారావు, రాపాక. ముద్దిలియ్య మరియు భారీగా ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు




# పోలవరం జె ఈ గా బాధ్యతలు స్వీకరించిన కె. మోహన్ రావు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 8** మండల పరిధిలోని విద్యుత్ శాఖలో సాధారణ బదిలీ లో భాగంగా మండలానికి జె. ఈ. గా. కె. మోహన్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఎలాంటి విద్యుత్ సమస్యలు రాకుండా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని నూతన జె. ఈ. కె. మోహనరావు, అన్నారు.

# స్నేహబంధాల ఆరంభానికి ఫ్రెషర్స్ డే

**కొత్త విద్యార్థులకు సాధర స్వాగతం**

**ఆటలు,సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు**

**డైట్ రాయచోటిలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు**





**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి రిపోర్టర్ రాణా ప్రతాప్)** స్నేహబంధాల ఆరంభానికి , విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఫ్రెషర్స్ డే వేడుకలు తోడ్పడతాయని జిల్లా విద్యాశాఖాధికారి, డైట్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం అన్నారు. రాయచోటి జిల్లా ఉపాధ్యాయ శిక్షణ సంస్థలో మంగళవారం కొత్త విద్యార్థులకు సాదర స్వాగతం పలికే ఫ్రెషర్స్ డే వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో రెండవ సంవత్సరం విద్యార్థులు కొత్తగా చేరిన మొదటి సంవత్సరం విద్యార్థులను పేరుపేరునా పలకరిస్తూ సాదర స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ డీఈఓ మాట్లాడుతూ డైట్ విద్యాలయం ఛాత్రోపాధ్యాయులకు దేవాలయమని, ఇక్కడే భవిష్యత్తు ఉపాధ్యాయుల స్ఫూర్తి ఆవిష్కృతమవుతుందని తెలిపారు. ఇక్కడి శిక్షణ పొందిన వేలాది మంది ఉపాధ్యాయులుగా రాణిస్తూ ఎందరో విద్యార్థులను తీర్చి దిద్దుతున్నారన్నారు.అనంతరం వైస్ ప్రిన్సిపాల్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే కొత్త విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాకుండా కళాశాల వాతావరణానికి అలవాటు పడేలా చేస్తుందన్నారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు డీఈఓ బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో నాటకాలు, మిమిక్రీ, దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలతో విద్యార్థులు కళాత్మక ప్రతిభను ప్రదర్శించి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# శ్రీ సాయి స్ఫూర్తి హాస్పిటల్ లో మూడు రోజులు పాటు ఉచిత మెగా మెడికల్ క్యాంప్

**.5000 రూపాయలు విలువ చేసే టెస్టులు ఉచితంగా చేయ బడును**



**తాళ్లపూడి, సెప్టెంబర్9, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలో ఆరో గ్య శ్రీ సేవలు అందుబాటులో కలిగిన ఏకైక హాస్పిటల్ శ్రీసాయి స్ఫూర్తి హాస్పిటల్ వినాయక చవితి మరియు వార్షికోత్సవ సందర్భంగా 11/09/25నుండి 13/09/25 వరకు మూడు రోజులు హాస్పి టల్ ప్రాంగణం లో ఉచితం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని మేనే జింగ్ డైరెక్టర్ నామా. శ్రీని వాస్ గోపాలం, సీఈఓ గూడా. విజ యరాజు ,మేనేజింగ్ పార్ట్న ర్ లింగంపల్లి. సుధీర్ కుమార్ ఒకప్రకటనలోతెలిపారు.ఈక్యాంప్ లో సుమారు 5500 రూపాయ లు విలువ చేసే హిబ్రో స్కానింగ్ టెస్ట్ మరియు 3000 రూపాయలు విలువ చేసే న్యూరోపతి లో కలర్ డాప్లర్ టెస్ట్, మరియు గర్భిణీ స్త్రీలకు గ్రోత్ స్కానింగ్ ఉచితం గా చేయబడునని అంతేకా కుండా టుడేఎకో, ఈసీ జీ ,ఎక్రే, అల్ట్రా సౌండ్ స్కానింగ్, మొదలగు వాటిపై 50% రాయితీతో టెస్టులు చేయబడునని అన్నారు. ఈ మూడు రోజులు క్యాంపులో ఒక్కోరోజు ఆయావిభాగాలకు కిసంబంధించిన గ్యాస్ట్రో ఎంటరాలజీ, పల్మనాలాజి ,కార్డియాలజీ, గైనిక్,ఆర్థోపెడిక్, జనరల్ సర్జన్ డాక్టర్లు అందుబాటులో ఉంటారని కావున నియోజక వర్గ ప్రజలు చుట్టుపక్క గ్రామ స్తులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని తెలియజేశారు

# వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా దుంపల రామారావు నియామకం

**అభినందనలు తెలియజేసిన**

**మాజీ స్పీకర్ తమ్మినేని**



**ఆమదాలవలస ,ప్రజాజ్యోతి న్యూస్:** మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయాల వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం ను ఆమదాలవలస తన నివాసం వద్ద కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు,వైకాపా రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) దుంపల రామారావు (లక్ష్మణరావు) మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అధిష్టానం ఇటీవల దుంపల రామారావును వైకాపా రాష్ట్ర కార్యదర్శి గా నియమిస్తూ ఇచ్ఛాపురం, పలాస అసెంబ్లీ నియోజకవర్గాలను ఈయనకి కేటాయించారు. ఈ సందర్భంగా తమ్మినేని రామారావుకు అభినందనలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని తమ్మినేని కోరారు..ఈ కార్యమంలో రాష్ట్ర కార్యదర్శి కె వి జి సత్యనారాయణ కొత్తూరు పి ఏ సి ఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ వాలంటీర్ వింగ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పైడి రానా ప్రతాప్ పొందూరు మాజీ మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బాడాన సునీల్ సర్పంచులు తమ్మినేని మురళిబొడ్డేపల్లి రమణ తమ్మినేని వాసు తదితర వైస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు

# ఫ్యాక్షనిజంకు వ్యతిరేకంగా పోరాడిన సురవరం

ప్రజల కోసం పోరాడి ప్రజల హృదయాల్లో నిలిచిన సురవరంలి

**(ప్రజా జ్యోతి న్యూస్) వెల్దుర్తి సెప్టెంబర్ 09** ప్రజల కోసం పనిచేసి ప్రజల హృదయాల్లో నిలిచిన సురవరం సుధాకర్ రెడ్డి పోరాటాలు త్యాగాల స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు అన్నారు. మంగళవారం నాడు స్థానిక ఏఐటియుసి కార్యాలయం నందు సిపిఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో సిపిఐ ,ఏ ఐ టి యు సి వెల్దుర్తి సమితి ఆధ్వర్యంలో సంస్మరణ సమావేశంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి విద్యభాషం కర్నూల్ నగరంలో చదువుతూ ఉస్మానియా డిగ్రీ కాలేజ్ నందు విద్యార్థి ఎన్నికల్లో పాల్గొని విజయం సాధించారని అంచలంచలుగా విద్యార్థి సమస్యలపై దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించిన ఘనత , ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించారని అదేవిధంగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించిన నేతని, నమ్మిన సిద్ధాంతం కోసం ఒకే పార్టీలో పనిచేసే చివరి శ్వాస వరకు సిపిఐ లో కొనసాగించిన ఆదర్శ నేత ఆయన పోరాటాలు త్యాగాలు భవిష్యత్ తరాలకు ఆదర్శమని అన్నారు. 1942 మార్చి 25వ తేదీన జన్మించిన సురవరం సుధాకర్ రెడ్డి 83 సంవత్సరాల వరకు విద్యార్థి యువజన ప్రజా పోరాటాల్లో అలుపెరుగని పోరాటాలు చేసి ఘన కీర్తి పొందిన నేతగా నిలిచారని తెలిపారు. నేడు దేశంలో మతోన్మాద విధానాలపై, రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కారు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న నేపథ్యంలో ప్రజలను చైతన్యం చేస్తూ మత ఉన్మాదానికి వ్యతిరేకంగా మతసామరస్యం కోసం ప్రజా సంక్షేమం కోసం జరిగే పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి 1994 డోన్ ప్రాంతంలో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి పై శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి ఘనమైన ఓట్లు




సాధించారని తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డి కర్నూలు డోన్ ప్రాంతంలో కరుడుగట్టిన ఫ్యాక్షనిజానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిన చరిత్ర కలిగిందని, ఫ్యాక్షనిస్టులకు రాజకీయాల్లో ప్రవేశం లేదని వారికి వ్యతిరేకంగా పోరాడిన నేతని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోకిల రాజు. ఆటో యూనియన్ జిల్లా నాయకులు ఏసన్న ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు మాధవస్వామి.సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు చిన్న వ్యాపారస్తుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు అనీలు రామాంజనేయులు సిపిఐ మండల నాయకులు శివ ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్యాన్ని దెబ్బతీసే ప్రతి అంశమును తిరస్కరించడమే అసలైన బ్రహ్మచర్యం

స్వామి తురీయానంద సరస్వతి



**బద్వేల్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్)** రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలో స్థానిక రాచపూడి నాగభూషణం ఫంక్షన్ హాల్ నందు నిర్వహించబడుతున్న భగవద్గీత సప్తాహ కార్యక్రమంలో మూడో రోజు అయిన మంగళవారం నాడు స్వామీజీ వారిచే భగవద్గీత ప్రవచనం కార్యక్రమం జరిగినది. అసలైన మానవ జీవిత లక్ష్యం ఏమిటి? దాన్ని ఎలా సాధించాలి,? సాధనలో అవరోధాలను ఎలా అధిగమించాలి? అనే అంశాలను భగవద్గీతలోని అంశాల ఆధారంగా స్వామివారు ప్రజలందరికీ అర్థమయ్యే రీతిలో వివరించారు. మనం సాధించే ఉద్యోగము, వ్యాపారములు, లౌకికఅభివృద్ధి అనేది అసలైన లక్ష్యం కాదు. ప్రతి ఒక్కరూ వారి సాధించిన ఉద్యోగమో ,వ్యాపారం ద్వారా సంపద కన్నా గొప్ప లక్ష్యం ఉన్నది. అదే ఆధ్యాత్మిక సాధన. ఈ శరీరాన్ని మరియు నీ మీద ఆధారపడే వారి కొరకు మాత్రమే నువ్వు చేస్తున్న ప్రస్తుతం ఉద్యోగం. కానీ అసలైన లక్ష్యసాధన ఏమిటనగా ఆధ్యాత్మిక సాధన. ఈ సాధన కొరకు భగవద్గీతలోని ఆత్మ సంయమ యోగము అద్భుతమైన మార్గాన్ని తెలుపుతుందని స్వామి వారు సెలవిచ్చారు .మీ బరువు బాధ్యతలను ఇతరులు పంచుకోగలుగుతారు. కానీ ఆధ్యాత్మిక లక్ష్య సాధనను నువ్వు ఒక్కరు మాత్రమే ప్రయత్నం చేసి సాధించుకోవాలి. అనగా ఉద్ధరతే ఆత్మనాత్మానం ... అనగా ఎవరైనా సరే వారి లక్ష్యాన్ని చేరుకొనుటకు వారు మాత్రమే ప్రయత్నించాలి. నీ ఆత్మ చాలా గొప్పది. విలువైనది. నీవు ఏమి కావాలని ప్రయత్నిస్తే ఆ విధంగా తయారవుతుంది అటువంటి గొప్ప శక్తి గల ఆత్మను స్వల్ప లక్ష్యాలు తాత్కాలిక ఆనందాలకు మాత్రమే పరిమితం చేయవద్దు. తుచ్ఛమైన ఆలోచనల ద్వారా పవిత్రమైన ఆత్మను అధోగతి పాలు చేయవద్దని భగవాన్ శ్రీ కృష్ణుడు భగవద్గీతలో తెలియజేశారని స్వామి వారు చెప్పారు. మన మనసును ఇంద్రియాలను ఎవరైతే జయిస్తారో వారికి సాధ్యమైనది కానిది లేనేలేదు. అలా సాధించిన వారు మన వేద భూమి భరతభూమిలో ఎందరో ఉన్నారు అందులో స్వామి వివేకానంద ఒక ఉదాహరణ. స్వామి వివేకానంద భగవద్గీతలోని అంశాన్ని ఆకళింపు చేసుకోవడానికి ఒక చిన్న ఉదాహరణ చెప్పాడు. ప్రతి వ్యక్తి ప్రతిరోజు 15 నిమిషాల సేపు అతను అతనితో మాట్లాడుకోవాలి. లేకపోతే ఒక మంచి స్నేహితుని జీవితంలో కోల్పోతామని చెప్పారు .ఆ విధంగా మాట్లాడుకోవడం వల్ల నువ్వు చేసే పని గొప్పదా!చెడు మార్గంలో పోతున్నదా! సరైన మార్గంలో పోతున్నదా! అని నువ్వు నువ్వే నిర్ణయించుకోగలుగుతాం. నీకు లభించే బంగారమైన రాయినైనా ఒకటే విధంగా స్వీకరించే స్థితికి చేరుకోవాలి అనగా నీ ఇంద్రియాలను మనసును జయించాలి. లక్ష్యాన్ని దెబ్బతీసే ప్రతి అంశాన్ని విషం లా తిరస్కరించాలి. అదే అసలైన బ్రహ్మచర్యం అని స్వామీజీ సెలవిచ్చా రు. ఆహార, విహారదులందు, చేసే పనిలో ,సాధనలో మేలుకొని ఉన్నప్పుడు కానీ కలలోలైన కానీ లక్ష్యం వైపు ఉన్నదానికి యోగ స్థితి కలుగుతుందని భగవాన్ శ్రీకృష్ణుడు భగవద్గీత ద్వారా సెలవు ఇచ్చారని భక్తులకు తెలియజేశారు. ఇటువంటి గొప్ప ఉన్నత మార్గాలను భవద్గీత బోధిస్తున్నదని, ప్రతిరోజు నిరంతరం భగవద్గీత యొక్క అర్థాన్ని మనము మన తోటి వారు అర్థం చేసుకునే రీతిలో ప్రయత్నిస్తే ఈ భారత దేశంలో సాదించలేనిది ఏది లేదు, ఉండదు. అని స్వామీజీ వారు సెలవిచ్చారు. ప్రవచన అనంతరం భక్తులకు ప్రసాద పంపిణీ జరిగినది. ఇంకనూ నాలుగు రోజుల అద్భుత ప్రవచన కార్యక్రమం ఉన్నది.తప్పక బద్వేలు ప్రజలు హాజరు కాగలరని నిర్వాహకులైన రామకృష్ణ సేవా సమితి కార్యవర్గ సభ్యులు విన్నవించుకున్నారు.

# యూరియాను బ్లాక్ మార్కెట్ కు అమ్ముకుంటున్న కూటమి ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వై. వెంకటరామిరెడ్డి

**గుంతకల్లు సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** రైతులకు ఇచ్చే ఎరువులను బ్లాక్ మార్కెట్ లో అమ్ముకొని రైతులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని మేము ఎప్పుడూ చూడలేదని మాజీ ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి ప్రభుత్వం పై మండిపడ్డారు.రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పట్టణంలో అన్నదాత పోరు ర్యాలీ ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వై వెంకట్రామిరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే వెంకట్రాం రెడ్డి క్యాంప్ కార్యాలయం నుంచి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీగా బయలుదేరి ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది . ముందుగా ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు 9వ తేదీన కూటమి ప్రభుత్వం రైతులకి సరైన సమయంలో ఎరువులు ఇవ్వకుండా పక్కదారి పట్టిస్తున్న నేపథ్యంలో రైతులకి అండగా అన్నదాత పోరు అనే కార్యక్రమం కి పిలుపునిచ్చింది కూటమి ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయం గురించి రైతులకు గిట్టుబాటు ధరలు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ జగనన్న ప్రభుత్వంలో రైతులకు ఉచిత ఇన్సూరెన్స్ రైతుల తరఫున గత ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వమే ప్రీమియం చేసే కార్యక్రమం చేసినారునీ అన్నారు. చంద్రబాబు వచ్చిన తర్వాత రైతులే వారి సొంత డబ్బులతో ఇన్సూరెన్స్ కట్టుకోవడం జరుగుతుందినీ అలాగే రైతులకు ఎరువులు బ్లాక్ మార్కెట్లో అమ్ముకొని రైతులకు మోసం చేస్తున్న ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని మనము ఎప్పుడూ చూడలేదునీ మండిపడ్డారు. ప్రతి రైతుకు ఎరువులు అందుబాటులో ఉంచాలని రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని యూరియా రైతులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోగుంతకల్ మున్సిపల్ చైర్మన్ భవాని, జిల్లా



ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి, వైఎస్సార్ జిల్లా ప్రధాన కార్యదర్శిగాది లింగేశ్వరబాబు, గుంతకల్ పట్టణ కన్వీనర్ ఖలీల్, రూరల్ కన్వీనర్ వాల్మీకి రాము ,నియోజక వర్గం రైతు సంఘం కన్వీనర్ బాబురావు, గుంతకల్ రైతు సంఘం నాయకులు ప్రభాకర్ రెడ్డినియోజకవర్గంలోని కౌన్సిలర్లు, మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు గుత్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వరలక్ష్మి, గుత్తి పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, జడ్పిటిసి ప్రవీణ్ కుమార్ యాదవ్ ,మాజీ మండల కన్వీనర్ పీరా సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, గురుయాదవ్, వాల్మీకి శివ, ఫరూక్ వరద గుత్తి కౌన్సిలర్లు సర్పంచులు ఎంపీటీసీలు, వార్డు మెంబెర్స్, కోఆప్షన్ మెంబర్లు, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి పార్టీ ప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు,గుత్తి, పామిడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పామిడి పట్టణ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, రూరల్ కన్వీనర్ రామకృష్ణ, నాయక మాజీ కన్వీనర్ నారాయణరెడ్డి ఎద్దులపల్లి, రామకృష్ణారెడ్డి ,వాల్మీకి రామచంద్ర ,బిసి సెల్ నియోజకవర్గం కన్వీనర్ రంగనాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భీమిలింగప్ప, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు గోవింద నాయక్, సోషల్ మీడియా మాజీ కన్వీనర్ జయరాం రెడ్డి, సర్పంచుల పురం జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి, రైతు సంఘం నాయకులు సోమిరెడ్డి, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ సుంకిరెడ్డి ,రైతు సంఘం నాయకులు ,మైనార్టీ నాయకులు, సోషల్ మీడియా పోలింగ్ బూత్ కన్వీనర్లు మిత్రులు, పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు. భారీగా తరలివచ్చి కార్యక్రమం విజయవంతం చేయడమైనది

# సహజ ఎరువులు - నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలి

జిల్లాలో యూరియా సమృద్ధిగా లభ్యం
యూరియా అధిక ధరలకు ప్రైవేటు దుకాణాల్లో విక్రయిస్తే 08561293006 కు ఫిర్యాదు చేయండి.
జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి రిపోర్టర్ రాణా ప్రతాప్)** సహజ ఎరువులు మరియు నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ములకలచెరువు మండలం సోంపల్లి లో నానో ఎరువులు, జీవన ఎరువులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో పాటు మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో రైతులకు యూరియా కొరత లేకుండా సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు రైతుల అవసరానికి మించి 4000 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందని, అదనంగా 1000 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నదని, అవసరమైతే మరిన్ని టన్నులు యూరియా ను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా పేర్కొన్నారు."యూరియా అధికంగా ఉపయోగించడం వల్ల భూమి సారాన్ని తగ్గించి భవిష్యత్తు తరాలకు నష్టాన్ని కలుగజేస్తుంది" అని కలెక్టర్ హెచ్చరించారు. కందిపంటలకు యూరియా అవసరం లేదని, ప్రతి పంటకు అవసరమైనంత మేరకే వాడాలని సూచించారు. ప్రైవేట్ షాపుల్లో అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు "ప్రైవేట్ షాపుల్లో యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే వెంటనే ఫిర్యాదులు చేయాలి. రైతులు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలి. ఎవరైనా అధిక రేటుకు కొనుగోలు చేసినట్లు సాక్ష్యాలు ఉంటే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం" అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదులకు 08561293006 నంబర్‌ను అందుబాటులో ఉంచారు. రైతుల పేర్లు గోప్యంగా ఉంచుతామని, దుకాణాల లైసెన్సులు రద్దు చేసే వరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రైతు సేవా కేంద్రాల ద్వారానే ఎరువులు కొనుగోలు చేయండి రైతులు ఎల్లప్పుడూ రైతు సేవా కేంద్రాల ద్వారానే సరసమైన ధరకు ఎరువులు కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఎకరానికి అవసరమైనంత యూరియా జిల్లాలో లభ్యమవుతోంది. రైతులు అధిక వినియోగం చేయకూడదు. సహజ పద్ధతులు, నానో యూరియా వినియోగం ద్వారా నేల సారం కాపాడుకోవాలి" రైతులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఆదర్శంగా నిలిచిన రైతు వేపూరి కోట పంచాయతీ రైతు అశోక్ కుమార్, కలెక్టర్ పిలుపు మేరకు టమోటాకు బదులుగా పసుపు బంతి పూల పంట వేసి ఐదు ఎకరాల నుంచి 10 లక్షల ఆదాయం పొందారని ఉదహరిస్తూ, ఇతర రైతులు కూడా ఇలాంటి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని కలెక్టర్ కోరారు. సహజ పద్ధతుల ద్వారా నేలసారం రైతులు కూడా ప్రయోగాత్మకంగా వరి పంటతో పాటు నవధాన్యాలు వేసి, నీరు కొన్ని రోజులు ఆపిన తరువాత అవి సహజ ఎరువులుగా మట్టిలో కలసి, కలుపు పెరుగుదలను అడ్డుకోవడంతో పాటు నేల సారం పెరిగిందని కలెక్టర్ వివరించారు.మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి మాట్లాడుతూ .. రసాయన ఎరువులు, యూరియా ఎక్కువగా వాడడం వల్ల పంట ఎక్కువగా వస్తుందనేది అపోహ మాత్రమే నని ఇది శాస్త్రీయంగా కూడా నిజమని తేలిందని అన్నారు. యూరియా వినియోగం అనేది పంటకి ఎంత అవసరమో అంత మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రదీప్, ఎంపీడీవో హరి నారాయణ,జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖ, మండల వ్యవసాయ అధికారులు ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం వెనక్కు తీసుకోవాలి

గద్దల నాగభూషణం బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాయలసీమ జోన్ ఇంచార్జ్




**గుంతకల్లు సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 10 మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలని మంత్రివర్గం తీర్మానం చేయడం చాలా సోషనీయం,ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలనే సంకల్పం దాగి ఉన్నట్లు భావించాల్సి వస్తుందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాయలసీమ జోన్ ఇన్చార్జ్ గద్దల నాగభూషణం పేర్కొన్నారు.మంగళవారం గుంతకల్లులోని నియోజకవర్గం బిఎస్పీ కార్యాలయం నందు బీఎస్పీ సీనియర్ నాయకుడు బోయ రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థులు డాక్టర్ కావాలన్న కలలు కలలుగానే మిగిలి పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగబద్ధంగా బహుజనులకు రావాల్సిన రిజర్వేషన్లకు గండి కొట్టాలని కుట్ర అందులో దాగి ఉందని విమర్శించారు.పి. పి.పి విధానం తమ సామాజిక వర్గం అభివృద్ధి కోసం అలాగే ప్రభుత్వంలోని పెద్దల లంచాల కోసం ఏర్పాటు చేసుకున్నదే అని ధ్వజమెత్తారు. ప్రైవేటు మెడికల్ కాలేజీ ల ఏర్పాటు వల్ల బడుగు బలహీన వర్గాలు డాక్టర్ కావాలన్న కల కలగానే మిగిలిపోతుందని వాపోయా రు.ఇప్పటికే అనేక విద్యాసంస్థ లను ప్రైవేటు పరం చేసి తమ మంత్రివర్గంలోని ప్రముఖ మంత్రి అయినా నారాయణకి అప్పజెప్పిన విషయం మన కందరికీ విధితమే, ప్రస్తుతం తీసుకుంటున్న చర్యలు కూడా పరోక్షంగా నారాయణ సంబం ధిత వ్యక్తులకు లాభం చేకూర్చ డానికే అని వివరించారు.కాబ ట్టి మంత్రివర్గ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఏకైక బిజెపి మంత్రి సత్య కుమార్ యాదవ్ అసమర్థత వల్లే ప్రభుత్వం నిర్వహించా ల్సిన మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేస్తున్నారని విమర్శించారు.కేంద్రంలో తనకు ఎంతో పలుకుబడి ఉందని చెప్పుకునే సత్య కుమార్ యాదవ్ గారు రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకుండా ఎందుకు ఆపలేకపోతున్నారని ప్రశ్నించారు, కాబట్టి సత్య కుమార్ యాదవ్ తన సమర్థత కప్పిపుచ్చుకోవటానికి తురకపాలెం బాధితులను సందర్శించడానికి పోయి మట్టి నీటి నమూనాలు పరీక్షలు నిర్వహిస్తున్నారని ఇదంతా ఉత్పత్తి వ్యవహారమే అని హేళన చేశారు. ప్రభుత్వం వెంటనే మెడికల్ కాలేజీ ల ప్రైవేటు పరం చేయడం మానుకోక పోతే బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము.ఈ సమావేశంలో అనంతపురం జిల్లా ఇన్చార్జి మరియు గుంతకల్లు నియోజకవర్గం ఇన్చార్జి బైనేని శ్రీనివాసరాజు, నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జ్ బి.వెంకట కొండయ్య నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు ఎం. జామిని, నియోజకవర్గం మహిళా కన్వీనర్ బి. నాగవేణి, నియోజకవర్గం బి.వి.ఎఫ్ కన్వీనర్ సిరిశెట్టి పరశురాం, సీనియర్ నాయకులు కురువ మల్లికార్జున బాంసెఫ్ ప్రతినిధి ఎల్ సి హెచ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా మరియు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం



**తాళ్లపూడి ,సెప్టెంబర్9, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు యూరియా వాడకం పై అవగా హన,మరియునానోయూరియా వాడకం పట్ల మండల వ్యవసా య అధికారి రుచిత పలు సూచనలు చేశారు అధికంగా యూరియా వాడటం వలన భూమి శక్తిని కోల్పోతుందని కావున యూరియా వాడకం సరిపడినంత మాత్రమే వాడితే మంచిదన్నారు. ప్రాజెక్ట్ ఎగ్జి క్యూటివ్ వరలక్ష్మి మాట్లా డుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో పండించిన కూరగా యలు ,ఆకుకూరలు, బియ్యం తినటం వలన మంచి ఆరోగ్యం మెరుగుపడుతుందనిమరియు ఎరువులకిప్రత్యామ్నాయంగాజీవామృత, ద్రవ జీవామృతం, ఘన జీవామృతం పంచసర్వ అనేది ఉపయోగించాలని వరి పంటకుమందుగాపి.యం.డి.యస్ 30 రకాల విత్తనాలు మందుగా చల్లడం వల్ల పోషకా లు పెంచుకొని ఆరోగ్యం పొంద వచ్చని తెలియజేసారు అనం తరం వివోఏలు అగ్రిక ల్చర్ అసిస్టెంట్లు సిబ్బంది గ్రామస్థ లతో గ్రామ సంఘం మీటింగ్ పెట్టి ప్రజలకు, రైతులకు అవ గాహన కల్పించటం జరుగు తుందని ఏ.పి.ఎం. మంగా యమ్మ తెలియతెలియజే శారు.ఈ కార్యక్రమంలో ప్రకృ తి వ్యవసాయ సిబ్బంది, సమీ కృత వ్యవసాసీఆర్పీలు , సిఏలు ఫార్మా మిత్రాలు పాల్గొన్నారు

## వైస్సార్సీపీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు నిరసన కార్యక్రమం చేపట్టిన వైసీపీ శ్రేణులు.

ఆర్డీఓ కి వినతి పత్రం అందజేసిన మాజీమంత్రి శ్రీరంగనాథరాజు.



పోడూరు, సెప్టెంబర్ 9,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).అన్నదాత పోరు నిరసన కార్యక్రమంలో భాగంగా, పశ్చిమగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు రాష్ట్ర మాజీ మంత్రి , పిఐసి సభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, పాలకొల్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గుడాల గోపి నరసాపురం వైయస్సార్సీపీ పార్టీ కార్యాలయం నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ సంఖ్యలో మంగళవారం నిరసన ర్యాలిగా వెళ్లి ఆర్డీఓ దాసిరాజు కి వినతిపత్రం అందజేశారు. శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ రైతన్నకు బాసటగా వైయస్సార్సీపీ ఉంటదన్నారు. యూరియా సహా రైతులుకు అవసరమైన ఎరువులును వెంటనే పంపణీ చేయాలి అని డిమాండ్ చేసారు.బ్లాక్ మార్కెట్ ను నియత్రించి ఎరువులు పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు.ఉచిత పంటల భీమాను పునరుదించి అందరకి వర్తింపజేయాలని కోరారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలిని ప్రభుత్వాని డిమాండ్ చేసారు.ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, రైతులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా నియోజకవర్గ మండల,గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు, వివిధ హోదా కలిగిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి హత్య కేసు ను చేధించిన కర్నూలు త్రీ టౌన్ పోలీసులు.

నిందితురాలి వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియాకు వెల్లడించిన
జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.

**(ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్ 09** కర్నూలు లో ఈనెల 1 వ తేదీ జరిగిన కర్నూలు టౌన్ , గణేష్ నగర్ కు చెందిన కాటసాని శిలలీల (75) హత్య కేసును కర్నూలు త్రీ టౌన్ పోలీసులు చేధించారు. జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు, కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు త్రీ టౌన్ సిఐ శేషయ్య, కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడుతో కలిసి జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నిందితురాలి వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు. ఇంట్లో పని మనిషి కురువ వరలక్ష్మి (49) హత్య చేసి శివలీల ఒంటి పై ఉన్న బంగారు ఆభరణాలు తీసుకుని వెళ్లినట్లు తెలిపారు. మెయిన్ రోడ్డు లో ఉన్న సీసీ టీవీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నిందితురాలిని గుర్తించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో 5 వేల సిసి కెమెరాలను ఇటీవల కాలంలో ఏర్పాటు చేశామన్నారు. కర్నూలు పట్టణంలోనే 2 వేల సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. నిందితురాలి వేలిముద్రలు ఘటన జరిగిన ప్రాంతంలో గుర్తించామన్నారు. శివలీలను రోకలి బండతో తలపై కొట్టి హత్య చేసిందన్నారు. ముద్దాయి నుంచి 11 తులాల బంగారు ఆభరణాలు , బ్యాంకు పాసు పుస్తకాలు, చెక్ బుక్ లు, హత్య కు ఉపయోగించిన రొకలి బండను స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీ గారితో పాటు కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు త్రీ టౌన్ సిఐ శేషయ్య, కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు, పోలీసు సిబ్బంది ఉన్నారు. కేసును త్వరితగతిన చేధించిన పోలీసు అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్




పాటిల్ ఐపియస్ గారు అభినందించిన రివార్డులు అందజేశారు. హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, శేఖర్ బాబు, ప్రతాప్ కుమార్. కానిస్టేబుల్స్ నాగరాజు, చంద్రబాబునాయుడు, పరమేశ్వరుడు, సమీర్, రాముడు, వీరబాబు, హెూంగార్డు ఇబ్రహీంలను జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మనవడు పుట్టినరోజు సందర్భంగా ఎస్ కే పి కళాశాల విద్యార్థులకు చికెన్ విందు




**గుంతకల్లు సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):గుంతకల్లు** నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మనవడు మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి మనవడు మరియు గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ముద్దుల తనయుడు గుమ్మనూరు ఈశాన్ సాయి పుట్టినరోజు సందర్భంగా గుంతకల్లు పట్టణం ఎస్కేపి కాలేజీ నందు గుమ్మనూరు నారాయణస్వామి విద్యార్థులకు చికెన్ మరియు పలావ్ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినది

## చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాన్ని (ఎస్డబ్ల్యూపిసి) జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా తనిఖీ



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి రిపోర్టర్ రాణా ప్రతాప్)** ములకలచెరువు మండలం, సోంపల్లి గ్రామపంచాయతీ గ్రామంలో చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాన్ని (ఎస్డబ్ల్యూపిసి) మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించి తడి, పొడి చెత్తగా విభజించే పనులు ముమ్మరంగా జరగాలన్నారు. పారిశుద్ధ్య తనిఖీల్లో భాగంగా ఈ గ్రామ పంచాయతీలో ఎన్ని గృహాలు ఉన్నాయి, ఎంతమంది శానిటేషన్ వర్కర్లు పనిచేస్తున్నారని, రోజూ ఎంత చెత్త వస్తుంది, సేకరించిన చెత్తను ఎక్కడ డంప్ చేస్తున్నారు, సెగ్రిగేషన్ చేస్తున్నారా, నేడు ఎంతోమంది నుంచి చెత్త సేకరించారు,గృహాల నందు చెత్తను సేకరించుటకు ఏ సమయం నుండి ఏ సమయం లోపల చెత్తను సేకరిస్తున్నారు, ట్రై సైకిల్, ట్రాక్టర్లు ఎన్ని ఉన్నాయని, శానిటేషన్ వర్కర్లకు జీతభత్యాలు ఎంతవరకు ఇచ్చారని,తదితర వివరాలను పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.ఈ గ్రామపంచాయతీలో 14 గ్రామాలు ఉన్నాయని, ప్రతిపల్లెకి వారానికి రెండు రోజులు ఒక గ్రామం నుండి చెత్త సేకరించే విధంగా చూస్తున్నామని, శానిటేషన్ వర్కర్లు నలుగురు ఉన్నారని , ప్రతి 300 ఇండ్లకు ఒక శానిటేషన్ వర్కర్ ఉండేలా చూస్తున్నామని, ప్రతిరోజు ఆరు గంటల నుండి 10 గంటల వరకు చెత్త సేకరించడం జరుగుతుందని కలెక్టర్ కు నివేదించారు. శానిటేషన్ వర్కర్లకు జూన్ మాసం వరకు జీతాలు ఇవ్వడం జరిగిందని పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు వివరించారు.అనంతరం సోంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అడివి చెరువు గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామంలో ఉన్నటువంటి ప్రజలను మీ గ్రామంలో చెత్త సేకరించుటకు రోజు వస్తున్నారా, లేక వారానికి ఒకసారి వస్తున్నారా, ఎన్ని రోజులకు ఒకసారి వస్తున్నారని తదితర సమస్యల గురించి ఆరా తీశారు. గ్రామపంచాయతీ పరిధిలో చెత్త సేకరణ ప్రతినిత్యం జరిగే విధంగా చూడాలని దీనికి సంబంధించిన అధికారులు తరచుగా పర్యవేక్షణ చేయాలని అలసత్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

## గో బ్యాక్ గో బ్యాక్ కార్పొరేట్ సెలూన్స్ అంటూ నాయి బ్రాహ్మణులు ర్యాలీ

**గుంతకల్లు సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** పట్టణం నందు బీహార్ రాష్ట్రం నుండి గుంతకల్లు కు వచ్చి కార్పొరేట్ సెలూన్సును పెట్టి స్థానిక చౌరవృత్తి దారుల కడుపు కొడుతున్నందుకు గో బ్యాక్ గో బ్యాక్ కార్పొరేట్ సెలూన్స్ అంటూ నాయి బ్రాహ్మణులు గుంతకల్లు బీరప్ప సర్కిల్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా గాంధీ సర్కిల్ వరకు నిరసన ర్యాలీ చేపట్టు తూ కార్పొరేట్ సెల్యూట్ షాప్ ముందు కూర్చుని నిరసన వాదులు మంగలి కులస్తులు కులస్తులు నిరసనను చేపట్టడం జరిగింది.గో బ్యాక్ కార్పొరేట్ సెలూన్ గో బ్యాక్ అంటూ గుంతకల్లులో ఉన్న టువంటి అన్ని మంగళ షాపులు చిన్న చిన్న బంకులు అన్ని మూసివేసి నిరసనలో పాల్గొని తమ బాధలను కష్టాలను వివరిస్తూ మాట్లాడ డం జరిగింది. గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి మంగలి కులస్తుల మంగళ షాపులు వృత్తిని కోల్పోయే ప్రమాదం ఉందని జీవితాలు రోడ్డున పడే అవకాశం ఉన్నందున ప్రభుత్వ అధికా రులు రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యకు పరిష్కారం చూసి కార్పొరేట్ సెలూన్స్ తొలగించా లని స్థానిక అనంతపురం జిల్లా కలెక్టర్ వారికి గుంతకల్లు ఆర్డీవో కి స్థానిక తాసిల్దారు వారికి నిరసన ర్యాలీ ద్వారా ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వివిధ కుల సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రభుత్వ అధికారు లు తక్షణమే క్షవరవృత్తిదారుల కుటుంబాలను ఆదుకొని బీహార్ రాష్ట్రం నుంచి వచ్చిన ఇతర కార్పొరేట్ సెలూన్సును ఇతర కులాలు పెట్టినటువంటి కార్పొరేట్ సెలూన్సును లైసెన్స్ రద్దుచేసి స్థానిక క్షవరవృత్తిదా రులకు స్థానిక మంగలి కుటుం బాలకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడమై నది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ, క్షవర వృత్తిదారుల సంఘం అనంతపురం జిల్లా కన్వీనర్ భజన్తి శ్రీనివాసులు,సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై



శ్రీనివాసులు, రజక సంఘం రాష్ట్ర నాయకులు చాకలి దేవేంద్రప్ప, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు వి .ఆదినారా యణ,కాటికాపర్ల సంఘం రాష్ట్ర నాయకులు జగ్గలి రమేష్, సిఐటియు టౌన్ సెక్రెటరీ సాకే నాగరాజు, డివైఎఫ్ఐ టౌన్ సెక్రటరీ సురేంద్ర, కెవిపిఎస్ టౌన్ సెక్రటరీ రాము నాయక్, ఎస్సీ ఎస్టీ జేఏసీ టౌన్ సెక్రటరీ జన్నే మస్తానయ్య, క్షవరవృత్తి దారుల సంఘం టౌన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఎమ్మార్పీఎస్ గుంతకల్లు మండల నాయకులు జయరాం మాదిగ, ఆనంద్ మాదిగ, మంగలి కులస్తులు మాణిక్యం, బ్రహ్మయ్య, రమేష్, అజయ్, లీలా కుమార్, మంగలి విశ్వనాథ్, మంగలి నెట్టికల్లు, మంగలి రామాంజనే యులు, మంగలి గోవిందు, మంగలి శ్రీనివాసులు, నాయి బ్రాహ్మణుల సంఘం గుంతకల్లు టౌన్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, కార్యదర్శి వేణుకుమార్, ఐద్వా గుంతకల్ పట్టణ కమిటీ అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి రంగమ్మ, వాల్మీకి సంఘం గుంతకల్ పట్టణ నాయకులు వాల్మీకి ఎల్లప్ప,వందలాదిమంది కార్యకర్తలు నాయకులు ఈ నిరసన ర్యాలీలో పాల్గొని కార్పొరేట్ సెలూన్స్ అంటూ నినాదాలతో ర్యాలీని నిర్వహించడం జరిగింది.

## గుంతకల్లు పట్టణంలోని మూతపడిన స్పిమ్మింగ్ మిల్ స్థానంలో ప్రత్యామ్నాయంగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేయాలి

**గుంతకల్లు సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):**స్థానిక గుంతకల్లు పట్టణంలోని హంపిరెడ్డి భవనం నందు డివైఎఫ్ఐ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేంద్రబాబు మాట్లాడుతూ అనంతపురం జిల్లా పర్యటన కు వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంతకల్లు పట్టణంలో ఎన్నో సంవత్సరాలు నుంచి టెక్స్టైల్ పార్కును ఏర్పాటు చేయాలని యువజన సంఘంగా ఎన్నో ఉద్యమాలు,నిరసనలు, ధర్నాలు పాదయాత్రలు నిర్వహించడం జరిగింది.కానీ ఇప్పటివరకు పట్టించుకునే నాధుడే కనిపించలేదు గుంతకల్లు పట్టణంలో ఎటువంటి ఉపాధి పరిశ్రమలు గాని ఉపాధి అవకాశాలు కానీ లేక నిరుద్యోగులు వలసలు వెళ్లే పరిస్థితి నెలకొంది కాబట్టి ప్రభుత్వాలు మారుతూ వస్తున్నాయి కానీ మిల్లు స్థానంలో ప్రత్యామ్ నయం ఏర్పాటు చేయడంలో విఫలం చెందుతున్నాయి కావున అనంతపురం జిల్లా పర్యటన లో భాగంగా గుంతకల్లు పట్టణంలో ఉన్న స్పిమ్మింగ్ మిల్




సమస్యను పరిష్కరించే విధంగా గుంతకల్లు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని స్పష్టమైన వైఖరి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలియజేయాలని డివైఎఫ్ఐ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు,మల్లేష్ కుమార్, సోయల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పై సురేష్ బాబు నుండి నాకు రక్షణ కల్పించండి నాకు ప్రాణహాని ఉంది







వివాహం చేసుకున్న భర్త కాలయముడిలా మారాడు పరాయి స్త్రీల వ్యామోహంలో పడి సంసారాన్ని కూల్చాడు నన్ను కూతుర్ని కాదని కొడుకుని దౌర్జన్యంగా ఎత్తుకెళ్లాడు నా మొర ఆలకించి నా కొడుకును నాకు ఇప్పించండి లేకుంటే నాకు ఆత్మహత్యే శరణ్యం కర్నూలు కలెక్టరేట్ గాంధీ విగ్రహం దగ్గర గోషిస్తున్న మహిళ ఎం.పూజిత **(ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్ 09 కర్నూలు జిల్లా** ఉన్నతాధికారులు నాకు న్యాయం చేయాలని బాధితురాలు ఆందోళన వ్యక్తం చేశారు న్యాయం కోసం పూజిత మహిళా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నాతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎం.పూజిత మాట్లాడుతూ ప్రజలకు న్యాయం చేయాల్సిన వృత్తిలో ఉంటూ పోకిరిలా తయారై పరాయి స్త్రీల వ్యామోహంతో కట్టుకున్న భార్య కూతుర్ని కాదని భర్త ఎస్ఐ ఎం. సురేష్ బాబు దౌర్జన్యంగా కొడుకుని ఎత్తుకెళ్లాడు అని విలపించారు పరాయి స్త్రీలను మోసం చేస్తూ పోలీస్ వ్యవస్థలో చీడపురుగులా తయారైన ఎస్పై సురేష్ బాబును విధుల నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం కి చెందిన ఎం సురేష్ బాబు 2012లో ఎస్పైగా సెలెక్ట్ అయ్యారు ప్రస్తుతం గుంతకల్లు రైల్వేలో ఎస్బిఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు అని బాధితురాలు తెలిపారు తనతో వివాహమై కూతురు కొడుకు పుట్టాక సజావుగా సాగుతున్న మా కుటుంబంలో మరో మహిళా ప్రవేశంతో గొడవలు రేగాయి అని అన్నారు మహిళతో సహజీవనం చేస్తూ ఎస్పై సురేష్ బాబు కట్టుకున్న తన భార్యను వేధిస్తూ నరకయాతన పెట్టడం ప్రారంభించాడు అని చివరకు నన్ను నా కూతుర్ని వదిలేసి ఒంటరి మహిళను చేశాడు దౌర్జన్యంగా కొడుకుని తీసుకొని ఉడాయించాడు తన కొడుకుని ఇవ్వమని బ్రతిమలాడుకున్నా ఇవ్వకుండ వేధిస్తున్నాడు నాలుగు సంవత్సరాలుగా ఉన్నత అధికారుల చుట్టూ తిరుగుతున్న నాకు ఫలితం లేకపోవడంతో నిరసన వ్యక్తం చేస్తూ న్యాయం కోసం ధర్నా చేస్తున్నాను నా కొడుకును ఎస్పై సురేష్ బాబు దౌర్జన్యంగా తీసుకెళ్లాడని ఎం. పూజిత వాపోయింది తన కొడుకుని వీధులపాలు చేశారని ఆమె ఆక్రోషించింది కాబట్టి ఎస్ఐ సురేష్ బాబును తక్షణమే విదుల నుంచి సస్పెండ్ చేసి తన కుమారుడిని ఇప్పించి నాకు న్యాయం జరిగేలా ఉన్నత అధికారులు చూడాలని బాధితురాలు పూజిత విలపించింది ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకురాలు పట్నం రాజేశ్వరి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## దిన్నెపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

అగ్రికల్చర్ ఏవో రాజ కుమారి



**లక్కిరెడ్డి పల్లె సెప్టెంబర్ 9 ( ప్రజా జ్యోతి)** దిన్నెపాడు గ్రామం సచివాలయం పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ కార్యక్రమం భాగంగా పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతు పొలంలో వేరుశనగ పంటను తెగులు నివారణ కొరకు అగ్రికల్చర్ ఏవో రాజ కుమారి పంటలో తెగుళ్ళ , అంతర్ పంటలు, పంటకు కంచలాగా, వేసుకోవడం, వివిధ రకాల పద్ధతుల ద్వారా చేస్తే వేరుశెనగ పంట దిగుబడి ఎక్కువగా ఉంటుందని తెలియజేశారు. పంటకు స్ప్రే చేయాలి యూరియా వరి పంటపై పై వేసేటప్పుడు వేప పిండితో కలిపి చల్లటైతే మంచి ఫలితం ఉంటుంది అలాగే ఏపీ సీఎం ఎఫ్ ప్రకృతి పద్ధతుల ద్వారా చేస్తే రైతులకు ఎక్కువ ఖర్చులు లేకుండా, తక్కువ ఖర్చులతో ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా, పకృతి వ్యవసాయం సిబ్బంది దగ్గరుండి రైతు దగ్గర మా పకృతిగా దొరికే , ఆకులు అనుములు ద్వారా, రైతులకు తయారుచేపించి రైతుచేతే పిచికారి చేపిస్తారు. అలాగే పంట సంవత్సరం పాటు పచ్చతనంగా భూముల్లో తేమను పెంచేదానికి, ప్రభుత్వం పి ఎం ఎస్ డి ఎస్ పద్ధతులు 15 రకాలు చిరుధాన్యాలతో పచ్చి రొట్టెలతో , ఎరువులో కలిపి భూమి మీద తేమ లేకుండా కప్పి ఉంచడమే పి ఎం ఎస్ డీఎస్ పద్ధతుల ద్వారా భూముల తేమశాతం చాలా కాలంగా ఉంటుందని ఈ పద్ధతిలో రైతులు చేరే విధంగా ప్రభుత్వ దృష్టిపెట్టారు. వేరుశనగ పంటలో రైతులకు రైజోబియం కల్చరిని , 8 లేదా 10 కేజీలు ఒక ఎకరాకు దుక్కిలో చల్లుకోవడం ద్వారా వాతావరణం లోని నత్రజని వేరుశెనగ మొక్క వేరులలో అందిస్తుందని యూరియా యొక్క వాడకాన్ని తగ్గిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ప్రభావతమ్మ ఏవో ఏఈఓ అనూష రైతు భరోసా సిబ్బంది , ఏపీ సీఎం ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు ఉండాలి

– పెండింగ్ లో ఉన్న పల్లె పండుగ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి
– అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్






**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆమదాలవలస ఎమ్మెల్యే రాష్ట్ర పి.యు.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , వెండర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పండుగ లో భాగంగా మంజూరై పెండింగ్ లో ఉన్న పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతీ గ్రామంలో ప్రతీ వీధిలో సీసీ రోడ్లు , బీటీ రోడ్లు , డ్రైనేజీ ల నిర్మాణం పూర్తిస్థాయిలో ఉండాలన్నారు. పొందూరు మండలంలో 29 పంచాయతీలలో అన్ని గ్రామాలు డిసెంబర్ నెలాఖరులోగా సర్వాంగ సుందరంగా మారాలని ,అందుకు తగిన చర్యలు శరవేగంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి. ఏ .సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ ,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ,పి. ఎ.సి.ఎస్ చైర్మెన్ వండాన మురళీ ,ఇంచార్జి ఎంపిడిఓ పొందూరు సింహాచలం, ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ ఏ.పి. ఓ పైల శ్రీనివాస రావు ,పి.ఆర్ విభాగానికి చెందిన వర్క్ ఇన్స్పెక్టర్లు , ఏ.ఈ ,డి.ఈ చంద్రశేఖర్, జె.ఈ సత్యన్నారాయణ ,ఆర్ అండ్ బి వర్క్ ఇన్స్పెక్టర్లు , ఏ.ఈ , జె.ఈ పి.టి రాజు, ఎన్.ఆర్ ,బొడ్డేపల్లి సత్యం ,తుంగపేట సర్పంచ్ పప్పల వేణుగోపాలం ,గోరింట సర్పంచ్ ప్రతినిధి చింతాడ వాసుదేవ రావు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

– మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్)** గాంధీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం నందు మెడికల్ ఆఫీసర్ లు , హెల్త్ సెక్రటరీ లు మరియు ఆరోగ్య కేంద్ర సిబ్బందితో మునిసిపల్ కమీషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందించే వైద్యసేవలు ,రికార్డులు నిర్వహణ అంశాలపై మెడికల్ ఆఫీసర్ ను మరియు పీహెచ్ సి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఫ్రైడే డ్రై డే పక్కగా నిర్వహించడంతో పాటు హెల్త్ సెక్రెటరీ లు ఫీల్డ్ లో అప్రమత్తంగా వుండి సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కల్పించాలన్నారు. పురపాలక పరిధిలో గాంధీ నగర్,కోటవీధి ,గుంతపల్లెలో పట్టణ ఆరోగ్య కేంద్రాలు మరియు తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వున్నాయని వాటి సేవలువినియోగించుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రమునకు వచ్చేప్పుడు ఆధార్ కార్డు మరియు ఆధార్ కు లింకు అయిన మొబైల్ నంబర్ గల మొబైల్ తప్పక తీసుకొని రావాలన్నారు ఆధార్ ఎందుకంటే వారి ఆధార్ తో వారి ఆరోగ్య వివరాలు, వాడేమందులు ఆన్లైన్ అయి ఉన్నందున వారి వివరములు తెలుసుకునేందుకు మరియు వైద్యం చేసిన తర్వాత వివరాలు నమోదు చేయుటకు అవసరం అని తెలిపారు పురపాలక సంఘం లోని నాలుగు ఆరోగ్యకేంద్రాలలో తగినంత మంది సిబ్బందితో పాటు అన్నిపరీక్షలు (లిక్విడ్ ప్రొఫైల్, కిడ్నీ ఫంక్షన్ టెస్టు, లివర్ ఫంక్షన్ టెస్టు, షుగర్ మొదలయిన 62 రకాల టెస్టులు )అధునాతనమైన పరికరాల ద్వారా ఉచితముగా చేసి మందులు కూడా ఉచితముగా ఇస్తారన్నారు. కావున ప్రభుత్వం ఉచితముగా కలిపించే ఈ సౌకర్యాలను బద్వేల్ పురపాలక సంఘము ప్రజలు సద్వినియోగము చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. శరత్ చంద్ర, డా.శ్రీనివాసులు, డా. సౌమ్య,హెల్త్ సూపర్వైజర్ శివరాంరెడ్డి హెల్త్ సెక్రెటరీ లు మరియు ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# పోషకాహారం తీసుకోండి - రక్తహీనతను నివారించండి

డాక్టర్ జి. రాజేష్ కుమార్ మెడికల్ ఆఫీసర్

**బద్వేల్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ జి. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ప్రోగ్రామ్ జరగడమైనది. ఈ ప్రోగ్రాం నందు డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ మరియు కాన్పు సమయంలోను ఏదైనా చిన్నచిన్న రుగ్మతలు ఉన్నా 108 వాహనము ఉపయోగించుకొని ఆస్పత్రులకు రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోషకాహారం గురించి ఆసుపత్రుల్లో జరుగు కాన్పుల విషయాలను గురించి జననీ సురక్ష ప్రోగ్రాం జననీ శిశు సురక్ష ప్రోగ్రామ్ గురించి వాటి యొక్క ఆవశ్యకతను గురించి గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడమైనది అదే విధంగా అంగన్వాడి సెంటర్లో ఇచ్చినటువంటి పోషకాహారము ఏ.ఎన్.ఎం గారి ఇచ్చినటువంటి ఐరన్ మాత్రలు ఉపయోగించుకొని రక్తహీనత లేకుండా చూసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు ప్రతి నెల 9వ తారీఖున తొట్టిగారి పల్లె నందు స్త్రీ వ్యాధి నిపుణుల చేత ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించి ఉచిత రక్త పరీక్షలు ఉచిత వైద్యము చేయబడునని గర్భిణీ స్త్రీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టరీత్య నేరము కావున ఆడపిల్లలను పుట్టిద్దాం ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం అనే నినాదంతో గర్భిణీ స్త్రీలు అందరికీ లింగ నిర్ధారణ చట్టం పై అవగాహన కల్పించారు. అనంతరము బద్వేల్ సంజీవిని ప్రైవేట్ హాస్పిటల్ స్త్రీ నిపుణుల ద్వారా ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించి గర్భిణీ సమయములో తీసుకొనవలసిన



జాగ్రత్తలు ఆస్పత్రుల యొక్క ప్రాముఖ్యతను గురించి, వివరించారు. ప్రతి గర్భిణీ స్త్రీలకు రక్తపరీక్ష లు చేయడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.రాజేష్ కుమార్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య విలేజి హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఏ. ఎన్. యం లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యలంక బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే



**బాపట్ల సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సూర్యలంక బీచ్‌లో ఈనెల 26, 27, 28 తేదీల్లో జరగనున్న బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పరిశీలించారు. ఫెస్టివల్‌ను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. బీచ్ వద్ద జంగిల్ క్లియరెన్స్, పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాపట్ల సూర్యలంక రహదారి ఇరువైపులా ఉన్న చిల్లకంప చెట్ల తొలగింపు పనులు తక్షణమే చేపట్టాలని తెలియజేశారు. ఈ సందర్భనలో జిల్లా సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా తాసిల్దార్ సలీమా మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం.. జలేశ్వరం!



జిల్లాలో అడుగిడిన కాళేశ్వరం నీళ్లు

ఆలస్యంగానైనా నందిమేడారం, గాయత్రి పంపులను ఆన్ చేసిన అధికారులు

కాళేశ్వరం కాదు..కూలేశ్వరమంటూ చేసిన తప్పుడు ప్రచారానికి తెర

పంట చేతికి వచ్చేంత వరకు నీళ్లివ్వకుంటే ఆందోళన తప్పదన్న బీఆర్ఎస్

**సూర్యాపేట :** కాళేశ్వరంలో కొద్దిమేర కుంగిన రెండు పిల్లర్లను సాకుగా చూపుతూ కాళేశ్వరం కూలిపోయింది.. కాళేశ్వరం కాదు..కూలేశ్వరమంటూ చేసిన తప్పుడు ప్రచారానికి తెరపడింది. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని ఆసియాఖండంలోనే అతిపెద్ద పంపు హౌజ్‌లైన నందిమేడారం, గాయత్రి పంపులను ప్రభుత్వం ఆన్ చేయడంతో సోమవారం జిల్లాలోకి కాళేశ్వరం జలాలు ప్రవేశించాయి. అయితే ఆ నీళ్లు కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు కాదని చెబుతున్న నేతలకు అవి ఎక్కడి నుంచి వస్తున్నాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది. పోనీ ఉమ్మడి రాష్ట్రంలో ఆ నీళ్లు ఎందుకు రాలేదో చెప్పరు.. చెప్పలేరు. కాగా పంటలు చేతికి వచ్చేంత వరకు నీళ్లు ఇవ్వకుంటే కాంగ్రెస్ భరతం పడతామంటూ బీఆర్ఎస్ హెచ్చరిస్తోంది. కాళేశ్వరం అంటే ఒక్క చోట నిర్మించిన ప్రాజెక్టు కాదు అనేక బ్యారేజీలు, బాహుబలి మోటార్లు, కిలోమీటర్ల మేర టన్నెళ్ల సమూహం ప్రాజెక్టు స్వరూపం పరిశీలిస్తే గోదావరి, ప్రాణహిత నదుల కలయిక అనంతరం సుమారు 30 కిలోమీటర్ల దూరంలో మేడిగడ్డ వద్ద నిర్మించిన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మొదటిది. అక్కడి నుంచి అన్నారం, సుందిళ్ల తదనంతరం శ్రీపాద ఎల్లంపల్లి బ్యారేజ్, అక్కడి నుంచి నంది మేడారం రిజర్వాయర్ మీదుగా మిడ్‌మానేరుకు గోదావరి జలాలు చేరుకుంటాయి. తరువాత గ్రావిటీ ద్వారా కాకతీయ మెయిన్ కెనాల్ నుంచి లోయర్ మిడ్ మానేరుకు చేరుకొని నేరుగా బయ్యన్నవాగు ద్వారా సూర్యాపేట జిల్లాలోకి నీళ్లు ప్రవేశిస్తాయి. మొత్తం అన్ని బ్యారేజీలకు కలిపి 227 పిల్లర్లు ఉండగా కేవలం మేడిగడ్డలో కుంగిన రెండు పిల్లర్లను సాకుగా చూపి కాళేశ్వరం కూలిపోయిందంటూ సీఎంతో పాటు మంత్రులు, కాంగ్రెస్ నేతలు చేసిన తప్పుడు ప్రచారం పటాపంచలైంది. ఉమ్మడి రాష్ట్రంలో ఎడారిగా ఉన్న సూర్యాపేట జిల్లాలోని దాదాపు 2.60 లక్షల ఎకరాలు (గోదావరి ఆయకట్టు కింద)కాళేశ్వరం ప్రాజెక్టు వచ్చిన తరువాత 2018 నుంచి 1.25లక్షల ఎకరాలు తుంగతుర్తి నియోజకవర్గంలో, సూర్యాపేట, కోదాడలో కలిసి మరో 1.35 లక్షల ఎకరాలు జిల్లాలో మొత్తంగా 2.60 లక్షల ఎకరాలు కొత్తగా సాగులోకి వచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో మాత్రం గోదావరి ఆయకట్టు ఏనాడూ 50వేలకు మించి సాగు కాలేదు.

### జిల్లాకు చేరుకున్నవి కాళేశ్వరం జలాలే..

కాళేశ్వరం కూలిందని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు నీళ్ల కోసం ఆందోళనలకు దిగుతారనుకున్న ప్రతీసారి మోటార్లు ఆన్ చేస్తోంది. గతేడాది కూడా అదే మాదిరి ఆన్ చేయగా ఇటీవల పదిహేను రోజుల క్రితం కాళేశ్వరం ప్రాజెక్టులోని ఆసియాలోనే అతిపెద్ద పంపులైన నందిమేడారం, గాయత్రి పంపులను ఆన్ చేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మిడ్‌మానేరుకు చేరుకున్న నీళ్లు లోయర్ మానేరు ద్వారా బయ్యన్న వాగుకు చేరుకుని, అక్కడి నుంచి జిల్లాలోకి ప్రవేశించాయి. అయితే మంత్రులు, నాయకులు ఎస్ఆర్ఎస్పీ నుంచి జలాలు వస్తున్నాయంటూ బుకాయిస్తున్నారు.

మరి ఉమ్మడి రాష్ట్రంలో కూడా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఉంది కదా.. నాడు ఎందుకు నీళ్లు ఇవ్వలేదంటే మాట మారుస్తున్నారే తప్ప ఏ ఒక్కరు సమాధానం చెప్పడం లేదు. అంతే కాకుండా ఈ వానాకాలం వర్షాలు ఆలస్యంగా కురవడంతో ఇటీవలే నాట్లు పూర్తయ్యాయి. పంట చేతికి వచ్చేంత వరకు మోటార్లు ఆన్ చేసి చెరువులు నింపుతూ నీటిని విడుదల చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేస్తున్నారు. మళ్లీ పంటలను ఎండబెట్టాలని చూస్తే రైతులకు మద్దతుగా తాము కాంగ్రెస్ ప్రభుత్వంపై సమరశంఖం పూరించి అవసరమైతే పంపులను తామే ఆన్ చేస్తామని హెచ్చరిస్తున్నారు.

### వెలిశాల వద్ద జిల్లాలోకి ప్రవేశించిన గోదావరి జలాలు..

జనగామ జిల్లా కొడకండ్ల మండలం బయ్యన్నవాగు రిజర్వాయర్ ఫేజ్ 2 ,నుంచి గోదావరి జలాలను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి విడుదల చేశారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వానాకాలం 94 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని అన్నారు. దిగువ నుంచి ఎగువకు నీరు విడుదల చేయడంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న 650 పై చిలుకు చెరువులు ,కుంటలతో పంటపొలాలు సస్యశ్యామలం కానున్నాయన్నారు. కాగా జిల్లాలోని ఎస్సారెస్పీ కాల్వలున్న తుంగతుర్తి, నాగారం, అర్వపల్లి, మద్దిరాల, సూర్యాపేట, చివ్వెంల ,కోదాడ మండలాల్లో భూగర్భ జలాలు పెరిగి వానాకాలం పంట చేతికి అందనుందని పేర్కొనారు.

## నరకప్రాయంగా రహదారులు

**వరదతో సంభవించిన నష్టం అపారం..**

**ఇప్పటికీ కళ్లు తెరవని కాంగ్రెస్ ప్రభుత్వం..**

**కామారెడ్డి జిల్లాలో రూ.130కోట్ల రోడ్ల డ్యామేజి..**

**నిజామాబాద్‌లో 5 మండలాల్లో దెబ్బతిన్న బీటీ రోడ్లు..**

**ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులిస్తేనే రోడ్లకు పూర్వ వైభవం సాధ్యం..**

**నిజామాబాద్ :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వరద సృష్టించిన విలయ తాండవానికి భారీ ఎత్తున రోడ్లు ధ్వంసమయ్యాయి. బీటీ రోడ్లు నామరూపాల్లేకుండా కొట్టుకు పోవడంతో వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. ప్రస్తుతం నడక కూడా నరకప్రాయంగా మారింది. కంకర తేలిన రోడ్లపై టూ వీలర్, ఫోర్ వీలర్లతో ప్రయాణించడం గగనమైంది. ఆర్టీసీ బస్సు సర్వీసులు ఇప్పటికే పలు చోట్ల పునరుద్ధరణకు నోచు కోలేదు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 5 మండలాల్లో ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్లు తీవ్రంగా నష్టం సంభవించింది. వీటి విలు రూ.20కోట్లు వరకు ఉంటుందని ప్రాథమిక అంచనాలు చెబుతున్నాయి. కామారెడ్డి జిల్లాలో వంతెనలతో సహా జాతీయ, రాష్ట్ర రహదారులు నామరూపాల్లేకుండా పోవడంతో నష్టం భారీగా ఏర్పడింది. కామారెడ్డి జిల్లాలో రోడ్డు భవనాల శాఖ(ఆర్ అండ్ బి) రోడ్లు 65 కిలో మీటర్ల మేర ధ్వంసం అయ్యాయని అంచనాలు సిద్ధమయ్యాయి. 48 కల్వర్టులు తీవ్ర స్థాయిలో దెబ్బతిన్నాయి. వీటి మొత్తం విలువ సుమారుగా రూ.130 కోట్లు ఉంటుందని ఆర్ అండ్ బి అధికారులు అంచనా వేస్తున్నారు. ఇనేక చోట్ల ప్రస్తుతం తాత్కాలిక మరమ త్తులు చేస్తున్నారు. బీటీ రోడ్లు దెబ్బతిన్న చోట మట్టి పోసి రాకపోకలకు అనువుగా మార్చుతున్నారు. వానలు లేకపోవడంతో ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉంది. 11 రోజులవుతోన్న ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడలేదు. ముఖ్యమంత్రి పర్యటించి వెళ్లినప్పటికీ అంచనాల రూపకల్పనలోనే అధికార యంత్రాంగం నిమగ్నం అవ్వడం విడ్డూరంగా మారింది. సీఎం పర్యటనలో ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు వస్తాయని అంతా భావించారు. కానీ అలాంటిదేమీ లేకుండా పోయింది.

### నిజామాబాద్‌లో 5 మండలాల్లో దెబ్బతిన్న రోడ్లు

నిజామాబాద్ జిల్లాలో వరద సృష్టించిన విధ్వంసంలో ప్రధానంగా 5 మండలాల్లో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయి. బోధన్, భీంగల్, ధర్పల్లి, సిరికొండ, ఇందల్వాయి మండలాల్లో వరద ఉధృతికి ఆర్అండ్‌బి, పీఆర్ రోడ్లు చిన్నాభిన్నమయ్యాయి. పలు చోట్ల కోతకు గురవ్వడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నేటికీ భారీ వాహనాలు వెళ్లడం ఇబ్బందిగానే మారింది. ఇందల్వాయి మండలంలో జాతీయ రహదారి 44 - గన్నారం, తిర్మన్‌పల్లి రాంపూర్, తిర్మన్‌పల్లి - ధర్పల్లి, ఎల్లారెడ్డిపల్లి - లోలం, అన్సన్‌పల్లి - సిర్నాపల్లి రోడ్లు ధ్వంసమయ్యాయి. నష్టం విలువ రూ.1కోటి వరకు ఉంటుందని అంచనా. సిరికొండ మండలంలో రూ.4కోట్లు మేర రోడ్లు కోతకు గురయ్యాయి. పెద్దవాల్గోట్ -చిన్నవాల్గోట్, తూంపల్లి - భీంగల్, సిరికొండ - వేములవాడ, హొన్నాజిపేట్ -కొండాపూర్, ధర్పల్లి - భీంగల్ మధ్య సమస్య ఏర్పడింది. ధర్పల్లి మండలంలో సుమారుగా రహదారులకు రూ.2కోట్లు నష్టం వాటిల్లింది. మద్దుల్ ఎక్స్ రోడ్డు - గడ్కోల్, హొన్నాజిపేట్ -బీరప్పాతండా -కొటాలపల్లి, ఇందల్వాయి - భీంగల్, ఎల్లారెడ్డిపల్లి -ప్రాజెక్టు రామడుగు, ప్రాజెక్టు రామడుగు - కేసారం దుబ్బాక -రేకులపల్లి పోతునూర్, యానంపల్లి -ప్రాజెక్టు రామడుగు వరకు డ్యామేజీ చోటు చేసుకుంది. బోధన్ పాత మండలం పరిధిలో సిద్ధాపూర్ - ఖండ్గామ్, హంగర్గా -కొప్పర్గా, హున్సా గ్రామంలో అంతర్గత రోడ్లు దెబ్బతిన్నది. భీంగల్ మండలంలో రూ.3కోట్లు వరకు కిలోమీటరన్నర వరకు ఆర్ అండ్ బి బీటీ రోడ్డు నష్టం వాటిల్లగా, పంచాయతీ రాజ్ పరిధిలో రూ.1కోటి వరకు మూడు కల్వర్టులు, పలు చోట్ల రోడ్లు ధ్వంసమయ్యాయి.

### కామారెడ్డిలో అపారనష్టం

నాగిరెడ్డిపేట మండలంలో పోచారం, బంజారా గ్రామాల మధ్య జాతీయ రహదారి 765డి కొట్టుకు పోయింది. దీంతో హైదరాబాద్ ప్రయాణాలు కష్టమవ్వగా తాత్కాలికంగా మట్టి రోడ్డుతో రాకపోకలకు ఏర్పాట్లు చేశారు. చీనూర్ %-% గోపాల్‌పేట బీటీ రోడ్డు, గోపాల్‌పేట-నాగిరెడ్డిపేట, వెంకంపల్లి-ధర్మారెడ్డి మధ్య తీవ్రంగా రోడ్లు దెబ్బతిన్నాయి. బీబీపేట మండలంలో జనగామ-మాందపూర్, బీబీపేట-ఉప్పరపల్లి, తుజాల్‌పూర్-బీబీపేట, యాడారం-బీబీపేట,జనగామమద్రి-అంబారిపేట, మాందాపూర్ -సంగమేశ్వర్ మధ్య ఘోరమైన దుస్థితి ఉంది. మాచారెడ్డి మండలంలో పాల్వంచ -దోమకొండ, భవనానిపేట-పోతారం-సింగారాయపల్లి, పాల్వంచ- ఫరీద్‌పేట, చుక్కాపూర్-బండరామేశ్వరపల్లి, లచ్చాపేట-బండరేమేశ్వరపల్లి, పాల్వంచ బ్రిడ్జి ధ్వంసమైంది. రాజంపేట మండలంలో కొండాపూర్-ఆరుగొండ, కొండాపూర్ నుంచి ఎల్లారెడ్డిపల్లి మార్గంలో మధ్య రెండు బ్రిడ్జిలు దెబ్బతిన్నాయి. రాజంపేట-పెద్దాయపల్లి, రాజంపేట-శివాయిపల్లి మధ్య కోసుకపోయిన రోడ్లు. భిక్కనూర్ మండలంలో భిక్కనూర్-అంతంపల్లి, భిక్కనూర్- లక్ష్మీదేవిపల్లి, భిక్కనూర్ %-% గుర్జాకుంటా మధ్య ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. లింగంపేట మండలంలో పాముల వాగు వంతెన కొట్టుకుపోవడంతో రాకపోకలు మెరుగుపడలేదు. కాసులకట్ట వంతెన, పోల్కంపేటలో లో లెవెల్ బ్రిడ్జి దెబ్బతిన్నది. నిజాంసాగర్ పాత మండలంలో బొగ్గుగుడిసె వద్ద రోడ్డు తీవ్రంగా ధ్వంసమవ్వడంతో హైదరాబాద్ %-% బోధన్ బస్సులు నిలిచిపోయాయి. మంజీరా నదిపై చిన్నాపూర్ వద్ద వంతెన కొట్టుకు పోయింది. ఎల్లారెడ్డి మండలంలో కామారెడ్డి వెళ్లే దారిలో పోచంపల్లి శివారు, అడవిలింగాల శివారు, కొట్టాల్ వద్ద రోడ్డు తెగిపోగా మట్టితో చక్కబెట్టారు. బిచ్కుంద మండలంలో బండరెంజల్ %-% శాంతాపూర్, చిన్నదేవడ గేట్ %-% చిన్నదేవడ డ్యామేజీ చోటు చేసుకుంది. చిన్నదడ్గి %-% పెద్ద దడ్గి బ్రిడ్జిపై చువ్వలు తేలాయి.

## నిరసన .. నిరీక్షణ.. నిర్లక్ష్యం..

**గన్నేరువరం/చిగురుమామిడి:** యూరియా కోసం రైతుల పాట్లు తప్పడం లేదు. గన్నేరువరం గుండ్లపల్లిలో యూరియా టోకెన్ల కోసం సోమవారం ఎరువుల దుకాణం వద్ద క్యూ కట్టారు. 230బస్తాలకు టోకెట్లు ఇచ్చి, యూరియా పంపిణీ చేశారు. 70 మంది రైతులకు నిరాశే మిగిలింది. చిగురుమామిడి మండలం ఇందుర్తిలో యూరియా కోసం రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్‌లో వేచి ఉన్నారు. 500 యూరియా బస్తాలు రాగా, వెయ్యి మంది రైతులు క్యూలో నిల్చున్నారు. తిమ్మాపూర్ సీఐ సదన్‌కుమార్, చిగురుమామిడి ఎస్సై సాయికృష్ణ పర్యవేక్షణలో టోకెన్లు జారీ చేసి, యూరియా పంపిణీ చేశారు. బస్తాలు అందనివారు నిరాశతో వెనుదిరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలు చేయకుంటే గద్దె దింపుతామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్, వికలాంగుల హక్కుల పోరాట సమితి

# ఇదేం గలీజు దందా!

వేసవిలో 'చిట్టడివి'ని సృష్టించారంట

బల్దియా పార్కులో అను'మతి లేని రెస్టారెంట్'

ప్రజల వినోదానికి ఏర్పాటు చేసిన పార్క్‌లో ఫుడ్ బిజినెస్

టికెట్ పెట్టి ఎంట్రీ ఫీజు రూ.50 వరకు వసూలు

కరీంనగర్ బల్దియా నిర్లక్ష్యం.. చెలరేగుతున్న లీజుదారులు

పార్కులో 5000 మొక్కలు నాటి, అడవిని సృష్టించామంటూ గొప్పలు

బల్దియా వీరికి పార్కు ఇచ్చిందా? స్థలమిచ్చిందా? అని వాకర్స్ ప్రశ్న

సాయంత్రానికి రెస్టారెంట్‌కు అనుమతి లేదన్న ఎంసీకే కమిషనర్




**కరీంనగర్:** కరీంనగర్‌లో స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు కింద రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన మల్టీపర్పస్ పార్కును ఇష్టానికి వినియోగిస్తున్నారు. పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టడం, అనుమతి లేకున్నా రెస్టారెంట్లు, దాబాలు ఏర్పాటు చేస్తూ హడావుడి చేస్తున్నారు. ఈ దందాలో మాజీ కార్పొరేటర్లు భాగస్వాములు కావడంతో బల్దియా అధికారులు అటువైపు కన్నెత్తి చూసే సాహసం చేయడం లేదు. కమిషనర్ అసలు మల్టీపర్పస్ పార్కులో రెస్టారెంట్‌కు ఎలాంటి అనుమతి లేదని, రద్దు చేస్తామని తొలుత తెలిపారు. రాత్రి 8.30 గంటల తరువాత ఇదే విషయాన్ని అధికారికంగా మాట్లాడారు. వినోదం కోసం ఏర్పాటుచేసిన పార్కులో ప్రజల జేబులకు చిల్లుల పడేలా వ్యవహరిస్తున్న మాజీ కార్పొరేటర్లు, వారితో కుమ్మక్కయిన బల్దియా అధికారులు కలిసి ఇంతకాలం చేసిన ఈ వ్యవహారం కమిషనర్ జోక్యంతో ముగిసినట్లయింది.

### అసలేం జరిగింది?

కరీంనగర్ స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో చేపట్టిన మల్టీపర్పస్ పార్కు నిర్మాణం ఆదినుంచి వివాదాల నడుమే సాగింది. నిర్మాణంలో సుదీర్ఘ జాప్యం జరిగిందన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఒప్పందం ప్రకారం నిర్మించిన కాంట్రాక్టరు మూడేళ్లపాటు నిర్వహణ బాధ్యతలు చూడాలి. అతన్ని కాదని మరో కాంట్రాక్టరుకు నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. తరువాత ఓ మాజీ కార్పొరేటర్ భాగస్వామిగా ఉన్న సంస్థకు లీజుకిచ్చారు. ఈ లీజు చెల్లదంటూ పలువురు మాజీ కార్పొరేటర్లు ఫిర్యాదులు చేసినా బల్దియా వర్గాలు పట్టించుకోలేదు. పార్కులో ప్రవేశానికి రూ.20 ఎంట్రీ ఫీజు వసూలు చేయడం ప్రారంభించారు. దీనిపై విమర్శలు వచ్చినా.. భాగస్వాముల్లో మాజీ కార్పొరేటర్ ఉండటంతో బల్దియా అధికారులు కిమ్మనలేదు. తరువాత ఈ ఫీజును వారాంతాల్లో రూ.50కి పెంచారు. ఒప్పందంలో రూ.50ఫీజుగా తాము నిర్ణయించలేదని కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్ స్పష్టం చేశారు. ఈ లెక్కన వారంతాల్లో రూ.50 చొప్పున వసూలు చేసిన అధికఫీజు ఎవరి జేబులోకి వెళ్లింది అనేది ప్రశ్నార్థకంగా మారింది. అది చాలదన్నట్లుగా ఇక్కడ రెస్టారెంట్ ప్రారంభించారు. వాస్తవానికి మున్సిపల్ పార్కుల్లో చిప్స్ తదితర ప్యాక్డ్ ఫుడ్ విక్రయించాలి. అక్కడే ఆహారం వండితే పొగ, కూరగాయల వ్యర్థాలతో వాకర్స్‌కు ఇబ్బంది కలుగుతుంది. ఎలకలు పందికొక్కులు వచ్చి మొక్కలను నాశనం చేస్తాయి. నగరవాసులకు ఆహ్లాదం కోసం నిర్మించిన పార్కు లక్ష్యం కాస్తా.. పక్కదారి పడుతోంది. ప్రస్తుతం లీజుకు తీసుకున్న నిర్వాహకులు బల్దియా అధికారులతో ఉన్న పాత పరిచయంతో రెస్టారెంట్ నిర్మాణం ప్రారంభించారు. లీజుకు తీసుకున్న వారు వాకర్స్‌కు ఆహారం అందిస్తామంటూ మున్సిపల్ కమిషనర్‌కు పెట్టుకున్న దరఖాస్తు వింతగా ఉంది. వారు పార్కును ఈ ఏడాది ఏప్రిల్ నుంచి రెండేళ్ల కాలానికి లీజుకు తీసుకుని అభివృద్ధి చేశామని, వేసవికాలంలోనూ పార్కులో 5000 మొక్కలు నాటామని, చిన్నపాటి అడవిని సృష్టించామని, ఆక్సిజన్ జోన్‌గా మార్చామని చెప్పుకున్నారు. ఇందుకోసం ఏకంగా రూ.50 లక్షలు ఖర్చు చేశారంట. అందుకే, సందర్శకుల తాకిడి పెరిగి ఆహారం అందించాలని పట్టుబడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. కాబట్టి రెస్టారెంట్‌కు అనుమతి కావాలంటూ 6వ తేదీన కమిషనర్‌కు ఒక దరఖాస్తు పెట్టుకున్నారు. తీరా 7వ తేదీన ప్రారంభోత్సం చేశారు. కేవలం 18 గంటల్లో అక్కడ రెస్టారెంట్ కొలువుదీరిన రహస్యం అటు బల్దియా, ఇటు నిర్వాహకులకు మాత్రమే తెలుసు.

తమకు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని వాదనకు దిగాడు. తీరా సాయంత్రానికి కమిషనర్ అనుమతులనే రద్దు చేశామని ప్రకటించడంతో చేసేది లేక తోకముడిచాడు. ఈ విషయమై వివరణ కోరేందుకు యత్నించగా సంబంధిత ఇంజినీర్లు ఫోన్లు స్విచాఫ్ చేసుకోవడం గమనార్హం. చివరకు బల్దియా కమిషనర్ అధికారికంగా రెస్టారెంట్‌ను మూసివేస్తామని ప్రకటించడంతో బల్దియా అధికారుల ఫోన్లు స్విచ్ఆన్ అయ్యాయి. బల్దియా అధికారుల అవినీతి, వారికి మామూళ్లు ఇచ్చి అక్రమాలకు పాల్పడుతున్న మాజీ కార్పొరేటర్ల ధనదాహానికి ఈ రెస్టారెంట్ చక్కటి ఉదాహరణ అని నగరవాసులు అభివర్ణిస్తున్నారు.

# తెరపైకి నితిన్ - శ్రీను వైట్ల కాంబినేషన్



వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న టాలీవుడ్ స్టార్ హీరో నితిన్, దర్శకుడు శ్రీన్ వైట్ల కలిసి ఒక సినిమా చేయబోతున్నట్లు వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గత కొన్ని రోజులుగా వీరిద్దరికి సరైన హిట్లు పడలేదన్న విషయం తెలిసిందే. 2016 నుంచి 2025 మధ్య నితిన్ నటించిన సినిమాలలో భీష్మ మాత్రమే మంచి విజయాన్ని అందుకుంది. ఇటీవల భారీ అంచనాలతో వచ్చిన తమ్ముడు చిత్రం కూడా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. దీంతో నితిన్ తన తదుపరి ప్రాజెక్టుల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అయితే ఈ సమయంలోనే కెరీర్ పరంగా కీలక నిర్ణయం తీసుకోవాల్సిన టైంలో కొన్ని సంవత్సరాలుగా సరైన హిట్ లేని దర్శకుడు శ్రీను వైట్లతో జతకట్టబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కలయికలో రాబోతున్న సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనుందని తెలుస్తోంది. శ్రీను వైట్ల విషయానికొస్తే బాద్‌షా తర్వాత ఆయన నుంచి వచ్చిన ఏ సినిమా కూడా ఆశించిన విజయం సాధించలేకపోయింది. ఇటీవల ఆయన రూపొందించిన విశ్వం చిత్రం కూడా పర్వాలేదనిపించినా కమర్షియల్‌గా సక్సెస్ కాలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ కాంబినేషన్ నిజంగానే కార్యరూపం దాల్చుతుందా లేదా అనేది ఇంకా క్లారిటీ లేదు.



# పీటర్ హెయిన్ టీంతో యాక్షన్ షెడ్యూల్.. సాయి దుర్గ తేజ్ షెడ్యూల్ ఇదే

టాలీవుడ్‌లో మంచి ఫ్యాన్ బేస్ ఉన్న యాక్టర్లలో ఒకడు సాయి దుర్గ తేజ్. ఈ క్రేజీ యాక్టర్ నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం సంబరాల యేటి గట్టు రోహిత్ కేపీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కే నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. రూ.125 కోట్ల బడ్జెట్‌తో భారీ స్థాయిలో తెరకెక్కుతోంది. ఇటీవలే కార్మికుల వేతన సమస్యపై ఇండస్ట్రీ బంద్ ప్రకటించిన నేపథ్యంలో షూటింగ్ నిలిచిపోయింది. అయితే తాజా కథనం ప్రకారం ఈ మూవీ చిత్రీకరణ మళ్లీ మిడ్ సెప్టెంబర్‌లో మొదలు కానుంది. పాపులర్ యాక్షన్ కొరియోగ్రఫర్ పీటర్ హెయిన్స్ పర్యవేక్షణలో యాక్షన్ సీక్వెన్స్‌తో ఈ షెడ్యూల్ మొదలు కానుందన్న వార్త ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఖరీదైన సెట్స్‌లో విదేశీ ఫైటర్లతో సాయిధరమ్ తేజ్ యాక్షన్ పార్ట్‌ను షూట్ చేయనున్నారట. ఈ సీక్వెన్స్ తర్వాత విలన్‌గా నటిస్తున్న ఓ బాలీవుడ్ సూపర్ స్టార్ కాంబినేషన్, సాయి దుర్గతేజ్‌తో వచ్చే క్లైమాక్స్ షూట్ ఉండబోతున్నట్టు సమాచారం. ఈ రెండు యాక్షన్ ప్యాక్‌డ్ షెడ్యూల్స్‌తో షూటింగ్ మొత్తం పూర్తి కానుందట. ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సీజీఐ, వీఎఫ్ఎక్స్ పనులు జెట్‌స్పీడ్‌లో సాగుతున్నాయి. ప్రేక్షకులకు అన్ని పార్మాట్లలో వినోదాన్ని అందించేలా సినిమాను రెడీ చేస్తున్నారు మేకర్స్. ఈ చిత్రంలో సాయి దుర్గ తేజ్ ఇదివరకెన్నడూ కనిపించని అత్యంత పవర్ ఫుల్ రోల్‌లో కనిపించబోతుండగా.. ఈ పాత్ర కోసం ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకున్నాడని టాక్. ఎస్వైజీలో ఐశ్వర్య లక్ష్మి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. జగపతిబాబు, శ్రీకాంత్, సాయికుమార్, అనన్య నాగళ్ల, రవి కృష్ణ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళంలో విడుదల కానుంది. రిలీజ్ డేట్‌పై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.




# తేజ సజ్జా మిరాయ్.. సెన్సార్ బోర్డ్ ఏ సర్టిఫికేట్ ఇచ్చిందంటే?

హనుమాన్ మూవీతో పాన్ ఇండియా క్రేజ్ దక్కించుకున్న హీరో తేజ సజ్జా. ప్రస్తుతం యాక్షన్-ఫాంటసీ చిత్రం 'మిరాయ్'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ మూవీలో టాలీవుడ్ హీరో మంచు మనోజ్ విలన్ రోల్‌లో కనిపించనున్నారు. తాజాగా మిరాయ్ సెన్సార్ బోర్డ్ సర్టిఫికేషన్ పూర్తి చేసుకుంది. ఈ ?సినిమాకు యూ/ఏ సర్టిఫికేషన్ వచ్చినట్లు హీరో తేజ సజ్జా ట్వీట్ చేశారు. పిల్లలతో కలిసి ఫ్యామిలీ ఈ మూవీని ఎంజాయ్ చేయండని పోస్ట్ చేశారు. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించేలా యాక్షన్, ఎమోషన్, భక్తి ఉండే చిత్రమని రాసుకొచ్చారు. కాగా.. ఈ సినిమా సెప్టెంబర్ 12న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్‌గా మెప్పించనుంది. అంతేకాకుండా శ్రియా శరణ్, జయరామ్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది భాషల్లో విడుదల చేయనున్నారు. 2డీతో పాటు 3డీ ఫార్మాట్‌లో రిలీజవుతోంది.



# రోషన్ 'ఛాంపియన్'లో మలయాళీ బ్యూటీ అనస్వర రాజన్

హీరో శ్రీకాంత్ తనయుడు రోషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఛాంపియన్. ఈ సినిమాకు ప్రదీప్ అద్వైత్ దర్శకత్వం వహిస్తుండగా.. స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ కాన్సెప్ట్ బ్యానర్లు ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అయితే ఈ చిత్రం నుంచి కథానాయికను పరిచయం చేశారు మేకర్స్. ఈ సినిమాలో మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ కథానాయికగా నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. చంద్రలేఖ పాత్రలో అనస్వర నటించబోతుండగా.. కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఇందులో రోషన్ ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపించబోతున్నాడు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com